గొర్రెల రీసైక్లింగ్‌ను అరికట్టాలి



జడ్పీ సమావేశంలో ఎంపీ సీతారానాయక్, జడ్పీటీసీ వెంకన్న మధ్య వాగ్వాద దృశ్యం

- జడ్పీ సర్వసభ్య సమావేశంలో వాడీ వేడి చర్చ
- అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు : డిప్యూటీ సీఎం
- చర్చలో ఎంపీ సీతారాం నాయక్, జడ్పీటీసీ వెంకన్న మధ్య వాగ్వాదం

5

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



16 మహబూబాబాద్

ఆదివారం 7, జనవరి 2018

రా రండోయ్..

నేడే ఆంధ్రజ్యోతి ఏబీఎన్ ముగ్గుల పోటీలు

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు.. టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు'.. వేడుకల్లో పాలు పంచుకునేందుకు మహిళామణులు అధిక సంఖ్యలో సిద్ధమయ్యారు. మహబూబాబాద్ లోని సమ్మెక్క జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం ఉదయం 9 గంటలకు రంగవల్లుల పోటీ సంబురాలు జరగనున్నాయి. ఈమేరకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి.

- మహబూబాబాద్ టౌన్

4

- మానుకోట సమ్మెక్క కళాశాల వేదిక
- ఉదయం 9గంటలకు ప్రారంభం
- పోటీలను ప్రారంభించనున్న జేసీ దంపతులు



- ఆయన ఆకాంక్షకు అనుగుణంగా పనిచేద్దాం
- జనవరి 30 నాటికి పాలేరు సెగ్మెంట్ పరిధిలోని మిషన్ భగీరథ పనులు పూర్తి
- వైస్‌చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి
- ఎదళ్లగుట్ట వద్ద ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని పనులపై సమీక్ష
- హాజరైన స్మితసబర్వాల్, మంత్రి తుమ్మల

7

సీఎం లక్ష్యాన్ని.. సాధిద్దాం





మరిపెడ ఎదళ్లగుట్ట వద్ద అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వి.ప్రశాంత్‌రెడ్డి, చిత్రంలో స్మితసబర్వాల్, మంత్రి తుమ్మల

సమస్యలను అధిగమిస్తేనే
విజేతలు



మహబూబాబాద్ చిల్డ్రన్ పార్కులో ఊయలూగుతున్న డిప్యూటీ సీఎం కడియం, ఎమ్మెల్యే శంకర్‌నాయక్

- అవకాశాలను అందిపుచ్చుకున్న వారే ఉన్నత స్థానాలకు
- సర్కారు బడుల్లో 8 లక్షల మందికి విద్య
- పంద్రాగస్టు నాటికి రాష్ట్రంలో 1.7 లక్షల ఉద్యోగాల భర్తీ
- డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి
- మానుకోటలో చిల్డ్రన్ పార్కు, ఉచిత కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి

4

ఎన్డీ దళకమాండర్ రాంబాబు అరెస్టు

6



బయ్యారంలో రాంబాబు అరెస్టు చూపుతున్న ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి



WANTED



★ Little Minds E/M School, Chilkodu, Dornakal (Mdl) Mahabubabad (Dist) Qly : Any Degree, Classes Pre-Primary, Primary, Sub : All Subjects. Cont : 9652812380, 8008701213, 6281678236

AJW-439784

★ JSR గ్రూప్ సన్‌సిటి యాదగిరి గుట్ట వరంగల్ నుండి Hyd నేషనల్ హైవేలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్ లీడర్స్ స్త్రీ / పు 25 సం॥ పై బడిన వారు కావలెను. జీతం + కమీషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సంప్ర : 9989423087

AJW-440194

★ హన్మకొండ చౌరస్తా దగ్గరలో గల లేడిస్ ఏంపోరియంలో పనిచేయుటకు స్త్రీలు / పురుషులు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. సంప్ర : 9849617051

AJW-445513

★ KLS సెక్యూరిటీ సర్వీసేస్ హన్మకొండ, వరంగల్, కాజీపేట, పర్కాల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & హౌస్‌కీపర్స్, ANM, GNM, లేడి రిసెప్షనిస్ట్ కావలెను. సంప్ర : 9603713936, 9494277862, 9949007023

AJW-440185

★ హన్మకొండ, వరంగల్ నగరాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 10th, Inter, Degree M/F BS.c Nursing One Year Exp, Data Entry Job Consultancy. Cont : 7675930201, 9121340401

AJW-445705

★ అర్జెంటుగా కావలెను. 10th / Inter / Degree / B.Tech ఫెయిలైన యువతీ / యువకులు. చౌరస్తా, హన్మకొండ. సెల్ : 9701827855

AJW-295

★ మా సంస్థలో ఉద్యోగాలకై కనీస విద్యార్హత Degree/MBA కలిగిన ఇంగ్లీష్‌లో ప్రావీణ్యం ఉన్న యువతీ, యువకులైన అభ్యర్థులను ఆహ్వానిస్తుంది. రూ॥ 20,000/-ల వరకు జీతం. తేది : 7-01-2018 ఆదివారం ఉదయం 11 గంటలకు RLK కాంప్లెక్స్, హంటర్ రోడ్, వరంగల్ నందు ఇంటర్వ్యూలకై హాజరు కాగలరు. సంప్ర॥ 9490335383, 9440405119, 970699900

AJW-440072

★ Wanted Marketing Officers, Managers, Desk Officers, Team Leaders, No Education Bar, (Communication & Pressure Handling) Skills Required. Salary+Incentives. Opportunity in ur Home Town (TG & AP). Cont : 9100068580, 9515734274

AJW-445520

★ కంప్యూటర్‌లో అనుభవంవున్న లేడి కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Good Looking రిసెప్షనిస్టు కావలెను. అర్హత: Inter. Cont: 9849944273.

AJW-445524

★ ప్రముఖ ప్రై.లి. కంపెనీలలో సూ॥వై॥ కంపెనీలలో హెల్పర్స్, ప్యాకర్స్, ITI ఆల్ ట్రేడర్స్ అర్జంటుగా కావలెను. ఆకర్షణీయమైన జీతం, బోనస్ 2000/-, రూం + మీల్స్ ఫ్రీ, Q :5th to డిగ్రీ. సెల్ : 96401 72814, 96401 34793.

AJY_438674

★ ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలలో మరియు బ్యాంకు అనుబంధ సంస్థలలో పని చేయుటకు అకౌంటెంట్స్, ఆఫీస్‌వర్కర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ అర్జంటుగా కావలెను. రూం + భోజనం ఫ్రీ. వెహికల్ అలవెన్స్ కలదు. సం॥ సెల్: 81791 47174, 88869 84931

AJY_438673

➻ SRM గ్రూప్ ఆఫ్ కంపెనీ నందు పనిచేయుటకు, సూపర్ వైజర్స్, హెల్పర్స్, ITI వారు కావలెను. జీతం: 12000/- to 18,000/-. వసతి సౌకర్యం కలదు. ఫోన్: 9640705668, 9640656625

AJG-443098

WANTED

★ జనగామలో బజాజ్ ఆటో షోరూం నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. శాలరీ & ఇన్సెంటివ్స్ (టూ వీలర్ తప్పనిసరి) సంప్ర : 9703053999 (మేనేజర్)

AJW-427646

★ వరంగల్ క్రాంతి ఆక్వా ఇండస్ట్రీస్ నందు వాటర్ ప్లాంట్‌లో డ్రైవర్స్, హెల్పర్స్ కావలెను. తిమ్మాపూర్ క్రాస్, బెస్తం చెరువు ఖమ్మం రోడ్ వరంగల్. Cont: 8520800087, 9949937712

AJW-440143

★ హన్మకొండ, వరంగల్, కేసముద్రం, నెల్లికుదురు ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ స్త్రీలు / పురుషులు అర్జంటుగా కావలెను. జీతం :9000/-. సంప్ర : 7995586360

AJW-445519

★ శ్రీ అమృతబార్ & రెస్టారెంట్, కుమార్‌పల్లి, టైలర్స్‌స్ట్రీట్, చౌరస్తా హన్మకొండలో పనిచేయుటకు వేయిటర్స్ (సప్లైర్స్), క్లీనర్స్ కౌంటర్ బాయ్స్ కావలెను. సంప్ర : 9866302325, 0870-2577011

AJW-3847

★ హన్మకొండ చౌరస్తాలోని గిఫ్ట్ & లేడిస్ ఎంపోరియంలో పనిచేయుటకు అనుభవం గల బాయ్స్ & గర్ల్స్ కావలెను అనుభవం గల వారికి ప్రాధన్యత ఇవ్వబడును. సంప్ర : 9849028581

AJW-11546

★ Govt. LIC of India లో అడ్వైజర్‌గా కమీషన్, సాలరీ పై పనిచేయుటకు Male / Female పార్ట్ టైం / ఫుల్ టైం పనిచేయుటకు సంప్రదించండి : 8688573605

AJW-2229

★ IBR NOW ఛానల్ రిజినల్ ఆఫీస్ Hnk లో పనిచేయుటకు M/F ఎడిటర్స్, యాంకర్స్, ప్రోగ్రాం మేకర్స్, స్క్రిప్ట్‌రైటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. Interview : on Monday 8th January. Cont : 8686440070, 8464931733

AJW-

★ 2 లేదా 3 సంవత్సరాల అనుభవం, LMVD లైసెన్స్ కల్గిన కార్ (CAR) డ్రైవర్స్ కావలెను. 8-1-18 నాడు నేరుగా సంప్రదించగలరు ఉ. 11 గం. నుండి 1.00 వరకు, హేమ మోటర్స్, Opp : Govt. ITI, ములుగు రోడ్, వరంగల్. సంప్ర : 8008204442

AJW-308

★ హన్మకొండలో గల కేర్ డయాగ్నస్టిక్ సెంటర్ నందు పని చేయుటకు ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. అకర్షణీయమైన వేతనం. సంప్ర : 9247066524, 0870-2544547

AJW-3852

★ వరంగల్‌లోని జెమిని థియేటర్‌లో Canteen లో పనిచేయుటకు అబ్బాయిలు కావలెను. సంప్ర : 8142138888

AJW-440075

★ హన్మకొండ పట్టణంలో ప్రముఖ కంపెని నందు పనిచేయుటకు లేడి కౌన్సిలర్, రిసెప్షన్, టెలికాలర్స్ కావలెను. జీతం : 4000 + 10,000/- Must Hindi, English, Hnk. సంప్ర : 6281240760

AJW-439825

★ CCTV Office లో పని చేయుటకు Marketing Excutives, CCTV Technitions కావలెను. Dee Nethram. Cont: 8801291111, 9849449279.

AJW-445756

★ To Teach English, E.V.S. for UKG, I&II and Maths I-V Classes, Vignan Model School E/M, Dharmaram. Cell: 8341599333.

AJW-439823

★ మీ జిల్లాలో మాకు ఉన్న కంపెనీలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, టీమ్ లీడర్స్, లేడి టెలికాలర్స్ (స్త్రీ / పు) అర్జెంట్‌గా కావలెను. జీ॥ 12-16 వరకు రూ॥ భో॥ ఫ్రీ చదువు, అనుభవం అవసరం లేదు. సంప్ర : 8374328303, 8374831775

AJW-427644

★ Hema Hyundai Authorised Dealers For Hyundai Motor Needs Sales Executives : Any Graduate (2 Wheeler is must) with good communication skills, Receptionist : Good Looking Female Graduates with good communication skills. walkin with resume on 08-01-18 between 11am to 1pm. to Hema Motors (P) Ltd, Opp : Govt. ITI, Mulugu Road, Warangal. Cont : 8008204442

AJW-308

HOUSE/PLOT/ LAND FOR SALE



★ LB నగర్, తిలక్ రోడ్‌లో East Face క్రింద షెట్టర్‌తో గల 2 అంతస్థుల బిల్డింగ్ 35 లక్షలకు అమ్మబడును. నో బ్రోకర్స్. సంప్ర॥ 9652294336, 7981791312

AJW-445752

★ గవిచర్ల క్రాస్ రోడ్ వరంగల్ RTA ఆఫీస్ దగ్గర శేషాద్రి హిల్స్‌లో 3 Bed Room Duplex House అమ్మకం. సంప్ర : 9912193191, 8074062463

AJW-23321

★ వరంగల్‌లోని కొండపర్తి (గ్రా) అవుటర్‌కు 4 కి.మీ దగ్గరలో 20 ఎకరాలు (3 భాగాలుగా) / సింగిల్ బిట్‌గా గాని అమ్మకమునకు కలదు. సంప్ర : 9949708057, 9949067222

AJW-786

★ హన్మకొండ కోత్తూర్ జెండా KUC మేయిన్ రోడ్‌కు 170 చ.గ. 1 BHK కొత్త బిల్డింగ్ అమ్మబడును. సంప్ర : 9440557126, 9110736742

AJW-445706

★ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అభివృద్ధి చేసిన కుడా ఆమోదించిన లే అవుట్ ప్లాట్ల కై సం.ప్ర : 9032111600

AJW-445516

★ New Year Offer యాదగిరి గుట్ట ఏరియాలో సురేంద్రపూరి వెనుకాల 120 గజముల ప్లాటు 6 లక్షల విలువ గలది కేవలం 5,40,000/- రూ.కే. ఇవ్వబడును & స్పాట్ బుకింగ్ పై ఒక LCD 21 TV Free ఇవ్వబడును. సంప్ర : 9010230303

AJW-445753

★ ఘట్‌కేసర్ దగ్గర ఇల్లు కట్టుకోని వుండుటకు అనువైన 200, 300, 700 గజాల చెట్లు కలవు. సంప్ర : 7659965316

AJW-440199

★ పెగడపెల్లి క్రాస్‌నకు సమీపంలో గుండ్ల సింగారం పరిధిలో గల 130 చ.గ.ల తూ.ప.ఉత్తరం దిశలు కలిగిన నివాస స్థలము అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. సంప్ర: 8886888300, 9885384215.

AJW-439819

పేపర్ ప్లెట్స్ మిషన్స్ అమ్మబడును

★ ప్రముఖ కంపెనీచే చేయించబడిన పేపర్ ప్లెట్స్ మిషన్స్ బఫేట్ మరియు సిట్టింగ్ ప్లెట్స్ తయారు చేసే మిషన్స్ అమ్మబడును మరియు సర్వీస్ 1 సంవత్సరం వారంటీ కలదు. సంప్ర : 9985188057, 0870-2972555

AJW-439812

AUTOMOTIVES



స్కూటి మరియు కారు డ్రైవింగ్ స్కూల్

★ శ్రీమాతా డ్రైవింగ్ స్కూల్ స్త్రీలకు స్త్రీ చేతనే వారం రోజులలో స్కూటి డ్రైవింగ్ నేర్పబడును మరియు కారు డ్రైవింగ్ నెల రోజులలో నేర్పబడును. గోపాలస్వామి గుడి, వరంగల్. సంప్ర : 9550875281, 7207358568

AJW- 440137

HOUSE/PLOT/ LAND FOR SALE

★ మడికొండ నుండి ఎలుకుర్తి B.T. రోడ్డు పేసింగ్ (200 ఫీట్ రింగ్ రోడ్‌కు అతి సమీపంలో) 150, 200, 250 చ.గ. క్లీయర్ టైటిల్ గల ప్లాట్లు అమ్మబడును. సంప్ర : 9849278075, 9701307439

AJW-445708

★ వరంగల్ నర్సంపేట్ వెళ్ళేరోడ్‌లో క్రిస్టియన్ కాలని తెలుగు బాప్టిస్ట్ చర్చికి అతి దగ్గరలో (Bank Of India) వెనుక 180 చ.గజాల స్థలము East Face దిశతో ప్లాటు అమ్మబడును. నో బ్రోకర్స్, సంప్ర : 9441990554, 9959958605

AJW-445522

★ 333 Yard's North Face G+2 House For Sale at Prime Location Balasamudram, Hnk. (No Brokers) Cont : 9849443423

AJW-439826

★ సమత వెంచర్ హన్మకొండ గోపాల్‌పూర్ సరస్వతినగర్ రోడ్ నెం-3, ఖాళీ ప్లాట్లు 200, 300, 400 గజాల ప్లాట్లు అమ్మబడును. సంప్ర : 9399913107, 9182234067

AJW-445710

★ గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటి పరిధి KUDA అప్రూవ్‌డ్ లే అవుట్ మడికొండ NH168 రింగ్ రోడ్డును అనుకొని DPS, HPS, IT పార్క్‌కు అతి సమీపంలో అన్ని హంగులతో అభివృద్ధి చెందిన రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మకం, బ్యాంక్ లోన్, Someshwar. Cont : 8106542314

AJW-439824

★ బీమారం బస్ స్టాఫ్ దగ్గర ఆనంద్ నగర్ కాలని - I, మేన్ రోడ్ దగ్గర కొత్తగా నిర్మించిన (G+2) భవనం అమ్మకానికి కలదు. (నో బ్రోకర్స్). సంప్ర : 9849386178, 8309746379.

AJW-440134

FINANCE



SIRI ASSOCIATE

★ పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, మార్టిగేజ్ లోన్స్, హోమ్ లోన్స్, ఓపెన్ ప్లాట్లపై మార్టిగేజ్ లోన్స్, పర్చేసింగ్ లోన్స్, ఇప్పించబడును. సంప్ర: 9666142226, 8886730301

AJW-445757

లోన్స్

★ Govt & Pvt బ్యాంక్‌లో పర్సనల్, మార్టిగేజ్, బిజినెస్ & హోమ్‌లోన్స్ చేయబడును. సివిల్స్ ప్రాబ్లమ్ ఉన్న చేయబడును. సంప్ర: 7207182367, 7989382686

AJW-445521

LOANS

పర్సనల్, ప్రాపర్టిమార్టిగేజ్, అగ్రికల్చర్ బిజినెస్‌లోన్ 1లక్ష నుండి 80 లక్షల వరకు చేయబడును. తక్కువ వడ్డీ రూ-1/-. సెల్ : 8179519683, 7993127621.

Ajc-446865

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

EDUCATION / JOBS



ONE SITTING

★ 3 Months 10th / Inter / Degree / PG / MBA / MCA / Diploma / B.Tech / M.Tech / B.P.T & Agriculture only university fee, Nehru College. Cont : 7416495222

AJW-445707

ఉచిత కంప్యూటర్, టైలరింగ్ శిక్షణ

★ PGDCA, టైలరింగ్ మరియు కటింగ్ నేర్పబడును. వివరాలకు UCIT Computer Education, Kishanpura, Hanamkonda, Cell : 9966343485. Wesley Public School, Kazipet. Cell : 9849944406

AJW-2804

DIRECT FINAL YEAR

★ Exams in March BPT / MPT, GNM, B.Sc, MLT అగ్రి, డిప్లొమా అగ్రి, మైనింగ్, B.Tech, M.Tech, MBA, M.Phil, Ph.d సంప్ర : 9959068816, 9494622053, WGL.

AJW-445709

DISTANCE EDUCATION

★ Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Com., M.Sc, MCA, MBA, JMC, IT, BLISc, M.LISc, M.S.W. Cell: 9030577221, 9392919190

KAK - 17-18/16

TO-LET



TO-LET

★ విష్ణు ప్రియ గార్డెన్స్ దగ్గర విద్యుత్ నగర్ 1st Floor, 2400 Sft, 80 Feet Road, New బిల్డింగ్ బ్యాంక్‌లకు, PVT గవర్నమెంట్, ఆఫీస్‌లకు, చిట్‌ఫండ్స్‌లకు కిరాయి ఇవ్వబడును. సంప్ర : 9440314363

AJW-445515

★ 10,000 Sft 3 Floors Building హాస్పిటల్స్, విద్యాసంస్థలకు అనుకూలమైనది. విజయటాకీస్ రోడ్, హన్మకొండ నందు కిరాయి గలదు. సంప్ర : 9849450653

AJW- 3853

★ Hnk శ్రీనివాసనగర్ హనుమాన్ టెంపుల్ ఏదురుగా 2BHK 1st Floor Rs.7500/-, 2BHK Second Floor Rs.6500/- 24 గంటలు నీటి వసతి (Bore & Tap) మరియు అన్ని వసతులతో కిరాయికి ఇవ్వబడును. Cell: 9395561655, 9490157175

AJW-445523

HOSPITAL FOR LEASE

★ రఘునాథపల్లి మండల కేంద్రంలో నేషనల్ హైవే ప్రక్కన, బస్టాండ్ సమీపంలో గల **శ్రీ రవి హాస్పిటల్,** పరికరాలతో సహా లీజుకు ఇవ్వబడును. సంప్ర : 8555917577, 9440973332.

AJW-440190

RESTAURANT LEASE OR SALE

★ హన్మకొండ చౌరస్తాలో సిటి బస్‌స్టాండ్ దగ్గర గ్రౌండ్ మరియు 1st ఫ్లోర్‌లో మంచి రన్నింగ్‌లో ఉన్న రెస్టారెంట్ అమ్మబడును. సంప్ర : 9701312255

AJW-439822

ఆరోగ్య జ్యోతి



పైల్స్ & ఫిస్టులా

★ పైల్స్, ఫిస్టులా, ఫిషర్ 99.9% సక్సెస్ For Ladies (ఆపరేషన్ లేకుండా) No Hospitalisation & No Complications సంప్ర: డా॥జి. హేమలత-9491819416, డా॥జి. సంపత్-9440428208

AJW-2798

సెక్స్ & డయాబెటిక్ క్లినిక్

★ 35 సం॥రాల Exp. ప్రఖ్యాత హోమియో వైద్య నిపుణులు Dr. P.V. Goud, D.H.M.S. (OSM) I.C.R. (బొంబాయి) సెక్స్ బలహీనత, అంగము చిన్నదవుట మొ॥లగు అన్ని దీర్ఘ వ్యాధులకు శాశ్వత చికిత్సకై సంప్ర॥ అలంకార్ జంక్షన్, హన్మకొండ. సెల్ : 9347971500 నోట్ : Sex & Diabetic Clinic in India గూగుల్‌నెట్ చూడండి)

AJW-440161

శ్రీరాజరాజేశ్వర హోమియో క్లీనిక్

★ ఎంతటి అసాధ్య వ్యాదులకైనను హోమిమో చికిత్సకై సంప్ర: 28 సం॥ల Exp.Dr సిహెచ్. జితేందర్ BHMS శ్రీరాజరాజేశ్వర హోమియో క్లినిక్, Opp: న్యూ బస్టాండ్ హన్మకొండ, సెల్: 9849117394

AJW-445505

ఎలర్జీ వ్యాధులు బాధిస్తున్నాయా !

★ నిరంతరం ముక్కుకారడం, తలనొప్పి, తుమ్ములు రావడం, సరిగా శ్వాస ఆడక పోవడం, తల బరువుగా అనిపిస్తుంటే సంప్ర : డా॥ పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, ఏషియాన్ శ్రీదేవిమాల్ దగ్గర, HNK. Cont : 9440229646

AJW-440179

ఉచిత హోమియో కన్సల్టేషన్

★ కీళ్ళనొప్పులు, థైరాయిడ్, బి.పి. షుగర్, స్త్రీల సమస్యలు, ఆస్థమా, సైనసైటిస్, కిడ్నీలలో రాళ్ళు, చర్మవ్యాధులు, దీర్ఘకాలిక సమస్యలకు సంప్ర : డా॥ ఎస్. సునిత (15 సం॥) Hnk, Wgl. సంప్ర : 9502560802, 9908431655

AJW-962

SKIN & SEX SPECIALIST

★ అన్ని రకాల సెక్స్ సమస్యలు మరియు చర్మ వ్యాధులకు సంప్ర॥ డా॥ ఎల్. కృపాదానం, MD, DVL, DA, FCSEPI, FACS (USA), S.R. కాలేజ్ ప్రక్కన, కాకాజీ కాలనీ, హన్మకొండ. సెల్ : 9394337099

AJW-439821

DENTAL CLINIC

★ ఆత్యాధునిక దంత వైద్య చికిత్సలకు సంప్ర: డా.యం.సాయిమానస MDS [పిల్లల మరియు పెద్దల దంత వైద్య నిపుణురాలు] Opp. A to Z Medical M.G.M. Road, Warangal. Cell: 9866100235, 9110384568.

AJW-1002

SATISH ENT CLINIC

★ దీర్ఘకాలిక చెవి, ముక్కు, గోంతు, అలర్జీ & థైరాయిడ్ సమస్యలకు సంప్ర: Dr.Sathish, M.S.[E.N.T.][ప్రతి ఆదివారం SPL. Consultation కూడ కలదు] Opp: A to Z Medical Shop M.G.M. Road, WGL. Cell: 9110384568, 9866100235.

AJW-1001

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 7




మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): కృషి రంగంలో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.



మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మరమ్మతులకు, సమీక్షలకు అనుకూలం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంభాషణలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు. వినోదాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలులో నాణ్యత గమనించాలి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకల్లో పాల్గొంటారు. సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనను ఉల్లాసంగా ఉంటుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అదనపు ఆదాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విరామ కాలక్షేపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. రుణాలు మంజూరవుతాయి. చందాలు, విరాళాలకు ఖర్చు చేస్తారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): స్నేహానుబంధాలు బలపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

రూ. 3.50 లక్షల విలువైన అంబర్ ప్యాకెట్లు స్వాధీనం

ముగ్గురిపై రౌడిషీట్ డీఎస్పీ రాజారత్నం

మరిపెడ, జనవరి 6: ప్రభుత్వం నిషేదించిన అంబర్ ప్యాకెట్లును తరలిస్తున్న ముగ్గురిపై రౌడి షీట్ ఓపెన్ చేశామని తొర్రూర్ డీఎస్పీ రాజారత్నం తెలిపారు. శనివారం మరిపెడ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం రాత్రి భూపాల్‌పల్లి జిల్లా ములుగులోని నవీన్ కిరాణంలో ఖమ్మం జిల్లా కేంద్రంలోని నిజాంపేటకు చెందిన ధన్నారపు వాసుదేవ రావు రూ.3.50 లక్షల విలువైన 28 బస్తాల అంబర్ ప్యాకెట్లను కొనుగోలుచేసి కారులో ఖమ్మానికి తరలిస్తున్నాడు. కురవి మండలం కాంపెల్లి క్రాస్ రోడ్డు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై రమేష్, పీసీలు లక్ష్మయ్య, స్వామి, హెజీలు గఫార్, అప్జల్ కారును తనిఖీ చేయగా 28 బస్తాల అంబర్ ప్యాకెట్లు లభించాయన్నారు. దీంతో అంబర్ ప్యాకెట్లతోపాటు కారును సీజ్ చేసినట్లు వెల్లడించారు. వ్యాపారి వాసుదేవరావు, కారు డ్రైవర్ ఎస్‌కే మోసిన్, నవీన్‌రెడ్డిలపై రౌడి షీట్‌ను ఓపెన్ చేసి, వారిని కోర్టులో హాజరు పరుస్తామన్నారు. ఈ సమావేశంలో మరిపెడ, తొర్రూర్ సీఐలు శ్రీనివాస్, చేరాలు, ఎస్సై ప్రసాదరావు, పీసీలు పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతున్న డీఎస్పీ రాజారత్నం

సబ్సిడీ గొర్రెల విక్రయంపై కేసు నమోదు

బయ్యారం, జనవరి 5 : సబ్సిడీపై అందించిన గొర్రెల విక్రయంపై శనివారం బయ్యారంలో కేసు నమోదైంది. ట్రాలీ ఆటోలో ప్రభుత్వ గొర్రెలను అక్రమంగా తరలిస్తున్న 5గురు నింధితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు బయ్యారం సీఐ రమేష్ తెలిపారు. సీఐ తెలిపన వివరాల ప్రకారం మండలంలోని ఉప్పలపాడుకు చెందిన కోడి ఉప్పలయ్య, అరుణ, నర్సయ్య తమ సొంత గొర్రెలతో కలుపుకొని మొత్తం 75 గొర్రెలను గార్లలో విక్రయించేందుకు నూనె లింగయ్యకు చెందిన ట్రాలీ ఆటోలో తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు బయ్యారంలో పట్టుకున్నట్లు వెల్లడించారు. విచారణ అనంతరం గొర్రెలను సంబంధిత అధికారులకు అప్పగించనున్నట్లు ఆయన తెలిపారు. ఎవరైన నిబంధనలను ఉల్లంఘిస్తే శిక్షతప్పదని హెచ్చరించారు.

ఆగని అక్రమ విక్రయ పరంపర..

మండలంలో ప్రభుత్వ గొర్రెల విక్రయ పరంపర కొనసాగుతూనే వున్నట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం మేరకు మండలంలోని తొమ్మిది సొసైటీ పరిధిలో మొదటి విడత కింద 634 యూనిట్లు ఇవ్వాల్సి వున్నప్పటికీ ఇప్పటి వరకు 303 యూనిట్లు పంపిణీ చేశారు. నిబంధనల ప్రకారం అనంతపురం జిల్లా నుంచి గొర్రెలను కొనుగోలు చేయాల్సి ఉన్నప్పటికీ పలువురు గొల్లకుర్మలకు మాత్రం ఇక్కడిక్కడే గొర్రెలను సర్దుబాటు చేస్తున్నట్లు తెలిసింది. అంతకు ముందు కొనుగోలు చేసిన వారి నుంచి బదలాయిస్తూ ప్రభుత్వ పథకాన్ని పక్కదారి పట్టిస్తున్నట్లు వినికిడి.

మార్కెట్ ధరలు

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ధరలు

సరుకు	గరిష్ఠం	కనిష్ఠం	సగటు
ధాన్యం సాంబ	1989	1689	1850
ధాన్యం ఆర్ఎన్ఆర్	2077	1650	2025
ధాన్యం హెచ్ఎంటీ	1888	1888	1888
వేరుశనగ	3721	3651	3651
కందులు	4111	4111	4111
పత్తి	5009	3300	5059

-కేసముద్రం

● మహబూబాబాద్

ముకుంద్ : హలో...
లక్ష్మీ : ఎంసీఏ
వెంకట్రామ : ఒక్కక్షణం
శ్రీనివాస : 2కంట్రీస్

మరిపెడ

వెంకటేశ్వర : 2కంట్రీస్
లక్ష్మీ :జూలియట్ లవ్‌ఫర్ ఇడియట్
శాంతి : హలో....

డోర్నకల్

శ్రీలక్ష్మీ : జవాన్

కేసముద్రం

మోహన్ : ఎంసీఏ

తొర్రూరు

అశ్విని : ఒక్క క్షణం
వెంకటేశ్వర : 2 కంట్రీస్
రామకృష్ణ : ఎంసీఏ

- మహబూబాబాద్ టౌన్

సమస్యలను అధిగమిస్తేనే విజేతలు



మానుకోట యశోదగార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కడియం

మహబూబాబాద్‌టౌన్, జనవరి 6 : సమాజంలో అవమానాలు, సమస్యలను ఎదుర్కొని వాటిని అధిగమించిన వారే విజయాలు సాధించి ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకుంటారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు వెనుకంజ వేస్తే అనుకున్న లక్ష్యాలను చేరుకోలేమని చెప్పారు. మహబూబాబాద్ పట్టణంలో 2400 గజాల్లో రూ.60 లక్షలతో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్కును శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం యశోద గార్డెన్‌లో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుల్ పోటీ పరీక్షల అభ్యర్థులకు ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్పీ కోటిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి మాట్లాడుతూ..చిన్న పిల్లలు ఆహ్లాదం కోసం పార్కులు ఎంతగానో దోహదపడుతాయని చెప్పారు. కష్టపడితేనే తెలంగాణ వచ్చిందని, ప్రజల పోరాటాలు, అమరుల త్యాగాల ఫలితమే స్వరాష్ట్రమని చెప్పారు. లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. తానుకూడ కూలీ కుటుంబం నుంచే ఈ స్థాయికి ఎదిగానని, అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటేనే ఉన్నత శిఖరాల్లో నిలవవచ్చని చెప్పారు. చదువుకు పేదరికం అడ్డుకాదని, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా గురి లక్ష్యంపైనే ఉండాలని సూచించారు. అలాంటప్పుడే తల్లిదండ్రులు కలలు సాకారం చేయగలుతామని స్పష్టం చేశారు.

ఆగస్టు 15 నాటికి 1.7 లక్షల ఉద్యోగాలు భర్తీ..

తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 1.7 లక్షల ఉద్యోగాలను ఆగస్టు 15 నాటికి ప్రభుత్వం భర్తీ చేయనుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ఇప్పటికే 10 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేశామని, మరో 10 రోజుల్లో మరో 10 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువడనుందని, వీటికి తోడు 16 వేల టీచర్ పోస్టులు, ఇతర శాఖల్లో ఉన్న ఖాళీలను కూడ భర్తీ చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారని, దానికి తాను చైర్మన్‌గా ఉన్నానని చెప్పారు. ఎప్పటికప్పుడు అన్ని శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ ఖాళీలను తెప్పించుకుంటూ భర్తీకి సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు.

8 లక్షల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య..

తెలంగాణలోని సర్కారు బడుల్లో చదువుతున్న సుమారు 8 లక్షల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోందని కడియం శ్రీహరి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 296 గురుకులాలు ఉంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగాక ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెడుతూ 544 గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశామని వెరసి ప్రస్తుతం 840 గురుకుల పాఠశాలల్లో బోధన సాగుతోందన్నారు. మండలానికో కస్తూర్బా గాంధీ పాఠశాల, మోడల్‌స్కూల్ పాఠశాలలు ఉన్నాయని వెరసి అన్ని సర్కార్ బడుల్లో 8 లక్షల మందికి తెలంగాణ ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందిస్తోందని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. యువత పెడదోవ పట్టకుండ ఉద్యోగాలు సంపాదించుకోవడానికి ప్రత్యేక శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జిల్లాలో అక్రమార్కులకు చెక్‌పెట్టి తనదైన శైలిలో ముందుకు వెళ్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్ కొనసాగిస్తున్న ఎస్పీ నంద్యాల కోటిరెడ్డిని అభినందించారు. ఉచిత కోచింగ్‌కు సహకరిస్తున్న గాయత్రి గ్రానైట్ నిర్వాహకులు వద్దిరాజు రవిచంద్రను అభినందించారు.మానుకోట ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు గురువుల సూచనలు పాటిస్తూ పోటీతత్వంలో రాణించాలని అన్నారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. యువత చెడువ్యసనాలకు లోనుకాకుండ ఉండాలని సూచించారు. ప్రభుత్వ సూచనలు పాటిస్తూ పోలీస్ అధికారులు, సిబ్బంది సహకారంతో 2018 సంవత్సరంలో మానుకోటను నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి అన్నారు. అనంతరం హరితహారంలో అత్యధికంగా మొక్కలు నాటిన జీవవైవిధ్య యాజమాన్య కమిటీ సభ్యుడు దైద వెంకన్నను శాలువాలతో ఉపముఖ్యమంత్రి సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీ సీతారాంనాయక్, ఎమ్మెల్యేలు బానోత్ శంకర్ నాయక్, కోరం కనకయ్య, టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, సత్యవతిరాథోడ్, ఆర్డీవో భాస్కర్‌రావు, మునిసిపల్ చైర్‌పర్సన్ భూక్య ఉమ, వైస్ చైర్మన్ సూర్నపు సోమయ్య, మార్నేని వెంకన్న, మునిసిపల్ కమీషనర్ ఇంద్రసేనారెడ్డి, ఏఎస్పీ రావుల గిరిధర్, డీఎస్పీ నరేష్‌కుమార్, కోచింగ్ సెంటర్ నిర్వాహకులు భాగ్యకిరణ్ పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

తొర్రూరు, జనవరి 6 : మండలంలోని ఫత్తేపురం గ్రామానికి చెందిన పూజారి సోమన్న (30) ఉరి వేసుకొని శనివారం తొర్రూరులో ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థుల కథనం ప్రకారం.. సోమన్న పాల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగించే వాడు. తొర్రూరులోని బీరప్ప నగర్‌లో అద్దె భవనంలో నివాసం ఉంటున్నాడు. అప్పుల భారం పెరిగిపోగా తను నివాసముంటున్న గృహంలోనే ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడికి భార్యసునిత, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కాగా ఈ విషయంపై ఎస్సై తాహెరుబాబాను వివరణ కోరగా తమకు ఫిర్యాదు అందలేదని అందిన వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగించనున్నట్లు తెలిపారు.

నీతి, నిజాయితీలకు మారుపేరు బీరవెల్లి పుల్లారెడ్డి

స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి

గూడూరురూరల్, జనవరి6 : గూడూరు మండలం అయోధ్యపురం గ్రామానికి చెందిన బీరవెల్లి పుల్లారెడ్డి రాజకీయల్లో నీతి, నిజాయితీలతో మంచి పేరు ప్రఖ్యాతను సంపాదించారని అసెంబ్లీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, ఎంపీలు అజ్మీర సీతారాంనాయక్, పసునూరి దయాకర్, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యలు అన్నారు. గూడూరు మండలం అయోధ్యపురం గ్రామంలో శనివారం పుల్లారెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి ఎంపీ, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. పుల్లారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లులర్పించారు. పుల్లారెడ్డి కుమారులు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డిలను పరామర్శించారు. తొలుత పుల్లారెడ్డి విగ్రహాన్ని ఆయన భార్య మోహినమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భం గా స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ఎంపీలు అజ్మీర సీతారాంనాయక్, దయాకర్, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మాట్లాడుతూ పుల్లారెడ్డి సుధీర్ఘ రాజకీయ జీవితంలో అభివృద్ధిపైనే ఎక్కువగా దృష్టిసారించారన్నారు. పేద వర్గాల అభివృద్ధే ఆయన అభిమతమని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల్లో పని చేసినా మచ్చలేని నాయకుడిగా పేరు పొందారని పేర్కొన్నారు. పుల్లారెడ్డి ఆశయ సాధన కోసం పాటు పడాలని కోరారు. స్పీకర్ వెంట మాజీ ఎమ్మెల్యే సత్యవతి, డాక్టర్ సుధాకర్‌రావు, అగ్రోస్ చైర్మన్ కిషన్‌రావు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాజావర్ధన్‌రెడ్డి, కేసీఆర్ అడిషనల్ పీఎస్ అజిత్‌రెడ్డి, మెదక్ అడిషనల్ ఎస్పీ నాగరాజు, వర్ధన్నపేట ఎంపీపీ రవీందర్‌రావు, మర్రి రంగారావు, సురేందర్‌రెడ్డి, పుల్లారెడ్డి కుమారులు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి జెడ్పిటీసీ ఖాసీం, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగుర్ల వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాయిని ధర్మారెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ వేం వేంకటకృష్ణారెడ్డి, మన్‌మోహన్‌రెడ్డి, చల్ల వెంకట్‌రెడ్డి, అల్లి నరేందర్‌రెడ్డి, దామెర నర్సయ్య, కంకటి నర్సయ్య, సర్పంచ్ తులసీరాం ఉన్నారు.




అయోధ్యపురం గ్రామంలో పుల్లారెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి

నేడు ఆంధ్రజ్యోతి ఏబీఎన్ ముగ్గుల పోటీలు

మహబూబాబాద్ టౌన్, జనవరి 6 : మహబూబాబాద్ సమైక్య జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం ఉదయం 9 గంటలకు 'ఆంధ్రజ్యోతి ఏబీఎన్' నిర్వహిస్తున్న టాటా జెమిని టీ ముత్యాల ముగ్గుల పోటీలు.. టెస్ట్ పార్టనర్ గోల్డ్‌డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు నిర్వహిస్తున్నట్లు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవాబ్ తెలిపారు. పోటీల్లో పాల్గొనే మహిళలు ఉదయం 8:30 గంటలకు కళాశాల వద్దకు చేరుకోవాలని సూచించారు. ఆపై వారికి కేటాయించిన బాక్సుల్లో ముగ్గులు వేయాలన్నారు. ఈ పోటీలను జాయింట్ కలెక్టర్ కట్యూరి దామోదర్‌రెడ్డి-శోభారాణి దంపతులు లాంఛనంగా ప్రారంభిస్తారని వివరించారు.

పోటీలో పాటించాల్సిన నిబంధనలు..

◆ మహిళలు మాత్రమే పాల్గొనాలి. ◆ ముగ్గు, రంగులు, పువ్వులు, ఇతరత్రా సామగ్రి స్వయంగా తెచ్చుకోవాలి. ◆ చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి. ◆ ఎన్ని చుక్కలు, ఎన్ని వరుసలు చెప్పగలగాలి. ◆ ముగ్గు వేయడానికి గరిష్ట సమయం రెండు గంటలు. ◆ ముగ్గు ఐడియా, డిజైన్(ఆలోచన)కు 5 మార్కులు, లుక్ (అందం)కు 15 మార్కులు మొత్తం 20 మార్కులు ఉంటాయి. ◆ ముగ్గను చేతితోనే వేయాలి. గొట్టాలు, బద్దలు వంటివిఉపయోగించి వేయకూడదు. జల్లెడ మాత్రం ఉపయోగించుకోవచ్చు. ◆ ముగ్గుల్లో గొబ్బెమ్మల వంటివి అమర్చవచ్చు. ఇతరత్రా వస్తువులు ఎక్కువగా అమర్చకూడదు. ముగ్గుకు అందం ఇవ్వడానికి ఇతర వస్తువులు వాడాలి తప్పితే ఆ వస్తువులనే ప్రధానాంశంగా చేసుకోకూడదు. ఇళ్ల నుంచి కలశాలు, అందమైన ఇతర వస్తువులు తీసుకువచ్చి అమర్చి వాటిచుట్టు తూ..తూ మంత్రంగా ముగ్గు వేయడం సరికాదు.



మానుకోట సమైక్య కళాశాలలో ముగ్గుల పోటీల కోసం ఏర్పాట్లు పూర్తి చేసిన దృశ్యం

'సర్వమత సమానత్వం చాటిన శ్రీరామానుజాచార్యులు'

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 6: హిందూ జాతిని ఏకం చేసి...సర్వమత సమానత్వం చాటూతూ నిమ్నకులాలను అక్కున చేర్చుకున్న ఆధ్యాత్మిక గురువు శ్రీరామానుజాచార్యులని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ మన్నారాయణ దేవనాద జీయర్‌స్వామి అన్నారు. మహబూబాబాద్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..హిందూ ధర్మ పరిరక్షణ, నైతికపరివర్తనతో పాటు సామాజిక న్యాయం కోసం రామానుజాచార్యులు చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఆయన జీవితమంతా సంఘ సముద్ధరణకు పాటుపడ్డారని, అత్యంత పవిత్రమైన కొన్ని వర్గాలకే పరిమితమైన గాయత్రి మంత్రాన్ని అందరికి అందుబాటులోకి తీసుకువచ్చిన మహనీయుడు జీవితం నేటికి ఆదర్శనీయమన్నారు. పదునైన పళ్ల మధ్య సున్నితమైన నాలుక ఎలా సంవత్సరాల తరబడి సురక్షితంగా మనుగడ సాగిస్తుందో అలాగే బలమైన సంపన్న అధికార వ్యవస్థ మధ్యలో అసమానతలకు దూరంగా పేదలు, అభాగ్యులు జీవనం సాగించేలా రామానుజాచార్యులు సాంప్రదాయాలు నెలకొల్పాడని తెలిపారు. దైవభక్తితోనే మానసిక ప్రశాంతతతో పాటు ఆధ్యాత్మిక చింతన అలవడుతుందన్నారు. రామానుజాచార్యుల అద్వైత సిద్ధాంతాలు వెయ్యేళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన 128 ఏళ్ల జయంతిని పురస్కరించుకొని 120 కేజీల బంగారంతో మార్చిలో వెయ్యి కోట్లతో 216 అడుగుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న పర్యటనలో భాగంగా జిల్లాలో ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ సమావేశంలో ఓంనారాయణలోయ, నాయిని ఉమ, నూకల అరుణ, శ్రీలత, గుదె శ్రీనివాస్, కొండ్లె వెంకటేశ్వర్లు, చాపల బాపురెడ్డి, పర్కాల శ్రీదేవి, ఉషా, కృష్ణమోహన్ పాల్గొన్నారు.



శ్రీ త్రిదండి శ్రీ మన్నారాయణ దేవనాదజీయర్‌స్వామి

నేడు యశోద గార్డెన్‌లో తీర్థ గోష్ట...

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ దేవనాద జీయర్‌స్వామిచే స్థానిక యశోదగార్డెన్‌లో ఆదివారం ఉదయం 9 గంటలకు భక్తులకు స్వామివారి అనుగ్రహ భాషను, తీర్థగోష్టి, మంగళ శాసనములు, ప్రసాద వితరణ ఉంటుందని వికాస తరంగిణి బాధ్యులు ఓం నారాయణ లోయ తెలిపారు.



జడ్పీ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం కడియం, కలెక్టర్ అమ్రపాలి, చైర్‌పర్సన్ పద్మ తదితరులు

గొర్రెల రీసైక్లింగ్‌ను అరికట్టాలి

- అమ్మకందారులతో అధికారులు కుమ్మక్కు
- జడ్పీ సర్వసభ్య సమావేశంలో వాడి వేడి చర్చ
- ఎంపీ సీతారాంనాయక్, జడ్పీటీసీ మధ్య వాగ్వాదం
- నిరంతర విద్యుత్‌పై సీఎంకు అభినందనలు

హన్మకొండ, జనవరి 6, ఆంధ్రజ్యోతి: గొర్రెల పంపిణీ పథకంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని, అమ్మకందారులు, అధికారులు కుమ్మక్కై లక్షలాది రూపాయలను దండుకుంటున్నారని పలువురు జడ్పీటీసీలు ఆరోపించారు. శనివారం హన్మకొండ సుబేదారిలోని జడ్పీ సమావేశం హాలులో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ గద్దల పద్మ అధ్యక్షతన జరిగింది. ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరైన ఈ సమావేశంలో విద్యుత్, వ్యవసాయం, ఆర్‌అండ్‌బీ, విద్య, వైద్యం, డీఆర్‌డీఏ, మత్స్య, తదితర శాఖలపై చర్చ జరిగింది.

గొర్రెల పంపిణీ పథకం అమలు తీరుపై సభలో వాడిగా వేడిగా చర్చ జరిగింది. ఇప్పటి వరకు గొర్రెల పంపిణీ 50 శాతం కూడా పూర్తికాకపోవడంపై డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి అసంతృప్తి వ్యక్తం చేశారు. మార్చి నెలాఖరులోగా పంపిణీని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గొర్రెల రీ సైక్లింగ్‌ను అరికట్టేందుకు ఏమి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ విషయమై ఖానాపురం ఎంపీపీ రవీందర్‌రావు మాట్లాడుతూ.. అధికారులు, అమ్మకందారులతో కుమ్మక్కై బక్కచిక్కిన, అనారోగ్యంతో బాధపడుతున్న గొర్రెలను లబ్ధిదారులకు అంటగడుతున్నారని ఆరోపించారు. గొర్రెల పంపిణీలో మధ్య దళారీలు ఎక్కువయ్యారన్నారు. జడ్పీ వైస్ చైర్మన్ చెట్టుపల్లి మురళి మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో గొర్రెల రీసైక్లింగ్ పెద్ద ఎత్తున జరుగుతోందన్నారు. అయితే ఒక దశలో ఎంపీ సీతారాంనాయక్, జడ్పీటీసీ వెంకన్నకు మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. పెద్ద ఎత్తున గొర్రెల రీసైక్లింగ్ జరగుతున్నదన్న జడ్పీటీసీ వాదనకు ఎంపీ సీతారాంనాయక్ అడ్డుపడ్డారు. నోటికొచ్చింది మాట్లాడడం కాకుండా ఆధారాలతో కూడిన ఆరోపణలు చేయాలని అన్నారు. డిప్యూటీ సీఎం జోక్యం చేసుకొని ఇద్దరిని వారించారు. ఎక్కడైనా గొర్రెల రీసైక్లింగ్ జరిగితే ఆ విషయాన్ని పశుసంవర్ధక శాఖ జేడీ దృష్టికి తీసుకురావాలని కోరారు. చనిపోయిన గొర్రెలకు పరిహారం చెల్లించడం లేదన్న సభ్యుల ప్రశ్నకు కలెక్టర్ ఆమ్రపాలి స్పందిస్తూ.. చనిపోయిన గొర్రెల ఫొటోలను లబ్ధిదారులు తీసి పెట్టుకోవాలని సూచించారు.

వేలాడుతున్న వైర్లు

విద్యుత్‌పై జరిగిన చర్చలో ఎంపీ సీతారాంనాయక్ మాట్లాడుతూ.. రూ.120 చెల్లించిన నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం దీనదయాల్ యోజన కింద విద్యుత్ కనెక్షన్లు ఇస్తోందని, కానీ దీని అమలులో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహించారు. ఈ పథకం కింద వచ్చిన రూ.60 కోట్లను ఏంచేశారని ప్రశ్నించారు. ఇందుకు స్పందించిన ఉప ముఖ్యమంత్రి.. తక్షణమే ఒక సమావేశం నిర్వహించాల్సిందిగా విద్యుత్ అధికారులను ఆదేశించారు. జడ్పీటీసీ వెంకన్న మాట్లాడుతూ.. గ్రామాల్లో విద్యుత్ మిడిల్ స్తంభాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు అనాలోచిత నిర్ణయం వలన శనిగరంలో 132/11 కేవీ సబ్ స్టేషన్‌కు సంబంధించి టవర్ విద్యుత్ లైన్ల అలైన్‌మెంట్ మార్చడం వల్ల మిగతా రైతులు నష్టపోతున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఏటూరునాగారం జడ్పీటీసీ మాట్లాడుతూ.. ఏటూరునాగారం, కన్నాయిగూడెంకు ఒక్క ఏఈ కూడా లేడన్నారు. గ్రామంలో మధ్య నుంచి విద్యుత్ లైన్లు వెళుతుండడం వల్ల ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. జడ్పీటీసీ సారంగపాణి మాట్లాడుతూ.. తన మండలంలో ఇళ్ళ మీది నుంచి 11కేవీ సబ్‌స్టేషన్ విద్యుత్ లైన్లు వెళుతున్నాయని అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకువచ్చినా పట్టించుకోవడం లేదన్నారు. ఖానాపురం ఎంపీపీ రవీందర్‌రావు మాట్లాడుతూ.. విద్యుత్‌శాఖలో ఉద్యోగుల కొరత తీవ్రంగా ఉందన్నారు. అనంతరం మిడిల్ పోల్స్ వేయడానికి అవసరమైన నిధుల కోసం అంచనాలు తయారు చేయాల్సిందిగా డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. పెరిగిన విద్యుత్ కనెక్షన్ల మేరకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు.

సీఎంకు అభినందనలు

రైతులకు 24 గంటల పాటు నిరంతరాయంగా కరెంట్ సరఫరా చేస్తున్నందుకు సీఎం కేసీఆర్‌ను అభినందిస్తూ జడ్పీ చైర్‌పర్సన్ పద్మ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కడియం మాట్లాడుతూ.. టీడీపీ, కాంగ్రెస్ హయాంలో జరిగిన జడ్పీ సమావేశాల్లో సభ్యులు ఎండిపోయిన పంటలను చేత పట్టుకొని ధర్నాలు, రాస్తారోకోలు చేసేవారని గుర్తుచేశారు. 24 గంటల కరెంట్ ఇవ్వడం సీఎం సమర్థతకు నిదర్శనమని అన్నారు. రైతులు ఆటో స్టాటర్లను తొలగించాలని ఆయన పిలుపు నిచ్చారు.

టీఆర్ఎస్ నేతలకే సబ్సిడీ ట్రాక్టర్లు

- నిజమైన రైతులకు అందడం లేదు
- సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందించాలి
- వ్యవసాయ శాఖ పనితీరుపై జడ్పీ సభ్యుల అసహనం


పాల్గొన్న సభ్యులు

హన్మకొండ టౌన్, జనవరి 6: టీఆర్ఎస్ నాయకులకే సబ్సిడీ ట్రాక్టర్లు అందుతున్నాయని, నిజమైన రైతులకు అందడం లేదని పలువురు జడ్పీటీసీలు, ఎంపీపీలు ఆరోపించారు. జిల్లా పరిషత్ సమావేశంలో వ్యవసాయ శాఖ పనితీరుపై సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. ఖానాపురం మండలంలో కిందటేడు సబ్సిడీ ట్రాక్టర్లు టీఆర్ఎస్ నేతలకే ఇచ్చారని ఎంపీపీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు ఆరోపించారు. ఈ యేడు క్లాస్‌వన్ కాంట్రాక్టర్‌కు ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ జడ్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ లేతాకుల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఓడీఎఫ్ పైన పెట్టిన శ్రద్ధ ఆత్మహత్యలపై పెట్టడం లేదన్నారు. లింగాలఘణపురం జడ్పీటీసీ రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ.. ట్రాక్టర్లతోపాటు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై అందించాలని సూచించారు. ఏటూరునాగారం జడ్పీటీసీ వలియాబీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. వెంకటాపురం జడ్పీటీసీ విజయ మాట్లాడుతూ.. తమ మండలంలో సబ్సిడీ ట్రాక్టర్ టీఆర్ఎస్ నేతకే ఇచ్చారని అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. తమరు కూడా పట్టించుకోకపోతే ఎలా అని అనడంతో.. అన్ని విషయాలు చర్చించేందుకే సమావేశం ఉందని, అర్థపర్థం లేకుండా మాట్లాడటం సరికాదని కడియం శ్రీహరి జడ్పీటీసీపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

వైద్య శాఖ పనితీరుపై అసంతృప్తి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వైద్య శాఖ పనితీరు సరిగా లేదని, పీహెచ్‌సీల్లో సిబ్బంది ఉండటం లేదని సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆత్మకూరు, దామెర మండలాల్లోని పీహెచ్‌సీల్లో సిబ్బంది ఉండటం లేదని, వైద్యులు సరిగా రావడం లేదని కాంగ్రెస్ జడ్పీటీసీ లేతాకుల సంజీవరెడ్డి పేర్కొన్నారు. అగ్రంపహాడ్ జాతర సమీపిస్తున్నందున సిబ్బందిని నియమించాలని కోరారు. చెల్పాక పీహెచ్‌సీల్లో వైద్యులు లేరని, ఇక్కడ ప్రసవాలు ఎక్కువగా జరుగుతున్నందున సిబ్బందిని భర్తీ చేయాలని జడ్పీటీసీ వలియాబీ కోరారు. మల్లాల, కంబాలపల్లి హెల్త్ సెంటర్లలో సిబ్బంది ఉండటం లేదని, దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మహబూబాబాద్ జడ్పీటీసీ వెంకన్న అన్నారు.

ఉపాధ్యాయులు స్థానికంగా ఉండేలా చూడాలి

ప్రభుత్వ ఉపాధ్యాయులు స్థానికంగా ఉండేలా చూడాలని పలువురు సభ్యులు కోరారు. ఖానాపురం మండలంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల మధ్య గ్రూపులు ఏర్పడ్డాయని ఎంపీపీ రవీందర్‌రావు అన్నారు. జడ్పీటీసీ సంజీవరెడ్డి మాట్లాడుతూ.. నీరుకుళ్ల హైస్కూల్‌లో ఇంగ్లీష్ మీడియం లేదని, గతంలో ఉన్న పదో తరగతి సెంటర్ ఎత్తివేశారన్నారు. వీటిని ప్రవేశపెట్టాలని కోరారు.

జనగామలో ప్రభుత్వ స్థలాల కబ్జా

జనగామ జిల్లాలోని నెల్లుట్ల, పెంబర్తి ప్రాంతాల్లోని ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని జడ్పీటీసీ రంజిత్‌రెడ్డి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మాజీ మంత్రి కుటుంబ సభ్యుల అండదండలతో పలువురు ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకుంటున్నారని ఆయన ఆరోపించారు.

రూ.18 కోట్ల నిధులకు ఆమోదం

జిల్లా పరిషత్, మండల పరిషత్‌లకు కేటాయించబడిన రూ.18 కోట్ల ఈజీఎస్ నిధులకు సర్వసభ్య సమావేశంలో ఆమోదం తీసుకున్నారు. సీఈవో విజయగోపాల్ నిధుల ఆమోదాన్ని సభ ముందు పెట్టడంతో పాటు ఈ నిధులకు మ్యాచింగ్ గ్రాంట్ కింద రూ.1 కోటి 80 లక్షలు అందించాలని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరిని కోరారు. 2018-19 సంవత్సరానికి తనకు కేటాయించే నిధుల నుంచి మ్యాచింగ్ గ్రాంట్ మొత్తాన్ని అందిస్తానని తెలిపారు. ఈ నిధులకు సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.

ఈ సమావేశంలో శాసనమండలి విప్ బి.వెంకటేశ్వర్లు, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యేలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, శంకర్‌నాయక్, చల్లా ధర్మారెడ్డి, టీఆర్ఎస్, కాంగ్రెస్ జడ్పీ ఫ్లోర్‌లీడర్లు సకినాల శోభన్, ఎం.వెంన్న, జడ్పీటీసీలు పాడి కల్పన, కె.సుభాష్, లేతాకుల సంజీవరెడ్డి, సారంగపాణి, రంజిత్‌రెడ్డి, వీరమ్మ, అరుణ, ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు, సుకన్య వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సమర్థతకు నిదర్శనం ఉచిత విద్యుత్

- కడియం శ్రీహరి, ఉప ముఖ్యమంత్రి



ముఖ్యమంత్రి కేసీఆర్ సమర్థతకు నిదర్శనం రైతులకు 24గంటల ఉచిత విద్యుత్. రైతులకు మద్దతు ధర కేంద్ర ప్రభుత్వం అందించనప్పుడు రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కేసీఆర్ తీసుకున్న నిర్ణయం విప్లవాత్మకమైనది. ఈ యేడు నుంచి రైతులకు రెండు పంటలకు పెట్టుబడి రూ.8వేలు అందించబోతున్నాం. ప్రభుత్వ పథకాలను నిజమైన లబ్దిదారులకు అందించేలా అధికారులు కృషి చేయాలి. సబ్సిడీ ట్రాక్టర్లు, గొర్రెల పంపిణీలో అక్రమాలు జరిగితే అధికారులపై చర్యలు తప్పవు. గొర్రెలు రీసైక్లింగ్ జరుగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎక్కడైనా అక్రమాలు జరిగితే ప్రజాప్రతినిధులు సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటాం.

ఆటో స్టార్టర్లు తొలగించాలి

- పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు



రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నందున రైతులు ఆటో స్టార్టర్లు తొలగించాలి. ఈ విషయమై రైతులకు అధికారులు అవగాహన కల్పించాలి. గతంలో కరెంటు కోతలతో కుటుంబాలు విచ్ఛిన్నమయ్యాయి. అన్ని వర్గాల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని సీఎం కేసీఆర్ పలు పథకాలు ప్రవేశపెడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి త్వరలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో నీటి సమస్య పరిష్కారం కానుంది.

కేసీఆర్ రైతు పక్షపాతి

- వరంగల్ ఎంపీ, పసునూరి దయాకర్



సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి. వారి సంక్షేమమే ధ్యేయంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. పెద్ద ఎత్తున రుణాలు మాఫీ చేయడంతో పాటు 24గంటల ఉచిత కరెంటు అందిస్తున్నారు. కేసీఆర్ నిర్ణయంపై ఢిల్లీస్థాయిలో పెద్ద చర్చ సాగుతోంది. పొరుగు రాష్ట్రాలు కేసీఆర్ ప్రవేశపెడుతున్న పథకాలకు ఆకర్షితులవుతున్నారు.

ఏ రాష్ట్రం పెట్టుబడి ఇవ్వడం లేదు

- శాసన మండలి విప్, బి.వెంకటేశ్వర్లు



రైతులకు కావాల్సిన పెట్టుబడిని ఏ రాష్ట్రం అందించడం లేదు. ఈ యేడు నుంచి రెండు పంటలకు రూ.4వేల చొప్పున అందించబోతున్నాం. కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించడంతోపాటు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటున్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగ సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయాలి

- జడ్పీ చైర్‌పర్సన్, జి.పద్మ



ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలి. ఉచిత విద్యుత్ నిర్ణయం రైతుల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుంది. ఈనెల నుంచి 23 లక్షల పంపుసెట్లకు ఉచిత కరెంటు అందుతుంది. ఇప్పటికే రైతులకు 16వేల కోట్ల పంట రుణాలు మాఫీ చేశాం. రైతులకు పెట్టుబడి అందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంతో పాటు ఈ సంవత్సరం నుంచి అమలు చేయబోతున్నారు. అన్ని వర్గాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ సముచిత స్థానం కల్పిస్తున్నారు.

- హన్మకొండ టౌన్

గూడూరులో ఫ్రెండ్లీ పోలీసింగ్..

సత్ఫలితాలిస్తున్న సామాజిక కార్యక్రమాలు

వైద్య శిబిరాలు, క్రీడా కిట్ల పంపిణీతో యువతకు దగ్గరవుతున్న ఖాకీలు

గూడేలు, తండాల్లో మూఢనమ్మకాలపై అవగాహన

మండల శాంతిభద్రతలపై ఎస్పీ కోటిరెడ్డి ప్రత్యేక శ్రద్ధ

గూడూరు రూరల్, జనవరి3 : పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. 2016తో పోలిస్తే నేరాల సంఖ్య గణనీయంగా తగ్గింది. మండలంలో వివిధ గ్రామాల్లో చట్టాలు, నేరాలపై అవగహణ కార్యక్రమాలు నిర్వహించారు. క్షణికావేశ తప్పిదాలతో కేసుల్లో ఇరుక్కోవద్దనీ యువత పెడదారి పట్టకుండా జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి సూచనల మేరకు వైద్య శిబిరాలు, క్రీడలు, ఆట వస్తుల పంపిణి, గిరిజన గూడేలు, తండాల్లో ప్రత్యేక సామాజిక సమావేశాలు నిర్వహిస్తున్నారు. పోలీసులంటే భయం పోయేలా ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహించి ప్రజలకు మరింతా చేరువయ్యారు. పలు గ్రామాల్లో మూఢ నమ్మకాలు, మద్యాన్నికి వ్యతిరేకంగా నిర్వహించిన్న కార్యక్రమలు మంచి ఫలితాలు ఇచ్చాయి.

నిరంతర సమీక్షలు.. సమావేశాలు..

ఇటీవల రెండు గిరిజన తెగల మధ్య వివాదం ముదరడంతో పరిస్థితులను చక్కదిదేందుకు పోలీసులు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. గిరిజన గ్రామాల్లో ప్రశాంత వాతవరణం నెలకొల్పేందుకు గూడూరు సీఐ రమేష్‌నాయక్, ఎస్సైలు యాసీన్, రామారావులు పకడ్బందీ వ్యూహంతో ముందుకెళ్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు నిరంతరం గ్రామ పెద్దలతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.



మచ్చర్లలో ఆదివాసీ నాయకులతో మాట్లాడుతున్న సీఐ రమేష్‌నాయక్ (ఫైల్)

ఇటీవల కాలంలో ఇరువర్గాల యువతకు వాలీబాల్ కిట్లు, అయోధ్యాపురంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడంతో పాటు మట్వాడలో వైద్య శిబిరం, మచ్చర్ల, మర్రిమిట్ట మూఢనమ్మకాలపై సభలు నిర్వహించారు.

గూడూరుపై ఎస్పీ ప్రత్యేక దృష్టి..

గూడూరు పోలీస్ సర్కిల్‌పై జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. గూడూరు సర్కిల్ పరిధిలో గూడూరు, కొత్తగూడ, గంగారం పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. ఈ మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో అత్యధికం ఏజెన్సీ గిరిజన గ్రామాలే ఉన్నాయి. గిరిజన నిరుద్యోగ యువతను పెడదారి పట్టకుండా చైతన్య కార్యాక్రమాలు నిర్వహించాలని స్థానిక పోలీస్ అధికారులకు సూచించారు. ఎస్పీ సూచనల మేరకు అనేక రకాల సామాజిక కార్యక్రమలు నిర్వహిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమ వ్యాపారాలు, నేరాల సంఖ్య తగ్గించడానికి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తున్నారు. పోలీసులు చేస్తున్న సామాజిక కార్యక్రమలు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుంది.





మచ్చర్ల గ్రామంలో మూఢ నమ్మకాలను విశ్వసించవద్దని అవగాహన కల్పిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి, మాట్వాడ హెల్త్ క్యాంపులో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం (ఫైల్)

రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న పాలకులు

జిల్లా జేఏసీ చైర్మన్ డోలి సత్యనారాయణ

చిన్నగూడూరు, జనవరి 6: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని విస్మరిస్తూ కార్పోరేట్ శక్తుల కొమ్ము కాస్తున్నాయని జేఏసీ జిల్లా చైర్మన్ డోలి సత్యనారాయణ ఆరోపించారు. సన్న, చిన్నకారు రైతులు ఎదుర్కొంటున్న సాగు సమస్యల పరిష్కారానికి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు అధ్యయన యాత్ర శనివారం చిన్నగూడూరు మండల కేంద్రానికి చేరింది. ఈసందర్భంగా దాశరథి ప్రాంగణం వద్ద సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనం మొదలు పంట విక్రయించే వరకు వేన్నో కష్టాలు వ్యయ ప్రయాసలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ విత్తనాలు,నాణ్యత లేని ఎరువులు, కాలం కలిసిరాక పంట తెగుళ్లు వీడికి తోడు దళారీల దోపిడి చివరకు మద్దతు ధర లేకపోవడం వరకు అన్నదాతలకు సాగు క్షణక్షణం భారంగా మారుతోందన్నారు. దీంతో అప్పుల బాధతో తెలంగాణ రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. దీంతో గ్రామాల్లో రైతులు క్రమంగా సాగుకు దూరం అవుతున్నారన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు ఉచితంగా అందించటంతో పాటు కనీస మద్దతు ధర, రెండు పంటలకు సాగు నీరు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన జేఏసీ నిత్యం ప్రజా ఉద్యమం సాగిస్తుందన్నారు. కార్యక్రమంలో పలు ప్రజా, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలపై కక్ష్యసాధింపు చర్యలు తగదు

- **ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించాం..**
- **ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపతి మల్లయ్య**

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 6 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలపై కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతోందని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపతి మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లోని లాల్‌బహదూర్ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కీలక పాత్ర పోషించారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం ప్రైవేట్ పాఠశాలలపై అనేక ఒత్తిళ్లు తెస్తూ ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. స్వరాష్ట్రంలోనైనా ప్రైవేటు పాఠశాలలకు ఇబ్బందులు తొలగుతాయని ఆశించిన యాజమాన్యాలకు నిరాశే మిగిలిందని వాపోయారు. రాష్ట్రంలో ఇప్పటికే 25 శాతం పాఠశాలలు మాతపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల పట్ల అవలంభిస్తున్న ప్రస్తుత వైఖరినే కొనసాగిస్తే రాబోయే రెండేళ్లలో 60 శాతం ప్రైవేట్ పాఠశాలలు మూతపడే పరిస్థితిని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తిరుపతిరావు కమిటీ ప్రతీ సంవత్సరం 10శాతం ఫీజులు వసూలు పెంచుకోవచ్చని ఇచ్చిన తీర్పును వ్యతిరేకించటం బాధాకరమన్నారు.

సంఘం జిల్లా అధ్యక్షులు ఆరుద్ర పరమాత్మాచారి మాట్లాడుతూ పాఠశాలల నిర్మాణానికి ప్రభుత్వం మూడు ఎకరాల భూమి, బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణసదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యా సంవత్సరానికి ఒక విద్యార్థికి రూ.లక్ష ఇరవై వేల రూపాయలు ఖర్చు చేస్తోందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యాహక్కు చట్టాన్ని అమలుచేయకుండా ప్రైవేటు పాఠశాలలపై ద్వంద వైఖరి అవలంభిస్తోందని తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రైవేట్ పాఠశాలల సంఘం ఆధ్వర్యంలో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో నాయకులు సోమీజార్జి, వీ.ఎస్.పాణి, మల్లారెడ్డి, ఖలీల్‌పాషా, వెంకటేశ్వర్లు, భూపాల్‌రెడ్డి, అనుదీప్ పాల్గొన్నారు.



మానుకోటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపతి మల్లయ్య

బయ్యారంలో దళకమాండర్ రాంబాబు అరెస్టు

- **తప్పించుకున్న అశోక్, రామన్నలను త్వరలోనే పట్టుకుంటాం**
- **5ఎస్సెల్లార్ లైవ్ రౌండ్ బుల్లెట్లు, విప్లవ సాహిత్యం, డైరీ స్వాధీనం**
- **ఎస్పీ కోటిరెడ్డి వెల్లడి**

బయ్యారం, జనవరి : న్యూడెమోక్రసీ పార్టీకి చెందిన లీగల్ నాయకులతోనే ఆ పార్టీ అజ్ఞాత దళాల నిర్వాహణ కొనసాగుతోందని, భవిష్యత్తులో వారిపై కూడా చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం అదుపులోకి తీసుకున్న ఎన్డీ చంద్రన్న వర్గం బయ్యారం ఏరియా దళకమాండ్ సూర్నపాక భద్రయ్య అలియాస్ రాంబాబు అరెస్టును శనివారం బయ్యారం పోలీస్‌స్టేషన్ కార్యాలయంలో చూపించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాంబాబుతో పాటు మరో ఇద్దరు దళకమాండర్లు కుర్సం వజ్జయ్య అలియాస్ అశోక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏరియా కార్యదర్శి సింగరబోయిన రాము అలియాస్ రామన్నలు కోయగూడెంలోని రాంబాబు ఇంట్లో సమావేశమైనట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు దాడి నిర్వహించినట్లు పేర్కొన్నారు. అయితే పోలీసుల రాకను పసిగట్టిన అశోక్, రామన్నలు ఆయుధాలతో పారిపోగా రాంబాబు చిక్కినట్లు తెలిపారు. రాంబాబు నుంచి 5ఎస్సెల్లార్ లైవ్ రౌండ్ బుల్లెట్లు, కొంత విప్లవ సాహిత్యంతో పాటు విలువైన సమాచారం గల డైరీ లభ్యమైనట్లు వెల్లడించారు. ఈక్రమంలోనే రాంబాబుకు చెందిన 8ఎంఎం రైఫిల్‌ను కూడా అశోక్ తీసుకెళ్లినట్లు వివరించారు. దీంతో రాంబాబును అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.

అజ్ఞాతంలోకి ఇలా..

కాగా 10ఏళ్ల క్రితం తన భార్య రాధ అలియాస్ రాధక్క సాయంతో రాంబాబు అప్పటి బయ్యారం ఏరియా దళకమాండర్ జగ్గన్న దళంలో సభ్యుడిగా పనిచేసినట్లు వెల్లడించారు. తదనంతరం అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చిన రాంబాబు ఇటీవల కాలం నుంచి బయ్యారం ఏరియా దళకమాండర్‌గా పనిచేస్తూ వ్యాపారులు, గుత్తేదారుల నుంచి బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిసిందన్నారు. రాంబాబుపై బయ్యారం పోలీస్ స్టేషన్‌లో 2015లో బయ్యారం మండలం చుంచుబంధంతండాలో ఆయుధాలతో బెదిరించిన కేసు నమోదైనట్లు వెల్లడించారు. దీంతో పాటు 2017లో ఇదే మండలం కిష్టాపురం గ్రామంలో సోమ్లా అనే సాదూ ఎన్డీ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నాడనే ఉద్దేశంతో ఆయుధాలతో వచ్చి గుండు కొట్టించిన దాంట్లో కూడా రాంబాబు కీలకపాత్ర పోషించినట్లు తెలిపారు.

ముగ్గురు కమాండర్లపై ముమ్మర వేట..!

పూర్వ వరంగల్, ఖమ్మం జిల్లాల సరిహద్దు అటవీ ప్రదేశంలో ఆయుధాలతో సంచరిస్తున్న న్యూడెమోక్రసీ పార్టీకి చెందిన మహబూబాబాద్ డివిజన్ ఏరియా కార్యదర్శి బండారి ఐలయ్య, గూడూరు డివిజన్ కార్యదర్శి పుల్లన్న, అవిభక్త ఖమ్మం, వరంగల్ జిల్లాల ఏజెన్సీ కార్యదర్శి అశోక్‌లను పట్టుకునేందుకు ముమ్మర వేట కొనసాగుతున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. వీరు ఆయుధాలతో సంచరిస్తూ పట్టణ, ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలను భయభ్రాంతుల కు గురిచేస్తున్నట్లు తెలిపారు. దళకమాండర్ల అన్వేషణ కొరకు స్పెషల్‌పార్టీ బలగాలచే ముమ్మర కూబింగ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.



ఎన్డీ దళకమాండర్ రాంబాబు

లీగల్‌తోనే నిర్వాహణ..!

న్యూడెమోక్రసీ లీగల్ నాయకులతోనే అజ్ఞాత దళాల నిర్వాహణ కొనసాగుతున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఎవరెవరి వద్దకు వెళ్లాలి, ఎవరిని బెదిరించాలి, ఎక్కడెక్కడ డబ్బులు వసూళు చేయాలన్న తదితర సలహాలు, సూచనలను ఎప్పటికప్పుడు లీగల్ నాయకులు దళాలు చేరవేస్తుంటే వారు కార్యరూపం దాల్చుతున్నట్లు పేర్కొన్నారు. ఆయుధాలతో సంచరించిన, బలవంతపు వసూళ్లకు పాల్పడిన, ప్రోత్సహించిన చట్టరిత్యా నేరమన్న ఎస్పీ భవిష్యత్తులో లీగల్ నాయకులపై కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రావుల గిరిధర్, డీఎస్పీ నరేష్‌కుమార్, బయ్యారం సీఐ రమేష్, ఎస్సై రవీందర్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు. కాగా రాంబాబు అరెస్టుకు సహకరించిన సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

సీఎం లక్ష్యాన్ని సాధిద్దాం

▸'మిషన్ భగీరథ' వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి ▸మరిపెడ ఎదుళ్లగుట్ట వద్ద ఉమ్మడి వరంగల్ జిల్లా పనులపై సమీక్ష



సమీక్షలో అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వి.ప్రశాంత్‌రెడ్డి

మహబూబాబాద్ ఆంధ్రజ్యోతి, జనవరి 6 : రాష్ట్రం అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ చేపట్టిన మిషన్ భగీరథ పథకం పనులను త్వరగా పూర్తిచేసి లక్ష్యాన్ని సాధిద్దామని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వి.ప్రశాంత్‌రెడ్డి అన్నారు. దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని సాహసం కేసీఆర్ చేశారని తెలిపారు. ఈ నెల 30 నాటికల్లా పాలేరు నియోజకవర్గ పరిధిలో మిషన్‌భగీరథ పనులు పూర్తిచేయిస్తున్నామని ప్రకటించారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎదుళ్లగుట్ట వద్ద పాలేరు ఇంటెక్‌వెల్ ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో చేపట్టిన మిషన్ భగీరథ పనులపై శనివారం సమీక్ష నిర్వహించారు.

ముఖ్య అతిథిగా మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి హాజరు కాగా, సీఎం కార్యాలయ కార్యదర్శి స్మితాసబర్వాల్, రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎమ్మెల్యేలు డీఎస్.రెడ్యానాయక్, మదన్‌లాల్,ఆర్‌డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజనీరింగ్ సురేంద్రరెడ్డి, జనగామ ఇంచార్జి కలెక్టర్ అనితారాంచంద్రన్, ఖమ్మం జడ్పీ చైర్‌పర్సన్ కవిత, సీఎస్ఈ ఈఈ, ఏఈలతో పాటు మెగా జీవీపీఎల్, ఎన్‌సీసీ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. మధ్యాహ్నం ఒంటి గంటకు ఆరంభమైన సమీక్ష సుమారు రెండు గంటల పాటు కొనసాగింది.

మొదట సమీక్షను ప్రారంభించిన ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 24వేల పై చిలుకు ఆవాసాలకు పరిశుద్ధమైన నీరందించడమే లక్ష్యంగా పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు. గడువు లోపు పనులు పూర్తయ్యేలా వేగవంతం చేయించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ తమను సమీక్షించమని ఇక్కడికి పంపించారని చెప్పారు. మొదటి దశ భగీరథ నీరిచ్చేందుకు రాష్ట్రమంతా పనులు పూర్తి కావొచ్చాయని తెలిపారు. ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ నుంచి అబ్బాయపాలెంకు పైపులైన్ల పనులతో పాటు ఇక్కడ ఎదుళ్లగుట్ట వద్ద నీటిని శుద్ధి చేసే ఓవర్‌హెడ్ ట్యాంకు పనులు కూడా పూర్తయ్యాయని ప్రశాంత్‌రెడ్డి చెప్పారు. రూ.1,700 కోట్లతో మిషన్ భగీరథ పనులు ప్రారంభం కాగా,మహబూబాబాద్, వరంగల్ రూరల్ జిల్లా పరిధిలోని 1,706 ఆవాస ప్రాంతాల ద్వారా 21 మండలాల్లోని 10లక్షల జనాభాకు తాగునీరు అందించడం లక్ష్యంగా పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. మొత్తానికి జనవరి 30వ తేదీ లోపు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 75శాతం గ్రామాల వరకు పైపులైన్లు పూర్తి చేసి ట్రయల్ రన్‌కు సిద్ధం చేయాలని ఆదేశించారు. మిగిలిన పనులను ఫిబ్రవరి చివరి వరకు పూర్తి చేయాలన్నారు. మొత్తం రూ.21వేల కోట్లతో 24వేల గ్రామాలకు శుద్ధి చేసిన నీటినందించేందుకు కంపెనీలు పనిచేస్తున్నాయన్నారు.

సమీక్షలో కంపెనీలకు చురకలు..

మిషన్ భగీరథ సమీక్షలో వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డితో పాటు సీఎం కార్యాలయ కార్యదర్శి స్మితాసబర్వాల్, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఆయా పనుల జాప్యం.. లక్ష్యంలోపు పూర్తి చేసే విషయంలో ప్రశ్నలు సందిస్తూ వివిధ కంపెనీల ప్రతినిధులు, అధికారులకు ముచ్చెమటలు పట్టించారు. పలు విషయాలపై స్పష్టమైన సమాధానం ఇవ్వని అధికారులకు చురకలంటించారు. ఈ పరిధిలో ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం మండలంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 17 మండలాల్లో పనులు పూర్తికావొచ్చాయని ఆయా కంపెనీల ప్రతినిధులు వివరిస్తుండగా, ప్రస్తుతానికి పూర్తి కావాల్సిన పనుల వివరాలు చెప్పాలని ప్రశాంత్‌రెడ్డి అధికారులను ప్రశ్నించారు. మెగా కంపెనీ, జీవీపీఎల్, ఎన్‌సీసీ ప్రతినిధులు పొంతన లేని సమాధానాలు ఇస్తుండడంతో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు జోక్యం చేసుకుని 'పనులు చేసేవారు.. చేయించే వారు మీరే అయినప్పుడు సమీక్షకు వచ్చి మీకు మీరే గుసగుసలు పెట్టుకోవడం ఎందుకన్నారు.

అలాగే మరో ఇద్దరు పనులు ఎప్పటి వరకు పూర్తి చేస్తారన్న ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి మండిపడ్డారు. ఏ స్థాయి అధికారులు భగీరథ రివ్యూకు వచ్చారో అర్థమవుతుందా..? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో జాప్యాన్ని సహించేది లేదని తేల్చిచెప్పారు. అవసరమైతే కూలీలను పెంచైనా పనులు నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మొత్తానికి మూడు కంపెనీల మధ్య పరస్పర సహకారం సరిగ్గా లేదని సమీక్షలో బయటపడడంతో ఇలా చేస్తే ఎలా అంటూ అధికారులను నిలదీశారు. ప్రస్తుతానికి పూర్తి కావాల్సిన పనుల్లో 624 గ్రామాల వరకు పైపులైన్ పనులను ఈ నెల 15 లోపు, మరో 404 గ్రామాలు 26 లోపు, మిగిలిన 700 గ్రామాల్లో ఈ నెల చివరి కల్లా పనులు పూర్తి చేయాలని ఆయన నిర్ధేశించారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో..

ఎల్ఎండీ పరకాల నియోజకవర్గం పరిధిలో చలివాగు నుంచి పనులు కొనసాగుతున్నాయని అధికారులు చెప్పారు. ఈ నెల 29 వరకు ట్రయల్ రన్‌కు సిద్ధం చేస్తామన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని రెండు మండలాల పరిధిలో పూర్తికావాల్సిన 14కి.మీ పనుల విషయమై తానే నాలుగుసార్లు సమీక్ష నిర్వహించానని ప్రశాంత్‌రెడ్డి ఆయా కంపెనీల అధికారులతో అన్నారు. ఇది చివరి సమీక్ష అని తెలిపారు. లేనిపక్షంలో కఠిన వైఖరి అవలంభించాల్సి ఉంటుందని చెప్పారు. కూలీలను పెంచైనా ఈ నెల 28 లోపు ట్రయల్ రన్‌కు సిద్ధం చేయాలన్నారు.

మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఆలస్యంగా జరిగే పనులు ఇవేనన్నారు. స్మితాసబర్వాల్ జోక్యం చేసుకుని పనులు ఎప్పటి వరకు పూర్తి చేస్తారో స్పష్టంగా చెప్పాలని అన్నారు. నిర్ణీత సమయం లోపు కూలీలను ఎంత పెంచుకుంటారో, పనులు ఎలా చేస్తారో వివరంగా అధికారికి లిఖితపూర్వకంగా ఇవ్వాలన్నారు. ఏటూరునాగారం, మంగపేట సెగ్మెంట్ పనులను ఈ నెల 20 లోపు, మంథని, భూపాలపల్లి సెగ్మెంట్ పనులు 25 లోపు, జనగామ సెగ్మెంట్ పనులు ఫిబ్రవరి చివరి కల్లా ట్రయల్ రన్‌కు సిద్ధం చేసి ఉంచాలని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి ముక్తాయింపు ఇచ్చారు.

లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్

15న మేడారం దిగ్బంధనానికి ఆదివాసీలు తరలిరావాలి



సమావేశంలో మాట్లాడుతున్న పూనెం శ్రీనివాస్

వడ్డేపల్లి(హన్మకొండ), జనవరి 6 : తెలంగాణ ప్రాంతానికి డీ నోటిఫైడ్ ట్రైబల్స్ (డీఎన్‌టీ)గా వచ్చి ఎస్టీలుగా చెలామణి అవుతూ ఆదివాసీలకు చెందాల్సిన విద్య, ఉద్యోగాలను కొల్లగొడుతున్న లంబాడీలను మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర నాటికి ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పూనెం శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హన్మకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడ్వాయి మండలంలోని ఆదివాసీల ఆరాధ్య దైవాలైన మేడారం సమ్మక్క-సారలమ్మ ట్రస్టు బోర్డులో లంబాడీలు, ఇతర కులస్థులను నియమించి ఆదివాసీ భాష, సంస్కృతి, సంప్రదాయాలు కనుమరుగయ్యేలా పాలక ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని దుయ్యబట్టారు. సమ్మక్క-సారలమ్మ ట్రస్టు బోర్డులో నియమించిన ఆదివాసేతరులను వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసీ ప్రజల ఉద్యమంపై నక్సలైట్లనే బూచి చూపి అణచివేసే కుట్రలకు పాలక వర్గాలు పాల్పడుతున్నాయని దుయ్యబట్టారు. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ఆదాయం ఆదివాసీలకే చెందాలనే ప్రధాన డిమాండ్‌తో ఈ నెల 15న నిర్వహించతలపెట్టిన మేడారం దిగ్బంధన కార్యక్రమానికి ఆదివాసీలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని శ్రీనివాస్ కోరారు. లంబాడీలకు ఇచ్చిన ఎస్టీ సర్టిఫికెట్లను ప్రభుత్వం వెంటనే రద్దు చేసి ఇక నుంచి ఇవ్వబోమని ప్రకటన జారీ చేయాలన్నారు. లేనిపక్షంలో మేడారం జాతరకు వచ్చే ముఖ్యమంత్రి, గవర్నర్, మంత్రులను అడ్డుకొని ఘెరావ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర, జిల్లా నాయకులు మోకాల వెంకటేష్, సాలెం సాగర్, ఇస్లా సురేష్, కల్తి కుమార్, తెలం నరసింహారావు, పూనెం సారయ్య, మంకిడి సురేష్, ఎం.హరికుమార్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

వనదేవతల సన్నిధిలో భక్తుల సందడి



మేడారంలో సమ్మక్క తల్లికి మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

మేడారం(జయశంకర్‌జిల్లా),జనవరి6 : తాడ్వాయి మండలంలోని మేడారం వనదేవతలను భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుంటున్నారు. వివిధ ప్రాంతాల భక్తులు శనివారం జంపన్న వాగులో స్నానాలు చేసి గద్దెల వద్దకు చేరుకున్నారు. సమ్మక్క-సారలమ్మలను దర్శించుకుని పసుపు, కుంకుమ, బెల్లం(బంగారం), చీర, సారెలు సమర్పించి మొక్కులు చెల్లించారు.అలాగే కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు. అనంతరం మేడారం పరిసరాల్లో వంటావార్పు చేసుకుని విందు భోజనాలు ఆరగించి తిరుగు పయణమయ్యారు.

ప్రాకారం, గద్దెలకు రంగులు..

మేడారం జాతరను పురస్కరించుకుని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో సమ్మక్క-సారలమ్మల గద్దెలు, చుట్టూ ప్రాకారానికి సిబ్బంది రంగులు వేస్తున్నారు. వనదేవతలకు పసుపు, కుంకుమలు సంప్రదాయం కావడంతో సంబంధిత రంగులు వేస్తున్నారు. మరో వారం రోజుల్లో పనులు పూర్తవుతాయని అధికారులు తెలిపారు.

చురుగ్గా విద్యుత్ పనులు..

మహాజాతరను పురస్కరించుకుని మెరుగైన విద్యుత్ అందించేందుకు ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో మేడారం పరిసరాల్లో పనులు ముమ్మరంగా కొసాగుతున్నాయి. 190 ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుతో పాటు కొత్త లైన్లు వేస్తున్నారు.

మండుతున్న అద్దె ధరలు

సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు సమయం దగ్గరపడుతుండగా మేడారం పరిసరాల్లో స్థలాల అద్దె ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం వ్యాపారులు గడ్డి పందిళ్లు, చిన్నచిన్న గుడారాలు ఏర్పాటు చేసి రూ.500 నుంచి రూ. 1000 వరకు డిమాండ్ చేస్తున్నారు. అయితే మూడు రోజుల జాతర కావడంతో ఇన్నిరోజులు అక్కడే ఉండాలనుకునే భక్తులు అడిగినంత అద్దె చెల్లిస్తారు. అదేవిధంగా దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు అద్దెకు ఇస్తున్నారు. అయితే మేడారం పరిసరాల్లోని ఎక్కువ మంది రైతులు రెండో పంట నష్టపోయి ఆర్థికంగా చితికిపోతుండగా జాతరను అనుకూలంగా మలచుకుని నష్టాన్ని పూడ్చుకుంటున్నారు.

మేడారంకా షాన్..ఆర్టీసీకా మాన్

ప్రతిజ్ఞ చేసిన ఆర్టీసీ అధికారులు

మేడారం(జయశంకర్ జిల్లా), జనవరి 6 : తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు ముందు మేడారంలో ఆర్టీసీ అధికారులు శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మేడారంకా షాన్..ఆర్టీసీకా మాన్.. అంటూ ప్రతిజ్ఞ చేశారు. టీఎస్‌ఆర్టీసీ ఈడీఏ జి.సత్యనారాయణ, ఈడీఈఎం రవీందర్ మేడారం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఆర్‌ఎంలు, డీఎంలు, డీవీఎంలు, సూపర్‌వైజర్లతో కలిసి సమీక్ష ఏర్పాటు చేశారు. ఈడీఏ సత్యనారాయణ మాట్లాడుతూ మేడారం జాతర ఆర్టీసీకి అత్యంత ప్రతిష్టాత్మకమైనదన్నారు. జాతరకు కొన్ని లక్షల మంది భక్తులను తరలించడమే తమ ధ్యేయమని తెలిపారు. పెద్ద సంఖ్యలో బస్సులు నడపడం, లక్షల మంది జనాన్ని తరలించడంలో ఆర్టీసీ ప్రతీసారి సఫలీకృతమవుతుందని అన్నారు. భక్తులను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ కొత్త విధానాలను తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈసారి జాతరలో డీఎం, డీవీఎంలు, సూపర్‌వైజర్లు, సిబ్బంది అత్యంత సేవలందించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్‌ఎంలు, డీఎంలు సూర్యకిరణ్, చంద్రశేఖర్, శివకుమార్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

జయశంకర్ భూపాలపల్లి

ప్రజల అక్షరాయుధం ఆంధ్రజ్యోతి..



భూపాలపల్లిలో మాట్లాడుతున్న స్పీకర్ మధుసూదనాచారి

భూపాలపల్లిటౌన్/కృష్ణకాలనీ/మంజూర్‌నగర్/సుభాష్‌కాలనీ: ప్రజలకు ఆంధ్రజ్యోతి అక్షరాలు ఆయుధాలుగా మారుతున్నాయని, ప్రజా సంక్షేమం కోసమే కాకుండా సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు తోడ్పాటును అందించడం అభినందనీయమని స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. భూపాలపల్లిలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను శనివారం మధ్యాహ్నం ఆయన తిలకించారు. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో ఆయన మాట్లాడారు. అనంతరం పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. అంతకుముందు ఉదయం ముగ్గుల పోటీలను మున్సిపాలిటీ చైర్‌పర్సన్ బండారి సంపూర్ణ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తిరెడ్డి ప్రారంభించారు. టీఆర్ఎస్ నాయకుడు గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. న్యాయ నిర్ణేతలుగా భూపాలపల్లి పట్టణంలోని కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జయవసంతలక్ష్మి, ఉపాధ్యాయినులు సునిత, సుహిత వ్యవహరించారు. పోటీల్లో 108 మంది పాల్గొన్నారు. జానపద కళాకారుడు బండి సమ్మయ్యగౌడ్ బృందం పాటలతో అలరించింది. ఏబీఎన్-ఆంధ్రజ్యోతి లోగోను అందంగా తీర్చిదిద్దిన సుష్మ, ప్రియాంకలకు స్పీకర్ మెమొంటోలు అందించి అభినందించారు. వలంటీర్లుగా సేవలను అందించిన గని యూత్ సభ్యులు రవి, రాకేష్, సురేష్, రాజు, రాజేష్, శ్రీనివాస్‌లకు స్పీకర్ జ్ఞాపికలు అందజేశారు. ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ తడక రాజనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ కిరణ్‌కుమార్, సీఐ జి.వేణు, ఐసీడీఎస్ పీడీ చెన్నయ్య, వైస్‌చైర్మన్ ఎ.గణపతి, చింతల భారతిరెడ్డి, ఎరుకల గణపతి, టీఆర్ఎస్ మండల, అర్బన్ అధ్యక్షులు మందల రవీందర్‌రెడ్డి, క్యాతరాజు సాంబమూర్తి, రెండోవార్డు కౌన్సిలర్ గండ్ర హరీష్‌రెడ్డి, రామకృష్ణ, అంబాల చంద్రమౌళి, ఆర్.రాజేంద్రప్రసాద్, ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల దాతలు వీరే..

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీకి ప్రముఖులు బహుమతులు ప్రదానం చేశారు. కిరణ్ ఆస్పత్రి నిర్వాహకుడు డాక్టర్ కేఎస్.కిరణ్‌కుమార్ మొదటి బహుమతి ప్రదానం చేయగా, ద్వితీయ, తృతీయ బహుమతులను రెండో వార్డు కౌన్సిలర్ గండ్ర హరీష్‌రెడ్డి అందించారు. ప్రత్యేక బహుమతులు సీఐ వేణు అందించగా, జ్ఞాపికలను రామగుండం రాజేంద్రప్రసాద్ అందించారు. అలాగే పోటీల్లో పాల్గొన్న ఆడపడుచులందరికీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి చీరలు అందించారు.

విజేతలకు బహుమతులు..

భూపాలపల్లి, ఆంధ్రజ్యోతి: ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో వరుసగా వజ్జ దివ్య, మానేటి కవిత, పి.మహేశ్వరి నిలిచారు. వారికి నగదు బహుమతులు, జ్ఞాపికలను స్పీకర్ మధుసూదనాచారి ప్రదానం చేశారు. పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ చీరలను, హాట్ బాక్స్‌లను బహుమతిగా అందించారు.

సంప్రదాయాలకు జవజీవాలు పోసే ప్రయత్నమిది..





ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీ నిర్వహించడం గొప్ప అంశం. మన సంప్రదాయాలకు జవజీవాలు పోసేందుకు దోహదపడే కార్యక్రమాలివి. బహుమతి సాధించినందుకు ఎంతో ఆనందంగా ఉంది. కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు.

- వజ్జ దివ్య, ప్రథమ బహుమతి విజేత, ములుగు

ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలి..






ముత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొని బహుమతి గెలుచుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చింది. ప్రతీ ఏడాది సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నందుకు రుణపడి ఉన్నాం. పల్లెలకే పరిమితమైన సంప్రదాయాలను జిల్లా, రాష్ట్ర స్థాయిలో వెలుగులోకి తెచ్చేందుకు యత్నించడం శుభపరిణామం.

- మానేటి కవిత, ద్వితీయ బహుమతి విజేత, స్తంభంపల్లి, మహాముత్తారం

ఎంతో గర్వంగా ఉంది..





ముగ్గుల పోటీల్లో బహుమతి వస్తుందని ఊహించలేదు. ముత్యాల ముగ్గుల పోటీ అంటే డిజైన్‌లు చూసి ప్రైజ్ ఇస్తారని ఊహించాను. కానీ, నిబంధనల ప్రకారం చుక్కల ముగ్గులను ఎంచుకుని బహుమతికి ఎంపిక చేయడం చాలా గొప్ప విషయం.

- టి.మహేశ్వరి, తృతీయ బహుమతి విజేత, భూపాలపల్లి

భూపాలపల్లిలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో ముగ్గుల పోటీలు



ముగ్గులు మురిసె..

సప్తవర్ణ శోభితమై పుడమి పులకించింది.. మానవీయ, ఆధ్యాత్మిక కోణాలను స్పృశిస్తూ వేసిన ముగ్గులు ఆలోచింపజేశాయి.. పలువురు ప్రముఖుల ప్రశంసలు అందుకున్నాయి. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్ రూరల్ జిల్లాల్లో 'ఆంధ్రజ్యోతి- ఏబీఎన్' ఆధ్వర్యంలో టాటా జెమినీ టీ ముఖ్య ప్రాయోజకత్వంలో ముత్యాల ముగ్గుల పోటీలు జరిగాయి. కార్యక్రమానికి టేస్ట్ పార్ట్‌నర్‌గా 'గోల్డ్ డ్రాప్', ఫ్యాషన్ పార్ట్‌నర్‌గా 'డిగ్ సెల్', హెల్త్ పార్ట్‌నర్‌గా 'అమృతబిందు' సంయుక్త ప్రాయోజకులుగా వ్యవహరించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిల్చినవారికి వరుసగా రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేలు చొప్పున నగదు బహుమతితో పాటు జ్ఞాపికలను ముఖ్య అతిథులు ప్రదానం చేశారు. పలువురికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు.

- 'ఆంధ్రజ్యోతి- ఏబీఎన్' ఆధ్వర్యంలో కోలాహలంగా ముగ్గుల పోటీలు
- వరంగల్ రూరల్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో నిర్వహణ
- ముఖ్య అతిథులుగా హాజరై, ప్రారంభించిన ప్రముఖులు
- విజేతలకు బహుమతుల ప్రదానం

వరంగల్ రూరల్

సంప్రదాయాలను ప్రతిబింబించేలా..

నర్సంపేట/నర్సంపేట టౌన్, జనవరి 06 : సంప్రదాయాలకు ముగ్గులు ప్రతిబింబాలని నర్సంపేట ఏసీపీ సునీతమోహన్ అన్నారు. శనివారం వరంగల్ రూరల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని కాకతీయ గ్రాడ్యుయేట్ జూనియర్ కళాశాల మైదానంలో 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీని ఆమె ముఖ్య అతిథిగా హాజరై, ముగ్గువేసి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' ఆధ్వర్యంలో ఏటా ముత్యాల ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. పంట ఇంటికి చేరిన సందర్భంగా ఆనందోత్సాహాలతో జరుపుకునే విశిష్ట వేడుక సంక్రాంతి అన్నారు. కాగా, పోటీల్లో మొత్తం 122 మంది పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా డాక్టర్ ఉషారాణి, గోగుల సృజనరెడ్డి, కాచిరాజు నాగమణి వ్యవహరించారు. ప్రథమ బహుమతిని నర్సంపేటకు చెందిన మాళ్ల రజిని, ద్వితీయ బహుమతిని కొణతం సౌమ్య, తృతీయ బహుమతిని నెక్కొండకు చెందిన మార్త లావణ్య గెలుపొందారు. నర్సంపేటవాసి దాసరి మల్లేశ్వరి, దుగ్గొండివాసి పర్కాల జ్యోతిలకు కన్సోలేషన్ బహుమతులను అందించారు. పాల్గొన్నవారందరికీ ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఆంధ్రజ్యోతి వరంగల్ రూరల్ జిల్లా ప్రతినిధి కక్కెర్ల అనిల్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏబీఎన్ రూరల్ జిల్లా స్టాఫర్ రమేష్, సీడీపీవో పద్మ, నర్సంపేట నగర పంచాయతీ చైర్మన్ వెంకట్‌నారాయణగౌడ్, కౌన్సిలర్లు నాయిని నర్సయ్య, మండల శ్రీనివాస్,పెండెం వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, బారతి రమేష్, కాకతీయ గ్రాడ్యుయేట్ కళాశాల డైరెక్టర్లు గోగుల ప్రభాకర్‌రెడ్డి, సృజనరెడ్డి, సిద్ధార్థ విద్యాసంస్థల అధిపతి కందిగోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మాధవరెడ్డి, ఏవో వీరారెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, శాలివాహన సంఘం అధ్యక్షుడు పైడయ్య, వనప్రేమి అవార్డుగ్రహీత రామస్వామి, మహిళా సంఘం నాయకురాలు ఎస్‌కె.ఖాజాబీ, ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ సిబ్బంది పాల్గొన్నారు.



నర్సంపేటలోని కాకతీయ గ్రాడ్యుయేట్ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న నర్సంపేట ఏసీపీ సునితమోహన్

చెప్పలేనంత ఆనందంగా ఉంది





ముత్యాల ముగ్గుల పోటీల్లో నాకు ప్రథమ బహుమతి వస్తుందని అస్సలు అనుకోలేదు. ఇంతమంది పాల్గొన్న పోటీల్లో బహుమతి రావడంతో చెప్పలేనంత ఆనందంగా ఉంది. గతంలో కొన్ని చోట్ల జరిగిన ముగ్గుల పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించుకున్నాను. కానీ, ఇంత పెద్దసంఖ్యలో ఎక్కడా పాల్గొనలేదు.

- యాళ్ల రజిని, ప్రథమ బహుమతి విజేత

ప్రథమ బహుమతి సాధించిన యాళ్ల రజిని ముగ్గు



ద్వితీయ బహుమతిని సాధించిన కొణతం సౌమ్య ముగ్గు

ప్రతిభను గుర్తించారు..



ఆంధ్రజ్యోతి ఏబీఎన్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీల్లో ద్వితీయ బహుమతి రావడం ఆనందంగా ఉంది. మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ముగ్గుల పోటీలను నిర్వహించడం ప్రశంసనీయం. ఇక్కడవేసిన అన్ని ముగ్గులు చాలా బాగున్నాయి.

- కొణతం సౌమ్య, ద్వితీయ బహుమతి విజేత, నర్సంపేట



తృతీయ బహుమతిని సాధించుకున్న లావణ్య ముగ్గు

పండుగను తలపించేలా పోటీలు..



కొత్త సంవత్సరంలో ప్రప్రథమంగా వచ్చే సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలు పండుగను తలపించాయి. ఔత్సాహిక మహిళలు, యువతులు కొత్త డిజైన్లతో ముగ్గులు వేశారు. పోటీల్లో నాకు తృతీయ బహుమతి రావడం ఆనందకరం.

-మార్త లావణ్య, తృతీయ బహుమతి విజేత, నెక్కొండ

జనగామ

సంక్రాంతి ముందే వచ్చిందనిపించేలా..

జనగామ, ఆంధ్రజ్యోతి

సంక్రాంతి అనగానే గుర్తుకొచ్చేవి ముగ్గులేనని.. ముందస్తుగా పండుగకు సన్నద్ధం చేసేలా ఆంధ్రజ్యోతి ఏబీఎన్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని జనగామ జిల్లా సంక్షేమాధికారి పద్మజారమణ అన్నారు. జిల్లా కేంద్రంలోని గౌతమ్ మోడల్ స్కూల్ ప్రాంగణంలో పద్మజారమణ స్వయంగా ముగ్గులు వేయగా ఏసీపీ వి.బాపురెడ్డి పోటీలు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమ ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా సంక్షేమాధికారి పద్మజారమణ, మునిసిపల్ చైర్‌పర్సన్ జి.ప్రేమలతారెడ్డి, మార్కెట్ చైర్‌పర్సన్ బండ పద్మ మాట్లాడుతూ తెలుగు సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడు జనగామ శంకర్ పాటలతో అలరించారు. న్యాయనిర్ణేతలుగా అంబటి పద్మ, కుసూరి అపర్ణ, ముస్కుల రనీత, వ్యాఖ్యాతగా జె.దివ్యాశంకర్ వ్యవహరించారు. పోటీల ప్రారంభానికి ముందు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఫోన్ ద్వారా పోటీల్లో పాల్గొన్నవారికి శుభాకాంక్షలు తెలిపారు. సీఐ ముసికె శ్రీనివాస్, మునిసిపల్ కౌన్సిలర్ దేవరాయ ఎల్లయ్య, టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బండ యాదగిరిరెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెద్ది వెంకటనారాయణగౌడ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకుడు నాగరాజు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు లింగయ్య, సీఐటీయు జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, బీసీ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, టీఆర్ఎస్ నాయకులు రమేశ్వరాచారి, లెనిన్, రాజు, ప్రణీత్‌రెడ్డి, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.



జనగామలోని గౌతమ్ మోడల్ స్కూల్ ప్రాంగణంలో ముగ్గుల పోటీలు ప్రారంభించి మాట్లాడుతున్న జిల్లా సంక్షేమాధికారి పద్మజారమణ

విజేతలు వీరే..

జనగామ కల్చరల్, జనవరి 6: ముగ్గుల పోటీలలో 63 మంది మహిళలు పాల్గొనగా ప్రథమ బహుమతిని జనగామలోని గిర్నిగడ్డకు చెందిన పెద్ది కుసుమ గెలుచుకున్నారు. ద్వితీయ బహుమతిని జిల్లా కేంద్రానికి చెందిన ఇ.రాధిక గెలుచుకున్నారు. తృతీయ బహుమతిని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని చిలుపూరువాసి ఎస్.ప్రేమలత గెలుచుకున్నారు. కన్సోలేషన్ బహుమతులను జనగామ పట్టణానికి చెందిన ఎ.అనిత, ఎ.ఝాన్సీ, వి.శ్రీలతారెడ్డి, వై.అరుణ, సౌమ్య గెలుచుకున్నారు. విజేతలకు నగదు బహుమతులను మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బండ పద్మ, కౌన్సిలర్ దేవరాయ ఎల్లయ్య ప్రదానం చేశారు. ఐదుగురు కన్సోలేషన్ బహుమతుల విజేతలకు జ్ఞాపిక, చీర అందజేశారు. పోటీల్లో పాల్గొన్నవారందరికీ చీరలను అందించారు.





ప్రథమ బహుమతిని గెలుచుకున్న పెద్ది కుసుమ ముగ్గు

రాష్ట్రస్థాయి బహుమతి సాధిస్తా

ఏటా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న ఆంధ్రజ్యోతికి అభినందనలు. నేను గత ఐదేళ్లుగా ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీల్లో పాల్గొంటున్నాను. ఏటా ఏదో ఒక బహుమతి పొందుతున్నా. ఈ సారి ప్రథమ బహుమతి రావడం ఆనందంగా ఉంది.

- పెద్ది కుసుమ, జనగామ, ప్రథమ బహుమతి విజేత





ద్వితీయ బహుమతిని గెలుచుకున్న ఇ.రాధిక ముగ్గు

ఆంధ్రజ్యోతికి అభినందనలు

ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న ఆంధ్రజ్యోతికి అభినందనలు. నాలుగు సంవత్సరాలుగా ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీలో పాల్గొంటున్నా. సంప్రదాయాల పరిరక్షణకు ఆంధ్రజ్యోతి చూపుతున్న చొరవ ప్రశంసనీయం.

- ఇ.రాధిక, జనగామ, ద్వితీయ బహుమతి విజేత





తృతీయ బహుమతిని గెలుచుకున్న ఎస్.ప్రేమలత ముగ్గు

మానసిక స్థైర్యం పెరిగింది

మరచిపోలేని అనుభూతిని అందించిన ఆంధ్రజ్యోతికి అభినందనలు. విభిన్న వర్గాలకు చెందిన అనేక మంది మహిళలు పాల్గొన్న ఈ ముగ్గుల పోటీలో తృతీయ బహుమతి లభించడం ఆనందంగా ఉంది. ఈ పోటీల్లో పాల్గొనడంతో నా మానసిక స్థైర్యం పెరిగింది.

- ఎస్.ప్రేమలత, చిలుపూరు, తృతీయ బహుమతి విజేత

విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

ఎస్‌జిటి సోషల్ మెథడ్స్

నమూనా ప్రశ్నలు

1. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులు, సాధనాలు, విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ అది విద్యార్థుల్లో ఎలా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడతాయో సూచించే పథకమే పాఠ్యపథకం...అని నిర్వచించింది?

1) ఎల్.బి.స్టాండ్ 2) బోసింగ్
3) బైనింగ్ అండ్ బైనింగ్ 4) స్టీవెన్‌సన్

సమాధానం: 2

వివరణ: ఒక పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దాన్ని పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకమని అంటారు. ఇది ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాల్సిన విధానాన్ని తెలిపే ప్రక్రియ. ఇది ఉపాధ్యాయుని కార్యక్రమాలు, పాఠ్యాంశంపై ఉన్న అవగాహన తదితర అంశాలను తెలియజేస్తుంది. ఆవశ్యకత, లక్షణాలు తదితరాల ఆధారంగా పీరియడ్ పథకం లేదా పాఠ్యపథకానికి విద్యారంగ నిపుణులు వివిధ రకాలుగా నిర్వచించారు.

2. 'భారతదేశం-నదీ వ్యవస్థ'కు సంబంధించి బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు... విద్యార్థులతో భారతదేశ మ్యాప్‌లో నదులను గుర్తించడాన్ని అభ్యసింపజేస్తున్నాడు. ఇది పీరియడ్ ప్రణాళికలోని ఎన్నో బోధన సోపానం?

1) 1 2) 2 3) 3 4) 4

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్ర బోధనకు సంబంధించి పీరియడ్ ప్రణాళికలో నాలుగు బోధన సోపానాలున్నాయి. అవి...1.ఉపోద్ఘాతం(పలకరింపు, మైండ్ మ్యాపింగ్/పునశ్చరణ ప్రశ్నలు;పాఠ్యాంశ ప్రకటన); 2.పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు, భావనలను గుర్తించడం(గుర్తించడం, అవగాహన కలిగించడం, భావనల అవగాహన-చర్చ); 3.భావనల అవగాహన-చర్చ(మాట్లాడించడం, ప్రశ్నించడం, భావనలపై అవగాహన ప్రశ్నలు); 4.నైపుణ్యాల అభ్యసన(సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలు). దీనివల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలపై సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం తదితర లక్షణాలు పెంపొందుతాయి.

3. మానవులను సామాజిక సమూహాలుగా ఐక్యపరిచే పవిత్ర విశ్వాసాలు, ఆచారాల వ్యవస్థే మతం...అని అన్నది?

1) డర్క్‌హోమ్ 2) జోసెఫ్ డి.నోవక్
3) పటేల్ కమిటీ 4) జాన్‌డ్యూయీ

సమాధానం: 1

వివరణ: శారీరక లక్షణాలు, తెలివితేటలు, వారసత్వ ప్రభావాలు తదితర అంశాలను భౌతికాంశాలుగా; మతం, కులం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిస్థితులు, సామాజిక వర్గాలు తదితర అంశాలను సాంఘిక అంశాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం సమాజ వికాసంలో సాంఘికాంశాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పాఠ్యప్రణాళిక, విద్యా లక్ష్యాలు, బోధన పద్ధతులు తదితరాలను సాంఘికాంశాలు శాసిస్తున్నాయి. ప్రస్తుతం సాంఘికశాస్త్ర అవగాహనకు వివిధ అంశాలు తోడ్పడుతున్నాయి. అవి...మతం, కులం, సామాజిక వర్గం, విజ్ఞానశాస్త్రం, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు. వీటిలో మతానికి డర్క్‌హోమ్ ఆలోచనాత్మక నిర్వచనం ఇచ్చాడు.

4. 'పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు' అని చెప్పినవారు?

1) జాన్ వి.హైఖేలిన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాన్‌రస్కిన్ 4) జేమ్స్ హెమ్మింగ్స్

సమాధానం: 3

వివరణ: సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి సముపార్జించుకున్న విజ్ఞానం, విశ్వాసం, కళ, నీతి సూత్రాలు, న్యాయం, ఆచారాలు, ఇతర సామర్థ్యాలు, అలవాట్లను మొత్తంగా కలిపి సంస్కృతిగా చెప్పొచ్చు. సాంఘికశాస్త్ర అవగాహనలో వివిధ సాంస్కృతిక అంశాలు, పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు అని ప్రముఖ బ్రిటిష్ సామాజికవేత్త జాన్ రస్కిన్(1819-1900) పేర్కొన్నాడు.

5. సామూహిక కృత్యమైన 'క్విజ్' ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పెంపొందించే అంశాలు?

1) విషయ పరిపుష్టి 2) పఠనాసక్తి
3) నైపుణ్యాభివృద్ధి 4) పైవన్నీ

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్రాలకు సమాజమే ఒక ప్రయోగశాల కాబట్టి పిల్లలు సమాజంలోని కుటుంబం, సామాజిక సంస్థలు, పాఠశాల ఉపాధ్యాయుడు, సమ వయస్కు బృందాలు, సహ విద్యార్థులు తదితరాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అయితే ఆ విధంగా నేర్చుకునేందుకు ఉపాధ్యాయుడు అనువైన వాతావరణాన్ని ఏర్పరచాలి. క్విజ్; ఆల్బమ్/స్క్రాప్‌బుక్ తయారీ; స్టాంపులు, నాణేల సేకరణ; సాంఘికశాస్త్ర మేళాల నిర్వహణ; సామాజిక సేవా కార్యక్రమాలు; సాంఘికశాస్త్ర క్లబ్బులు తదితరాలను నిర్వహించాలి. ఈ కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు బోధకుడి పాత్ర నుంచి సహకారి, సహ అభ్యాసకుడి పాత్రను పోషించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాల్లో క్విజ్ కీలకమైనది. దీనివల్ల విద్యార్థుల్లో విషయ పరిపుష్టి, పఠనాసక్తి, నైపుణ్యాభివృద్ధితో పాటు బృందాల మధ్య పోటీతత్వం పెంపొందించవచ్చు. విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికితీయొచ్చు. అదే విధంగా అభ్యసనలో యాంత్రికతను దూరం చేయొచ్చు.

6. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ప్రచురితమైన ఓ చిత్రాన్ని విద్యార్థులకు చూపిస్తూ...దానిపై ప్రశ్నలు అడిగాడు. విషయాధారిత ఉపగమంలో ఈ ప్రశ్నలు ఏ రకానికి సంబంధించినవి?

1) అనుమతి ప్రశ్నలు 2) వ్యాఖ్యాన ప్రశ్నలు
3) బదిలీ ప్రశ్నలు 4) పరికల్పన గురించి ప్రశ్నలు

సమాధానం: 1

వివరణ: విచారణాధారిత ఉపగమంలో ఉపాధ్యాయుడు కేవలం సౌకర్యకర్తగా ఉంటూ, విద్యార్థిలో రేకెత్తిన భావ సంచయనాన్ని, క్రమబద్ధ క్షేత్ర నియమాలతో అనుసంధానం తదితరాల ద్వారా సక్రమ అభ్యసన జరిగేందుకు కృషిచేస్తాడు. ప్రశ్నలు సొంత పరిశోధనకు గుండెకాయలాంటివి. ప్రశ్నలు సంప్రదాయ తరగతిలో ఒక భాగం. ప్రశ్నాపద్ధతులు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగకరంగా ఉండాలి. విషయాధారిత ఉపగమంలో నాలుగు రకాల ప్రశ్నలను పేర్కొన్నారు. అవి... 1. అనుమతి ప్రశ్నలు; 2. వ్యాఖ్యాన ప్రశ్నలు; 3. బదిలీ ప్రశ్నలు; 4. పరికల్పన గురించి ప్రశ్నలు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా అనుమతి ప్రశ్నలుంటాయి. ఈ రకం ప్రశ్నల ద్వారా విద్యార్థులు తక్షణమే జ్ఞానార్జన చేస్తారు.

7. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై ఆధారపడిన సాంఘిక జట్టుపనిలోని విధానం?

1) నివారణ పద్ధతి(Remidial Model)
2. అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి(Reciprocal or Mediatory Model)
3. అభివృద్ధి పద్ధతి(Development Model)
4. సాంఘిక లక్ష్య పద్ధతి(Social Goal Model)

సమాధానం: 3

వివరణ: వ్యక్తి సొంతంగా నిర్వహించిన సామాజిక పనికంటే సామూహికంగా లేదా జట్టుగా చేసిన పని ఫలితం ఎక్కువగా ఉంటుంది. జట్టుపని వల్ల నైపుణ్యాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. సాంఘిక జట్టుపనిలో నాలుగు విధానాలున్నాయి. అవి.. 1) నివారణ పద్ధతి 2) అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి 3) అభివృద్ధి పద్ధతి 4) సాంఘిక లక్ష్య పద్ధతి. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై అభివృద్ధి పద్ధతి ఆధారపడి ఉంటుంది. ఇది బృంద వైశిష్ట్యాలు, సంఘర్షణ సూత్రంపై నిర్దిష్టత కలిగి ఉంటుంది. బృందాలు పూర్తి స్వేచ్ఛ కలిగి, ఏకచ్ఛత్రాధిపత్యం కలిగి ఉంటాయి. బృందాల్లోనివారు ఆయా సంఘాల్లోని భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారు. లక్ష్యాల సాధనకు అభివృద్ధి పథంలో పయనిస్తారు.

8. భారతదేశ జీవ నదులు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు ఓ వీడియో ఆధారంగా బోధిస్తున్నాడు. ఇది సాంఘిక శాస్త్ర బోధనావనరుల్లో ఏ రకమైన వనరు?

1) భౌతిక వనరు 2) లిఖిత/అలిఖిత వనరు
3) ద్వితీయ వనరు 4) ఏదీకాదు

సమాధానం: 2

వివరణ: సాంఘికశాస్త్ర బోధన వనరులను ప్రధానంగా రెండు రకాలు విభజించొచ్చు. అవి... 1. ప్రాథమిక వనరులు(Primary Sources), 2. ద్వితీయ వనరులు(Secondary Sources). ప్రాథమిక వనరుల్లో భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఉంటాయి. కట్టడాలు, దేవాలయాలు, మ్యూజియాలు, కళాకృతులు, పాత్రలు తదితరాలు భౌతిక వనరుల కిందకు వస్తాయి. డైరీలు, ఉపన్యాసాలు, మౌఖిక చరిత్రలు, ఆడియో, వీడియో రికార్డింగ్, జనాభా రికార్డులు, చాయాచిత్రాలు, పోస్టరులు తదితరాలను లిఖిత/అలిఖిత వనరులుగా చెప్పొచ్చు.

9. భారతదేశాన్ని సందర్శించిన మొదటి విదేశీ యాత్రికుడు మెగస్తనీస్ కాగా, మనదేశాన్ని సందర్శించిన తొలి చైనా యాత్రికుడు ఎవరు?

1) ఫాహియాన్ 2) హుయాత్సాంగ్
3) అల్‌బరూని 4) మార్కోపోలో

సమాధానం: 1

వివరణ: బౌద్ధమత గ్రంథాల్లో నిక్షిప్తమైయున్న భారతీయ సంప్రదాయాల గురించి తెలుసుకునేందుకు, వాస్తవ నిరూపణల కోసం ఫాహియాన్ క్రీ.శ.399లో గుప్తుల కాలంలో దేశంలో పర్యటించాడు. భారత్‌లోని తన అనుభవాలను, భారతీయ తత్వశాస్త్ర గొప్పతనాన్ని తన 'ప్రయాణ దర్శిని'లో రాశాడు. రెండో చంద్రగుప్త మౌర్యుని కాలంలో న్యాయం, ప్రజలపై రాజుల బాధ్యతలు తదితర అంశాలను క్షుణ్ణంగా వివరించాడు. ఫాహియాన్ 'ప్రయాణ దర్శిని'ని బౌద్ధమత ఇతిహాసంగా కూడా చెప్పొచ్చు.

10. రాష్ట్రంలో 2012-17 మధ్యకాలంలో పప్పుధాన్యాల ఉత్పత్తి గురించి బోధించేందుకు ఉపాధ్యాయుడికి అనువుగా ఉండే గ్రాఫ్‌లు?

1) లైన్ గ్రాఫ్‌లు 2) బార్ గ్రాఫ్‌లు
3) సర్కిల్ గ్రాఫ్‌లు 4) చిత్రాల గ్రాఫ్‌లు

సమాధానం: 2

వివరణ: గణాంక పట్టికల వివరాలను విద్యార్థులకు వివరించడానికి గీతలు లేదా చుక్కల ద్వారా చూపే రేఖాచిత్రాలను గ్రాపులంటారు. గ్రాపుల్లో లైన్ గ్రాఫ్‌లు, బార్ గ్రాఫ్‌లు, సర్కిల్ గ్రాఫ్‌లు, చిత్రాల గ్రాఫ్‌లు, ప్లానల్ గ్రాఫ్‌లు ఉంటాయి. నిలువుగా లేదా అడ్డంగా పొడవైన స్తంభంలాంటి గీతల ద్వారా ఒక అంశంలో క్రమానుగత అభివృద్ధి లేదా మార్పులను బార్‌గ్రాఫ్‌ల ద్వారా చూపించవచ్చు.

11. విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

1) రోజర్ శాంక్, అతని శిష్యబృందం
2) జాన్‌డ్యూయీ, అగస్టన్
3) యశ్‌పాల్ కమిటీ
4) సెకండరీ విద్యా కమిషన్

సమాధానం: 1

వివరణ: గత సమస్యల సాధన అనుభవం ద్వారా కొత్త సమస్యలను సాధించడం విషయాధారిత వాదం. ఇది కేవలం కంప్యూటర్ ఆధారిత సమస్యల సాధనకే కాకుండా, నిత్యజీవితంలో మనిషికి ఎదురయ్యే అన్ని రకాల సాధనకు ఉపయోగపడుతుంది. వ్యక్తిగతంగా గతంలో పొందిన అనుభవాల ఆధారంగా విషయాధారిత వాదం కొత్త సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ వాదాన్ని 1980లో రోజర్‌శాంక్, ఆయన శిష్యబృందం ప్రతిపాదించారు.

- అశోకరాణి వడ్లమూరి, ప్రభుత్వ ఉపాధ్యాయిని.

అలోవేరా డ్రింక్

స్వయం ఉపాధి



సామాజిక, ఆర్థిక అభివృద్ధితో ప్రజల అలవాట్లు, ప్రాధాన్యాలు మారడం సహజం. ఆరోగ్యంపై శ్రద్ధ ఫలితంగా శుచికరమైన ఆహారం, పానీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందువల్లనే మనందరం కలబందగా పిలిచే 'అలోవేరా' ఆరోగ్య, సౌందర్య పరిరక్షణ, ఇతర ఉత్పత్తులకు డిమాండ్ క్రమేణా పెరుగుతోంది. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటే అవసరమైతే అధిక ధరలు చెల్లించి అయినా ఉపయోగించడానికి నేటి వినియోగదారులు వెనుకాడటం లేదు.

కలబంద ప్రయోజనాలు

శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది, రోగనిరోధకశక్తిని వృద్ధి పరుస్తుంది. ఆల్కనైజింగ్ ప్రభావం వల్ల జీర్ణవ్యవస్థ వృద్ధి చెందుతుంది. అజీర్తి సమస్యను నివారిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వడదెబ్బ, కాలిన గాయాలు పొడిచర్మం వల్ల సమస్యలను నివారిస్తుంది. నోటి సంబంధ వ్యాధులను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. పోషక విలువలను పెంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. శరీర వృద్ధికి తోడ్పడుతుంది. అవసరమైన విటమిన్లను శరీరానికి అందిస్తుంది. క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. కాలేయాన్ని సమర్థంగా పనిచేయిస్తుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో అలోవేరా డ్రింక్‌ను ప్రతిరోజూ తీసుకుని ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చు.

రెడీ టు డ్రింక్ / సర్వ్ జ్యూస్

సింథటిక్ శీతల పానీయాల్లో అధికశాతం పెస్టిసైడ్స్ ఉంటున్నాయని, అవి ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని అనేక స్వచ్ఛంద సేవా సంస్థలు ఆధారాలతో సహా నిరూపిస్తున్నాయి. దాంతో ప్రజల్లోనూ వాటిపై వ్యతిరేకత వస్తున్నది. అందువల్ల నాణ్యమైన ముడి పదార్థాలతో రుచికరమైన రెడీ టు డ్రింక్ / సర్వ్ కలబంద పానీయం మంచి ప్రత్యామ్నాయ శీతల పానీయం అవుతోంది.

తయారీ విధానం

నాణ్యమైన అలోవేరా జ్యూస్‌ను సేకరించాలి. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అనుసరించి దానిని రెడీ టు సర్వ్ అలోవేరా జ్యూస్‌గా తయారు చేయవచ్చు. ప్యూర్ కలబంద జ్యూస్‌తోపాటు మామిడి, స్ట్రాబెర్రీ, లిచీ, దానిమ్మ, ఇతర పండ్ల ఫ్లేవర్స్‌ను కూడా చేర్చవచ్చు. సహజ ఆహార రంగులు, ప్రిజర్వేటివ్స్‌లతో రుచికరమైన, ఆరోగ్యకరమైన అలోవేరా జ్యూస్ తయారుచేయవచ్చు. ఒకసారి తాగడానికి వీలుగా 250 మి.లీ. పరిమాణంలో బాటిలింగ్ చేయడంతోపాటు, ఇంట్లో ఫ్రిజ్‌లో ఉంచుకొని తాగడానికి వీలుగా ఒక లీటరు బాటిల్స్ కూడా ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపవచ్చు.

అవసరమైన యంత్రపరికరాలు

సుగర్ సిరప్ తయారీ యంత్రం, మిక్సింగ్ ట్యాంక్, పాశ్చరైజర్, బాటిలింగ్ యంత్రం, వర్కింగ్ టేబుల్స్, ఎస్ఎస్ పాత్రలు మొదలైనవి.

ముడి పదార్థాలు

ఫుడ్ గ్రేడ్, ఆర్గానిక్ అలోవేరా జ్యూస్ (ఫైబర్ లేకుండా, పల్స్‌ఫైబర్ కూడిన), నేచురల్ ఫ్రూట్ ఫ్లేవర్స్, కలర్స్, ప్రిజర్వేటివ్స్, బాటిల్స్, లేబుల్స్, కార్టూన్ బాక్సులు మొదలైనవి.

మార్కెట్ అవకాశాలు

నాణ్యమైన పద్ధతిలో తయారుచేసిన కలబంద జ్యూస్‌కు వినియోగదారుల ఆదరణ ఉంటుంది. పాన్‌షాపులు, కిరణా, సూపర్ మార్కెట్స్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అవసరం. ఆన్‌లైన్ విధానంలో కూడా మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. నాణ్యమైన నూతన ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమ పై ఆసక్తి ఉన్న యువతకు రెడీ టు డ్రింక్ / సర్వ్ అలోవేరా జ్యూస్ పరిశ్రమ మంచి స్వయంఉపాధి అవుతుంది.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

పరిశ్రమ వ్యయం

ఉత్పత్తి సామర్థ్యం: వెయ్యి లీటర్లు / రోజుకు
పరిశ్రమ వ్యయం: రూ.35 లక్షలు

SSC CGL TIER-II *MODEL PAPER*

(నిన్నటి స్టడీ తరువాయి)

ENGLISH LANGUAGE AND COMPREHENSION

Directions (41-60): A sentence has been given in Active/Passive Voice. Out of the four alternatives suggested below, select the one which best expresses the same sentence in Passive/Active Voice.

41. India is evolving a new plan to control her population.
(A) A new plan is evolved by India to control her population.
(B) A new plan has been evolved by India to control her population.
(C) A new plan was being evolved to control her population by India.
(D) A new plan is being evolved by India to control her population.

42. We found the lock broken last night.
(A) The lock was found by us breaking last night.
(B) The lock was found broken last night.
(C) The lock was broken by us last night.
(D) The broken lock we found last night.

43. They should shoot the traitor dead.
(A) The traitor should be shot at by them.
(B) The traitor should be shot them.
(C) The traitor should be shot dead .
(D) The traitor is shot by them.

44. Who inaugurated the fair?
(A) The fair was inaugurated by whom?
(B) The fair is inaugurated by who ?
(C) By whom was the fair inaugurated?
(D) By who was the fair inaugurated?

45. When he left school, the textbooks were put aside by him and were never reopened.
(A) After he left school, he put aside his textbooks and they were never reopened
(B) He put aside his textbooks when he left school and never reopened them.
(C) He put aside his textbooks when he left school and were never reopened by him.
(D) He put aside his textbooks as he left school and never reopened.

46. A selfish person foists all his problems on unfortunate friend.
(A) All the problems are foisted by a person on his unfortunate friend.
(B) Foisted on his unfortunate friend the problems of a selfish person.
(C) All his problems are foisted unfortunate friend by a selfish.
(D) All the problems are foisted unfortunate friend by a selfish.

47. End the war now!
(A) Now must the war be ended.
(B) The war must be ended now.
(C) You must end the war now.
(D) Must the war be ended now.

48. I was constantly being asked for money.
(A) I was constantly asking for money.
(B) They constantly asked for money.
(C) I constantly asked them for money.
(D) They were constantly asking for money.

49. How much a month are you paid?
(A) How much a month do you pay.
(B) In a month how much do you pay.
(C) How much a month do they pay you.
(D) How much a month do you pay them.

50. Someone saw him stealing.
(A) He was seen stealing by someone.
(B) He was seen stealing.
(C) He was seen by one when he is stealing.
(D) He is seen by someone stealing

51. This unexpected news made me numb.
(A) I was made numb by the unexpected news.
(B) I am made numb by the unexpected news.
(C) I have made numb by the unexpected news.
(D) I had been made numb by the unexpected news.

52. The students are rehearsing the play.
(A) The play is being rehearsed by the students.
(B) The play was being rehearsed by the students.
(C) The play is rehearsed by the students.
(D)The play is been rehearsed by the students.

53. The agent had disclosed the secret before it was evening.
(A) The secret was disclosed by the agent before it was evening.
(B) The secret had disclosed by the agent before it had been evening.
(C) The secret had been disclosed by the agent before it was evening.
(D) The secret was disclosed by the agent before it had been evening.

54. Surely the lost child must have been found by now.
(A) Surely must have found the lost child by now.
(B) Surely some one must have found the lost child by now.
(C) Surely now must have found the lost child.
(D) Now must have found the lost child surely.

55. Why did he deprive you of the membership?
(A) Why you were deprived of the membership
(B) Why were you deprived of his membership by him
(C) Why was he deprived of his membership
(D)Why were you deprived of the membership by him.

56. The news has been brought to us by him.
(A) He brought us the news.
(B) He has brought us the news.
(C) He was brought the news to us.
(D) We brought the news to him.

57. The people couldn't move me to the hospital and the doctor operated on me at home.
(A) I couldn't be moved to the hospital and was operated on at home.
(B) I couldn't be moved to the hospital and I had to be operated on at home.
(C) I couldn't be moved to the hospital and I was operated on at home by the doctor.
(D) I couldn't be moved to the hospital by the people and operated on at home.

58. Not a word was spoken by the criminal in self-defence.
(A) The criminal spoke not a word in self-defence
(B) The criminal in self-defence spoke no word.
(C)The criminal did not speak a word in selfdefence.
(D)The criminal spoke in self-defence not a word.

59. They have made a film based on this novel.
(A) A film was based on this novel and made.
(B) A film have been made based on this novel. (C) A film, based on this novel, has been made.
(D) A film has been based and made on this novel.

60. They must keep their word.
(A) Word must kept.
(B) Word must be kept.
(C) Word must keep.
(D) Word must be kept by one.

Directions (61-85): It the following passage, some of the words have been left out. First read the passage over and try to understand what it

Cloze test 1

India and 25 other countries agreed to the Copenhagen Accord even as other developing countries accepted it as an irreversible decision later. The Accord came out of....(61).... bargaining lasting almost 20 hours among....(62)... .of governments of some of then most....(63)... countries of the world. At....(64)....of the day on Saturday, India....(65)....to have given ground on some....(66)....but blocked intrusion on other red lines. It had become....(67)....within the first week of the ....(68)....that the best even the four emerging and. . . . (69) . . . . economies of the developing world were going to do was to defend the....(70)...economic resource sharing regimes.

61. (A) difficult (B) hard
(C) easy (D) early

62. (A) rulers (B) kings
(C) heads (D) chiefs

63. (A) influential (B) corrupted
(C) useless (D) beautiful

64. (A) middle (B) evening
(C) night (D) end

65. (A) proved (B) appeared
(C) viewed (D) cleared

66. (A) materials (B) thoughts
(C) issues (D) discussions

67. (A) evident (B) ambiguous
(C) vague (D) indecisive

68. (A) accord (B) talks
(C) issues (D) thoughts

69. (A) economic (B) political
(C) powerful (D) praiseworthy

70. (A) expected (B) existing
(C) resultant (D) consequential

Cloze test 2

The inevitable effect of mechanical production is uniformity, and although uniformity may lead to monotony, it need not lack beauty. In fact, modern improvement in popular....(71)....is mainly the result of better design ....(72).... standardised, goods; and the average ....(73)....is buying better designed goods, because those goods are....(74)...., because the problem of taste has been . .. .(75). .. .for him. Good taste is not always....(76)....and most people manage to get,...(77)....without it. It is fortunate, therefore, that so many of the....(78)....of life are now chosen for us by....(79).... Even among luxuries, the margin for....(80)....taste is constantly being reduced.

71. (A) craft (B) technology
(C) ideas (D) taste

72. (A) on (B) of
(C) in (D) for

73. (A) shopper (B) client
(C) man (D) businessmen

74. (A) gaudy (B) accessible
(C) reliable (D) durable

75. (A) tackled (B) simplified
(C) resolved (D) solved

76. (A) genuine (B) laboured
(C) impulsive (D) inborn

77. (A) ahead (B) along
(C) through (D) around

78. (A) amenities (B) comforts
(C) luxuries (D) necessities

79 (A) connoisseurs (B) artists
(C) experts (D) scientists

80. (A) local (B) particular
(C) impersonal (D) personal

Cloze test 3

One of the major causes of the fai lure of...(81)....countries on the economic front istheir....(82)....to evolve a judicious mixture of....(83)....substitution and export promotion. Today, Bambia ....(84)....on imports after its independence 20 years ....(85)....

81. (A) advanced (B) advancing
(C) developed (D) developing

82. (A) handicap (B) disadvantage
(C) inability (D) incapacity

83. (A) import (B) export
(C)scientific (D) invention

84. (A) banked (B) traded
(C) carried (D) expected

85. (A) since (B) ago
(C) earlier (D) back

KEY						
		53. C	60. B	67. A	74. C	81. D
41. D	47. B	54. B	61. A	68. B	75. A	82. C
42. B	48. D	55. D	62. C	69. C	76. D	83. A
43. C	49. C	56. B	63. A	70. B	77. B	84. C
44. C	50. A	57. C	64. D	71. B	78. C	85. B
45. B	51. A	58. A	65. B	72. B	79. C	
46. A	52. A	59. C	66. C	73. A	80. D	

పై ప్రశ్నపత్రాన్ని 'నంద్యాల అకాడమి' నిపుణుల బృందం రూపొందించింది.

(మిగతా రేపటి స్టడీలో)

అడ్మిషన్స్

జెఎన్‌టియు అనంతపురం

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ(జెఎన్‌టియు) అనంతపురం 2017-18 సంవత్సరానికి పిహెచ్‌డి ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

◆ పిహెచ్‌డి, ఎంఫిల్, ఎంఎస్(రీసెర్చ్)

విభాగాలు: ఇంజనీరింగ్, సైన్సెస్, మేనేజ్‌మెంట్, హ్యూమానిటీస్

అర్హత: సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణత.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా. యుజిసి/సిఎస్ఐఆర్/జెఆర్ఎఫ్/నెట్/స్లెట్/గేట్/జీప్యాట్/ఎంఫిల్ ఉన్నవారికి ప్రవేశ పరీక్ష నుంచి మినహాయింపు ఇస్తారు.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 1

వెబ్‌సైట్: http://jntua.ac.in/

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018

స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650

జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30

స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు. **విభాగాలు:** మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్ప్చర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్.

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్. **చివరి తేదీ:** 2018 జనవరి 31

ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084. **చిరునామా:** Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075

వెబ్‌సైట్: www.ccrtindia.gov.in

తొర్రూరు

తొర్రూరు - పెద్దవంగర - నర్సింహులపేట - చిన్నగూడూరు - మరిపెడ - దంతాలపల్లి

‘చేపలు దొంగలిస్తున్న వారిపై చర్య తీసుకోవాలి’

తొర్రూరు, జనవరి 6: జిల్లాలో మత్స్యకారులు పెంచుకుంటున్న చేపలను దొంగలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహాదేవ్ కోరారు. శనివారం ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి మత్స్యకారుల సమస్యలపై స్పందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చేపల దొంగతనానికి బాధ్యులైన వారిని శిక్షించాలన్నారు. కార్యక్రమంలో అలువాల సోమయ్య, కొత్తూరు రమేష్, బాద వెంకటయ్య, రాము, రామ్మూర్తి, ఐలయ్య, శ్రీనివాస్, నరేందర్, సురేష్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ, జనవరి6: మండలకేంద్రం శివారు మాకుల తండాలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శనివారం శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ పాలకమండలి సభ్యులు బోనగిరి సురేష్, ఎడెల్లి ఉప్పలయ్య, ముదిరెడ్డి జయమ్మ, బయ్య భిక్షంలచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మరిపెడ నుంచి వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు రూ. 5 లక్షలతో తారు రోడ్డు వేయించి మరో రూ. 5 లక్షలతో వీధి లైట్లు ఏర్పాటు చేస్తానన్నారు. కార్యక్రమంలో రామసహాయం రంగారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్, ఆలయ శాశ్వత చైర్మన్ నల్లాన్ శ్రీరామానుజచార్యులు, ఈవో నర్సింహారావు, సర్పంచ్ పానుగోతు రాంలాల్, ఉపసర్పంచ్ గంట్ల రంగారెడ్డి, ఎంపీటీసీలు కేలోతు వస్రాం, బోడ వనజాబాయి, ముదిరెడ్డి బుచ్చిరెడ్డి తదితరులున్నారు.


మాకుల వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రెడ్యా

‘టీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి’

తొర్రూరు, జనవరి 6: టీఆర్ఎస్ బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలని టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పి.సీతారాములు కోరారు. శనివారం మండలంలోని చింతలపల్లిలో ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఎన్. కొమురయ్య, వైస్ ఎంపీపీ ఈనెపల్లి శ్రీనివాస్, టీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి మంగలపల్లి శ్రీనివాస్, సర్పంచ్ జిలుకర నాగభూషణం, నాయకులు కుమార్, రాజకృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, కుర్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.

టీఆర్ఎస్ కార్యకార్తల విస్తృతస్థాయి సమావేశం

పెద్దవంగర, జనవరి 6: మండలంలోని పోచారం గ్రామంలో శనివారం టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య ఆధ్వర్యంలో కార్యకార్తల విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకలు జాటోత్ నెహ్రూనాయక్ మాట్లాడుతూ పెద్దవంగర మండలాన్ని నియోజకవర్గంలో ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు కృషి చేస్తున్నారన్నారు. రైతుల కుటుంబాల్లో అనందం ఉండేలా ప్రభుత్వం అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ జ్యోతి, కేతిరెడ్డి సోమనర్సింరెడ్డి, రైతు సమన్వయ సమితి కోర్డినేటర్ కృష్ణమూర్తి, బాలకృష్ణ, శ్రీను, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి ఫూలే పురస్కారాలు అందజేత


సన్మానం పొందిన ఉపాధ్యాయులతో ఆర్డీవో కృష్ణవేణి

తొర్రూరు, జనవరి 6: పట్టణకేంద్రంలోని కిరాణం మర్చంట్ వెల్ఫేర్ భవనంలో శనివారం ఉపాధ్యాయులకు సావిత్రిబాయిఫూలే పురస్కారాలను టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా తొర్రూరు ఆర్డీవో కృష్ణవేణి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సావిత్రిబాయి తొలితరం మహిళా ఉపాధ్యాయురాలిగా పని చేయడంతో పాటు సంఘ సంస్కర్తగా సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో ముందునిలిచారన్నారు. ఆమె జీవితాన్ని ఉపాధ్యాయులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. తొర్రూరు ఎంపీపీ కర్నె సోమయ్య మాట్లాడుతూ పట్టణకేంద్రంలో సావిత్రిబాయిఫూలే విగ్రహ ఏర్పాటు కోసం రూ. 10116 ఆర్థిక సహాయాన్ని అందిస్తానన్నారు. అనంతరం తొర్రూరు, నర్సింహులపేట, పెద్దవంగర, దంతాలపల్లి మండలాలకు చెందిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో ఎం.బుచ్చయ్య, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు మురళీకృష్ణ, భిక్షపతి, సైదులు, కుమార్, నాగమల్లయ్య, వెంకటేశ్వర్లు, రాజమల్లు, యాకయ్య, రంజిత్, శేఖర్, రాములు పాల్గొన్నారు.

‘టీచర్లకు సర్వీస్ రూల్స్ అమలుచేయాలి’

ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ రూపొందించి అమలు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి సూరం ఉపేందర్‌రెడ్డి కోరారు. శనివారం పట్టణ కేంద్రంలోని టీపీటీఎఫ్ భవనంలో ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ రూపొందించి ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కొలుపుల శ్రీనివాస్, రవీంద్రకుమార్, వినోద్‌రెడ్డి, హేమాద్రి, ప్రభాకర్, పరిపూర్ణచారి, శ్రీనివాస్, యాకన్న, స్వామి, మధుసూదన్ తదితరులున్నారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం

దంతాలపల్లి, జనవరి6: ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన సావిత్రిబాయిఫూలే అవార్డు గ్రహీత సీహెచ్.హైమావతిని శనివారం మండలంలోని బొడ్లాడ పీఎస్ ఉపాధ్యాయ బృందం ఆమెను ఘనంగా సన్మానించింది. ఈసందర్భంగా హెచ్ఎం కుమారస్వామి మాట్లాడుతూ తెలుగు భోధకురాలిగా పని చేస్తూ సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపిక కావడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో వీరయ్య, రామలింగం, రామూర్తి, యాకూబ్‌పాషా, సృజన, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట, జనవరి 6: మండలకేంద్రంలోని హైస్కూల్లో గణిత టీచర్ పి.శ్రీలతను పాఠశాల ఉపాధ్యాయ బృందం శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ టీఎస్‌యూటీఎఫ్ వారి ఆధ్వర్యంలో సావిత్రిబాయిఫూలే డివిజన్‌స్థాయి అవార్డు అందుకోవడం శ్రీలత పనితీరుకు నిదర్శనమన్నారు. సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో రాములు, వీరేందర్, రాజు, యాకయ్య, పద్మావతి, సీఆర్పీలు పాల్గొన్నారు.

‘జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌లో విజేతలుగా నిలవాలి’


జిల్లా జట్టుతో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు రేణుకాదేవి, బృందం

దంతాలపల్లి, జనవరి6: జనవరి 3, 4న మంచిర్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో మహబూబాబాద్ జిల్లా నుంచి దంతాలపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన ఎం. రేణుకాదేవి ఆధ్వర్యంలోని టీం సభ్యులు జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా రేణుకాదేవి శనివారం మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విలేకరులతో మాట్లాడారు. ఈనెల 3, 4న మంచిర్యాలలో జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో 11 మంది పాల్గొంటే అందులో 6గోల్డ్ మెడల్, 6 సిల్వర్, 9రజత పతకాలను గెలుచుకొని ఫిబ్రవరి 10, 11, 12, 13న ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి అథ్లెటిక్స్‌లో పాల్గొంటారన్నారు. జాతీయస్థాయి అథ్లెటిక్స్‌లో విజేతలుగా నిలువడమే ప్రధానధ్యేయంగా విద్యార్థులు కృషి చేస్తున్నారన్నారు. తమ గెలుపుకు సహకరిస్తున్న జిల్లావాసులకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ఎంహెచ్‌పీఎస్ మండల కన్వీనర్ల ఎంపిక

మరిపెడ, జనవరి 6: మహబూబాబాద్‌లోని కంకరబోర్డు ఆవరణలో ఆదివారం ముస్లిం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లాలో 16 మండలాలకు చెందిన కన్వీనర్లు, కో కన్వీనర్ల ఎంపిక ఉంటుందని ఎంహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రహీంపటేల్, యూత్ అధ్యక్షులు అజీమ్, ఉస్మాన్‌లు శనివారం తెలిపారు. ముస్లిం సోదరులందరూ పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

‘బీసీ సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి’


సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షుడు పులేందర్

నర్సింహులపేట, జనవరి 6: బీసీ సంక్షేమం కోసం వెయ్యి కోట్లతో సంక్షేమనిధిని ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమసంఘం డివిజన్ అధ్యక్షుడు కస్తూరి పులేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలు రాజ్యాధికారం కోసం ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో కులాలకు అతీతంగా బీసీలందరూ ఏకమై రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. అనంతరం నర్సింహులపేట సంఘం గ్రామకమిటీ అధ్యక్షుడిగా ఆవుల మహేష్, రేఖ ఉపేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు సుంకరి చంద్రం, బండి రమేష్, ఎరనాగి కృష్ణ, కొండబత్తిని రవి, గౌని విద్యాసాగర్, అనిల్, యాకయ్య, నరేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

‘కంది కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి’

దంతాలపల్లి, జనవరి6: దంతాలపల్లిలో కంది కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రైతులు వెంకన్న, శ్రీనువాస్, మోహన్‌లు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం-వరంగల్‌తో పాటు సూర్యాపేట, నల్లగొండ, మహబూబాబాద్ జిల్లాలోని సరిహద్దు ప్రాంతాలకు సమీపంలో దంతాలపల్లి మండలం ఉందన్నారు. కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయండతో రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని వారు కోరారు.

‘మందకృష్ణను విడుదల చేయాలి’

పెద్దవంగర, జనవరి6: మందకృష్ణ మాదిగను విడుదల చేయాలని శనివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఉపేందర్ ఆధ్వర్యంలో తహసీల్దార్ ముద్దం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల వర్గీకరణ సాధన కోసం అనేక ఉద్యమాలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో చలనం లేదన్నారు. తక్షణం మందకృష్ణ మాదిగను విడుదల చేయాలని లేకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను, వెంకన్నమాదిగ, రాజుమాదిగ, యాకన్న, భిక్షపతి, మల్లయ్య, యుగంధర్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

టీజేవైఎఫ్ నియోజకవర్గ కన్వీనర్‌గా వీరన్న



దంతాలపల్లి, జనవరి 6: తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య(టీజేవైఎఫ్)డోర్నకల్ నియోజకవర్గ కన్వీనర్‌గా మండలంలోని దాట్ల గ్రామానికి చెందిన అనపర్తి వీరన్నను నియమించినట్లు టీజేవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు గంధసిరి వేణు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వీరన్న మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

‘విద్యార్థులు సమాజ సేవలో ముందుండాలి’

తొర్రూరు, జనవరి 6: విద్యార్థులు సమాజసేవలో ముందు నిలువాలని చీకటాయపాలెం సర్పంచ్ చిదిరాల శ్రీదేవి కోరారు. గ్రామంలో సమత డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు శనివారం గ్రామంలోని ముళ్లపొదలు, పిచ్చిమొక్కలను తొలగించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సమాజసేవలో భాగస్వాములు కావడం హర్షనీయమన్నారు. గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రమేష్, హరీష్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు

కేసముద్రం, జనవరి 6 : కేసముద్రం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవి కోసం ఆదివారం స్థానిక ఆర్యవైశ్య సంఘం భవనంలో ఎన్నికలు జరగనున్నాయి. సంఘం జిల్లా కన్వీనర్ ప్రొద్దుటూరి గౌరిశంకర్ ఆదేశాలతో మండల ఎన్నికల కన్వీనర్ వజినెపల్లి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థులు బచ్చు పరమేశ్వర్, మంచెన శ్రీనివాస్, తొనుపునూరి వెంకటేశ్వర్లు పోటీల్లో ఉన్నారు. ఎన్నికలు ఉదయం 10 నుంచి 4 గంటల వరకు జరగనుండగా 5గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుంది.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్‌నాయక్



కల్వాలలో వరకట్న చట్టంపై విద్యార్థిని సందేహాన్ని నివృత్తి చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్‌నాయక్

కేసముద్రం, జనవరి 6 : విద్యార్థి దశలోనే వివిధ రకాల చట్టాలపై ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలని మహబూబాబాద్ సీనియర్ సివిల్ జడ్జి లాల్‌సింగ్ శ్రీనివాస్‌నాయక్ అన్నారు. కేసముద్రం మండలం కల్వాల మోడల్ స్కూల్లో శనివారం న్యాయసేవా సమితి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాశ్చాత్య నాగరికత పోకడలకు ఆకర్షితులు కాకుండా దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మైనర్లుగా ఉన్న దశలోనే వారికి తెలియకుండానే అనేక నేరాలకు పాల్పడుతూ తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. మైనర్లు ప్రేమపేరుతో వివాహాలు చేసుకోవడం చట్టరీత్యా నేరమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సందేహాలను నేరుగా న్యాయమూర్తిని అడిగి నివృత్తి చేసుకున్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్డీ.మస్లీయెద్దీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి నాగేశ్వర్‌రావు, ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ న్యాయవాది కె.పద్మాకర్‌రెడ్డి, లీగల్ ఏయిడ్ కౌన్సిల్ తుంపిళ్ల శ్రీనివాస్, న్యాయవాదులు బి.జ్యోతిబాబు, పి.శ్రీనివాసస్వామి, షేక్ పాషా, మహర్షి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చందా గోపి, ఉపాధ్యాయులు శాంతికిరణ్, జ్యోతి, తిరుపతిరావు, అబ్దుల్‌నబీ, రవి, రామకృష్ణ, హరికృష్ణ, తోరణి, పద్మారాణి, మంజుల పాల్గొన్నారు.



నాగేశ్వర్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జాతీయ అథ్లెటిక్ పోటీలకు వ్యాయామ ఉపాధ్యాయుడు

నెల్లికుదురు, జనవరి 6: ఆలేరు జడ్పీఎస్ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు జక్కి నాగేశ్వర్ జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికయ్యారు. దీంతో ఉపాధ్యాయ బృందం శనివారం ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ మాట్లాడుతూ ఈ నెల 4, 5 తేదీలలో మంచిర్యాలలో జరిగిన తెలంగాణ స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్ చాంపియన్ షిప్ పోటీలలో ట్రిపుల్‌జంప్‌లో గోల్డ్ మెడల్, హైజంప్‌లో సిల్వర్‌మెడల్ సాధించానన్నారు. ఫిబ్రవరి 10 నుంచి 14వరకు ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైట్లు తెలిపారు.

రాష్ట్ర స్థాయి మ్యాథ్స్ పోటీల్లో డోర్నకల్ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

డోర్నకల్, జనవరి 6: హైదరాబాద్‌లోని రాజనారాయణ ఆడిటోరియంలో ఈ నెల 7న నిర్వహించనున్న మ్యాథ్స్ రాష్ట్ర స్థాయి పోటీలకు డోర్నకల్ సెయింట్ ఆగ్నస్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు భూక్య వంశి, ఎండీ అఫ్రోజ్ ఎంపికైనట్లు శనివారం పాఠశాల కరస్పాండెంట్ ఆంటోని పసాల, హెచ్ఎం హెలెన్‌రాణీ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో ఇద్దరు విద్యార్థులు ఎంపికకావడం గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు భూక్య వంశి, ఎమ్డీ అఫ్రోజ్‌లను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సుగంధ, స్వప్న, మోహన్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శిగా వెంకన్న



నెల్లికుదురు, జనవరి 6: కాంగ్రెస్ ఎస్టీసెల్ జిల్లా కార్యదర్శిగా మండలంలోని మధనతుర్తి శివారు పిన్యాతండాకు చెందిన గుగులోతు వెంకన్ననాయక్‌ను నియమించినట్లు ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్ననాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు వెల్లడించారు. తన నియామకానికి సహకరించినవారికి వారికి కృతజ్ఞతలు తెలిపారు.

'తండా జీపీల ఉత్తర్వులను విడుదల చేయాలి'

కేసముద్రం, జనవరి 6 : లంబాడీ తండాలను వెంటనే గ్రామ పంచాయతీలుగా చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని టీ మాస్ మండల చైర్మన్ చాగంటి కిషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేసముద్రం మండలం వెంకటగిరి శివారు తండాల్లో టీమాస్ బృందం శనివారం పర్యటించింది. జీవో ఇవ్వకుండా జాప్యం చేస్తూ లంబాడీలను మానసిక వేదనకు గురిచేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గనిగంటి రాజన్న, బొబ్బాల యాకూబ్‌రెడ్డి, సోమారపు ఎల్లయ్య, జల్లె జయరాజ్, ఐతె నాగేష్, రజిత, యాకయ్య, సంతోష, యశోద, సామ్యా పాల్గొన్నారు.

క్వారీ గుంటలో పడి రెండు కాడెడ్లు మృతి

డోర్నకల్, జనవరి 6: డోర్నకల్ మండల చిలుక్కోయలపాడు గ్రామ శివారు క్వారి గుంటలో శనివారం రెండు కాడెడ్లు పడి మృతి చెందాయి. స్థానిక రైతు పిట్టల రవీంద్రబాబు పొలం దున్నేందుకు బయలుదేరి మర్గమధ్యలో నీటి కోసం క్వారీ గుంట దగ్గరకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు క్వారీపై నుంచి నీటి గుంతలో పడటంతో రెండు కాడెడ్లు మృతి చెందాయి. ఆరు నెలల క్రితమే వీటిని రూ. 1.50 లక్షలకు కొనుగోలు చేసినట్లు బాధితుడు తెలిపాడు.

ఆర్ఎంపీపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

డోర్నకల్, జనవరి 6: డోర్నకల్ మండల ముల్కలపల్లి గ్రామంలో ఆర్ఎంపీ వైద్యులుగా ప్రజలకు సేవలు అందిస్తున్న గందారని రమేష్‌పై అదే గ్రామానికి చెందిన కన్నెబోయిన పెంటయ్య దాడి చేసి గాయ పర్చాడు. రమేష్ ఫిర్యాదు మేరకు పెంటయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మురళీధర్‌రాజు శనివారం తెలిపారు. ఈ మేరకు దర్యాప్తు చేసినట్లు వెల్లడించారు.

బేటిపడావో బేటిబచావో జిల్లా కన్వీనర్ నియామకం



నియామక పత్రాన్ని అందజేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు సీతయ్య

కేసముద్రం, జనవరి 6: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బేటిపడావో బేటిబచావో పథకం జిల్లా కన్వీనర్‌గా కేసముద్రానికి చెందిన నాగరబోయిన చంద్రకళను నియమించినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాప సీతయ్య తెలిపారు. కేసముద్రంలో శనివారం పార్టీ మండల అధ్యక్షు డు చిట్యాల వీరన్న అధ్యక్షత న విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బాలునాయక్, ప్రధాన కార్యదర్శి వల్లభు వెంకటేశ్వర్లు, ఒద్దిరాజు రాంచందర్ రావు, రాచకొండ కొమురయ్య, వెంకటేశ్వర్లు, వెలిశాల సవీన్, శశికళ, మిడతనపల్లి ప్రకాశ్, సుమన్, విష్ణు, వెంకన్న పాల్గొన్నారు.

భూప్రక్షాళన రికార్డులను పరిశీలించిన డీఏవో

నెల్లికుదురు, జనవరి 6 : నెల్లికుదురు తాహసీల్దార్ కార్యాలయంలో భూప్రక్షాళన రికార్డులను డివిజన్ అడ్మినిస్ట్రేషన్ అధికారి పుల్లారావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలరోజులుగా గ్రామాలలో భూప్రక్షాళన కార్యక్రమంలో భూ రికార్డులు సవరణ చేశారని వాటిని పరిశీలించినట్లు తెలిపారు. నెల్లికుదురు మండలంలో 82 శాతం పూర్తి చేశారని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ వేణుగోపాల్, నిర్మల పాల్గొన్నారు.

'సామాజిక న్యాయం, సమాగ్రాభివృద్ధే టీ-మాస్ లక్ష్యం'

నెల్లికుదురు, జనవరి 6 : సామాజిక న్యాయం సమాగ్రాభివృద్ధే టీ-మాస్ లక్ష్యమని టీ-మాస్ జిల్లా కన్వీనర్ ఆకుల రాజు తెలిపారు. నెల్లికుదురు మండలంలోని రావిరాల గ్రామంలో టీమాస్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బహుజనులు 93 శాతం ఉన్నారని సామాజిక కులాలకు జనాభా ప్రకారం నిధలు కేటాయించాలన్నారు. గ్రామ సమస్యలు పరిష్కరించాలని ఇల్లులేని వారికి డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలన్నారు. గొర్రెల కాపరుల సొసైటీలకు 10 ఎకరాల భూమి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బాబుగౌడ్, కడారి లక్ష్మయ్య, కత్తుల అశోక్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

రావిగూడెం గ్రామంలో...

డోర్నకల్, జనవరి 6: డోర్నకల్ మండలం రావిగూడెం గ్రామంలో శనివారం టీమాస్ గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా టీమాస్ జిల్లా బాద్యులు శెట్టి వెంకన్న మాట్లాడుతూ ధళితులపై పెరుగుతున్న కుల వివక్షతనను నిర్మూలించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలో సాగుచేసుకుంటున్న అటవీ, పోడు భూములకు హక్కు పత్రాలను ఆదివాసులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి సాధించేందుకే టీమాస్ ఆవిర్భవించిందని తెలిపారు. ఈ సమావేశంలో ఆంగోత్ ధన్‌సింగ్, కొండయ్య, వెంకన్న, భురాన్ పాల్గొన్నారు.

ఎస్టీ కులాల మధ్య చిచ్చుపెడుతున్న ప్రభుత్వం

కాంగ్రెస్ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు బానోత్ ప్రసాద్‌నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న బానోత్ ప్రసాద్‌నాయక్

నెల్లికుదురు, జనవరి 6: ఎస్టీ కులాల మధ్య టీఆర్ఎస్ ప్రభుత్వం చిచ్చు పెడుతోందని కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బానోత్ ప్రసాద్‌నాయక్ ఆరోపించారు. మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో గురువారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీలు, లాంబాడీల మధ్య చిచ్చు పెడుతూ కులరాజకీయాలు చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంపీటీలు, జడ్పీటీసీలు నిధులు, విధులు లేక ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశాడు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఎంపీటీసీలకు న్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు హెచ్.వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ నరేష్, బైరు అశోక్‌గౌడ్, మౌనేందర్, తూళ్ల నరేందర్ సత్యనారాయణ, ఆదిరెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలను స్వచ్ఛంద సంస్థలు విస్తృతపర్చాలి

మానుకోట ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి

మహబూబాబాద్ టౌన్, జనవరి 6 : సామాజిక సేవలను స్వచ్ఛంద సంస్థలు మరింత విస్తృత పర్చాలని ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి సూచించారు. తెలంగాణ వికాస సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవలను పట్టణాలకే పరిమితం చేయకుండా పల్లెలకు విస్తరించాలన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో వికాస సమితి అధ్యక్షుడు తక్కెళ్లపల్లి ప్రభాకర్‌రావు, జిల్లా కోఆర్డినేటర్ దారావత్ బాలాజీనాయక్, సభ్యులు రవీందర్, హుస్సేన్, శ్రీను, వెంకన్న, భరత్, దేవోజీనాయక్, మనోహర్, రాందాస్, నారాయణసింగ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ వికాస సమితి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి

‘ఉద్యమ స్ఫూర్తితో పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి’

మహబూబాబాద్ టౌన్, జనవరి6: తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ప్రతీ ఒక్కరు మూఢనమ్మకాలు తొలగించే విధంగా, పర్యావరణంపై చైతన్య కల్పిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని నేనుసైతం వ్యవస్థాపక కార్యదర్శి మహ్మద్ సలీమా అన్నారు. మహబూబాబాద్‌లో ఏబీఎస్ఎఫ్, టీబీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో స్థానిక బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో శనివారం మహ్మద్ సలీమాను సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు దర్శనం రామకృష్ణ, ఇనుగుర్తి సుధాకర్ మాట్లాడారు.

రామానుజ సహస్రాది ప్రచారయాత్ర


స్వామి వారి ఆశీర్వాదం పొందుతున్న భక్తులు

తొర్రూరు, జనవరి 6: పట్టణ కేంద్రానికి శనివారం రామానుజ సహస్రాది వైభవ ప్రచారయాత్ర చేరుకుంది. శ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామికి భక్తులు పాద పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ ప్రతీఒక్కరు అధ్యాత్మిక భావనతో ముందుకు సాగుతూ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో చాత్తాద శ్రీ వైష్ణవ సంఘ జిల్లా కార్యదర్శి శ్రీమాన్, పరంకుశం రఘునారాయణ, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు తిరునగిరి శ్రీనివాసస్వామి, నర్సింహాస్వామి, సంపత్, రమేష్‌బాబు, జనార్దన్, పద్మ, రంగనాయకమ్మ, హేమలత, మాధవి, వనజా, హరి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

‘2019 ఎన్నికల్లో డోర్నకల్‌లో కాంగ్రెస్‌దే విజయం’

మరిపెడ, జనవరి6: 2019 ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ అన్నారు. శనివారం మరిపెడలో గాంధీ ప్రజా వైద్యశాలలో ఆయన మాట్లాడారు. తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, ఉద్యోగాలు వస్తాయని చెప్పిన టీఆర్ఎస్ ప్రభుత్వం వాటిని పట్టించుకున్నా పాపాన పోలేదన్నారు. ఎంతో మంది నిరుద్యోగులలో నిరాశే మిగిలిందన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పనుల పేరుతో వేలాది కోట్ల రూపాయలను కమీషన్లుగా ప్రభుత్వం దోచుకుంటుందని ఎద్దేవా చేశారు. సమావేశంలో డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాటోతు రామచంద్రనాయక్, డాక్టర్లు ప్రసాద్, అనిల్, కొట రత్నాకర్‌రెడ్డి, పెద్దబోయిన ఐలమల్లు, డీవై గిరి, జింకల రమేష్, భట్టునాయక్, బిక్నానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

చిన్నగూడూరు, జనవరి 06: మండల కాంగ్రెస్ కమిటీ ఎన్నిక శనివారం జరిగింది. మండల ఎస్టీ సెల్ అధ్యక్షులుగా గగులోతు సుధాకర్, మైనారిటీ సెల్ అధ్యక్షకార్యదర్శులుగా షేక్ జహంగీర్ పాషా, రహీంపాషా, యాకుబ్‌లు ఎన్నికయినట్లు డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జాటోతు రాంచంద్రునాయక్ తెలిపారు.

డోర్నకల్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

దంతాలపల్లి, జనవరి6: డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రామునాయక్ అన్నారు. శనివారం ఆయన మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు తీరని నష్టం జరగుతందన్నారు. 24 గంటల విద్యుత్‌తో భూస్వాములకే లాభమన్నారు.

ఏఎన్ఎంలు అందుబాటులో ఉండాలి

డిప్యూటీ డీఎంహెచ్‌వో రామారావు


బీరిశెట్టిగూడెం సబ్‌సెంటర్‌ను తనిఖీ చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో రామారావు

దంతాలపల్లి, జవనరి6: సబ్‌సెంటర్లలో పని చేసే ఏఎన్ఎంలు గ్రామీణ ప్రాంతంలోని గర్భిణులకు అందుబాటులో ఉండి వైద్య సేవలను అందించాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో రామారావు సూచించారు. శనివారం ఆయన అకస్మాత్తుగా మండలంలోని బీరిశెట్టిగూడెం, దంతాలపల్లి సబ్‌సెంటర్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయా సబ్‌సెంటర్లలో గర్భిణుల పేర్లు నమోదు రిజిష్టరు, రోజువారీ రోగుల వివరాల రిజిష్టర్లను పరిశీలించారు. స్థానికంగా ఏఎన్ఎంలు ఉండకుంటే తప్పక కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రాథమికఆరోగ్యకేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య సేవలపై గ్రామాల ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుక్క కాటు, పాము కాటుకు చికిత్స అందుబాటులో ఉందన్నారు. ఫిబ్రవరి నుంచి పీహెచ్‌సీలో రోగుల సౌకర్యార్థం షుగర్, బీపీ, వివిధ పరీక్షలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు వెంకన్న, సత్యనారాయణ, అసిస్టెంట్ సత్తిబాబు, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి


బండారి మధు మృతదేహం

చిన్నగూడూరు, జనవరి 6: మండలంలోని విస్సంపల్లి శివారులో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన శనివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం సూర్యాపేట జిల్లా కంచర్లపాడు గ్రామానికి చెందిన బండారి మధు (30) డిష్ కేబుల్ అపరేటర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఈక్రమంలో విస్సంపల్లి నుంచి ఎల్లంపేట వరకు డిష్ కేబుల్‌వైరు వేస్తున్న క్రమంలో గుండెపోటుకు గురై మృతి చెందినట్లు తెలుస్తుంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సర్వాయి పాపన్న అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ


సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

తొర్రూరు, జనవరి 6: పట్టణకేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అందరికి ఉపయోగపడే రీతిలో క్యాలెండర్‌ను రూపొందించారన్నారు. సంఘం ఆవిర్భావం నుంచి వృత్తిలో మరణించిన గీతకార్మికులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చిరగాని రమేష్, ఉమ్మగాని శ్రీనివాస్, కోశాధికారి కొండం వసుందర్, నాయకులు యాదగిరి, ఎల్లగౌడ్, జగన్, సోమేశ్వర్, వెంకన్న, అశోక్, కుమార్, యాకాంతం, నరేందర్, రాములు, నర్సయ్య, ప్రభాకర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ నిర్మాణ పనుల పరిశీలన

పెద్దవంగర, జనవరి6: మండల కేంద్రంలో నూతన గ్రామా పంచా నిర్మాణా పనులు పీఆర్ఈ యుగెందర్ శనివారం పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 13లక్షలతో నూతన గ్రామాపంచాయితి నిర్మిస్తున్నట్లు తెలిపారు.గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు కేటాయించి, స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిందేందుకు ప్రభుత్వం కృషి చేయడ జరుగుతుందన్నారు.పనులను ఎప్పటికప్పుడు నాణ్యత ప్రమాణల పరిశీలించడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు శ్రీరాం సుధీర్,రాము,రాములు,జగదీష్, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

‘ప్రతీ ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించాలి’

ప్రతీ ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకుని ప్రకృతిని పరిరక్షించాలని కొడకండ్ల ఏపీవో నరిగే కుమారస్వామి అన్నారు. శనివారం మండలంలోని అవుతాపురంలో మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతీ ఇంటికి మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. బహిరంగా మూత్రవిసర్జన రహిత గ్రామాలుగా గుర్తింపు పొందేలా, ప్రజలు వ్యాధుల బారిన పడకుండా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. మరుగు దొడ్లను నిర్మించుకోని పక్షంలో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు రద్దవుతాయని హెచ్చరించారు.


మండలకేంద్రంలోని నూతన జీపీ భవనం పనులను పరిశీలిస్తున్న పీఆర్ ఏఈ యుగేందర్

ఇసుక ట్రాక్టర్ బోల్తా

ఏడుగురు కూలీలకు గాయాలు

నర్సింహులపేట, జనవరి 6: అతివేగంతో అదుపుతప్పి ఇసుక ట్రాక్టర్ బోల్తాపడడంతో ఏడుగురు కూలీలకు తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని రామన్నగూడెం గ్రామ సమీపంలో శనివారం తెల్లవారుజామున జరిగింది. స్థానికల కథనం ప్రకారం ముంగిమడుగు పక్కీర తండా నుంచి ఆరుగురు కూలీలు ట్రాక్టర్‌లో మండలంలోని కౌసల్యదేవిపల్లి పరిధిలోని ఆకేరువాగులో ఇసుక నింపేందుకు ఉదయం 6 గంటలకు బయలుదేరారు. రామన్నగూడెం శివారు రోడ్డు మైసమ్మ దగ్గర మూలమలుపులో ట్రాక్టర్ అతివేగంతో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో కూలీలు లూనావత్ జామా, లూనావత్ హేమా, భీమా, భూక్యా నరేష్, స్వామి, వీరన్న, గుగులోతు రవిలు తీవ్రంగా గాయపడ్డారు. చెల్లా చెదురుగా పడిన క్షతగాత్రులను స్థానికులు 108 వాహనంలో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రమాద ఘటనపై ఎస్సై సీహెచ్ నగేష్‌ను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.


అదుపుతప్పి బోల్తాపడిన ట్రాక్టర్

హోరాహోరీగా ఆర్యవైశ్య సంఘ ఎన్నికల ప్రచారం

మరిపెడ, జనవరి6: హోరాహోరీగా మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నికల ప్రచారం జరుగుతుందని సంఘం నాయకులు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘ భవన్‌లో తల్లాడ వెంకటరామారావు, వెంపటి వెంకటేశ్వర్లు నామినేషన్‌లు దాఖలు చేశారు. అనంతరం వారు మండలంలోని అన్ని గ్రామాల్లోని వైశ్యుల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఆదివారం శ్రీరామాలయంలో ఎన్నికలు ఉంటాయని వారు తెలిపారు.


ప్రచారం నిర్వహిస్తున్న ఆర్యవైశ్యులు

నేటి నుంచి ‘ఓపెన్’ తరగతులు ప్రారంభం

దంతాలపల్లి, జనవరి6: మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆదివారం నుంచి ఓపెన్ పది, ఇంటర్మీడియట్ పరీక్షల తరగతులు ప్రారంభం అవుతున్నట్లు పరీక్ష కోఆర్డినేటర్ యాకూబ్‌అలీ ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్‌లో అడ్మిషన్ పొందిన అభ్యర్థులు తప్పక ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు.

'12శాతం రిజర్వేషన్ తక్షణమే కల్పించాలి'

మహబూబాబాద్ టౌన్, జనవరి 6: అన్ని రంగాల్లో వెనుబడిన గిరిజనులకు తక్షణమే 12శాతం రిజర్వేషన్ కల్పించాలని నంగారబేరి రాష్ట్ర ప్రధానకార్యదర్శి వాసునాయక్ కోరారు. మహబూబాబాద్‌లో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు దూప్‌సింగ్‌నాయక్ అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన తండాలు వెనుబాటులో ఉన్నాయన్నారు. సమావేశంలో నంగారభేరి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సేవ్యానాయక్, తేజావత్ లక్ష్మిబాయి, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు వీరన్ననాయక్, బోడ గోపి, రమేష్ పాల్గొన్నారు.

క్లీన్‌అండ్‌గ్రీన్‌లో నెంబర్1గా నిలుపుదాం



ర్యాలీలో పాల్గొన్నమునిసిపల్ ఛైర్‌పర్సన్, డీఎస్పీ, కమిషనర్, సిబ్బంది, విద్యార్థులు

పట్టణ పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత

డీఎస్పీ నరేష్‌కుమార్

మహబూబాబాద్ టౌన్, జనవరి 6: క్లీన్ అండ్‌గ్రీన్‌లో మానుకోటను నెంబర్ 1గా నిలుపుదామని డీఎస్పీ ఆంగోతు నరేష్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలో మునిసిపల్ పాలకమండలి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని రైల్వేస్టేషన్ సెంటర్‌లో డీఎస్పీ ప్రారంభించి ప్రసంగించారు. స్వచ్ఛ మానుకోట లక్ష్యంగా మునిసిపల్ పాలకమండలి, అధికారులు చేస్తున్న కార్యక్రమాల్లో ప్రజలు మమేకంకావాలని సూచించారు. ఇంటి శుభ్రతతో పాటు పరిసరాలను కూడ శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తడి, పొడి చెత్తను వేరుచేసి మునిసిపల్ సిబ్బంది వచ్చిన సమయంలో వారికి అందజేయాలన్నారు. ఎక్కడబడితే అక్కడి చెత్త వేసి పట్టణాన్ని అపరిశుభ్రం చేయవద్దన్నారు. ఎప్పటికప్పుడు క్లీన్‌అండ్ గ్రీన్ చేసి సుందరంగా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. నగర సుందరీకరణ ప్రతీ ఒక్కరి బాధ్యతగా భావించాలన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో అందరూ బాగస్వాములై విజయవంతం చేయాలన్నారు.

ఈ ర్యాలీలో మునిసిపల్ ఛైర్‌పర్సన్ భూక్య ఉమ, వైస్‌ఛైర్మన్ సూర్నపు సోమయ్య, కమిషనర్ ఇంద్రసేనారెడ్డి, టీఆర్ఎస్, సీపీఐ ఫ్లోర్‌లీడర్లు మార్నేని వెంకన్న, అజయ్, కౌన్సిలర్లు నిమ్మల శ్రీను, ఫరీద్, చలమల్ల నారాయణ, దాస్యం రాంమూర్తి, సీతారం, ఎడ్ల వేణు, వెన్నమల్ల అజయ్, మునిసిపల్ అధికారులు కృష్ణలాల్, రాజన్న, ఉపేందర్, సోయేల్, అవినాష్, విజయ, సింగు రమేష్, చిరంజీవి పాల్గొన్నారు.



విద్యార్థుల ఫొటోలతో కూడిన క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న అకాడమిక్ మానిటరింగ్ ఆరుద్ర వెంకటేశ్వర్లు

ప్రైవేట్‌కు దీటుగా సర్కార్ విద్య

అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు

మహబూబాబాద్ టౌన్, జనవరి 6: కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా సర్కార్ బడుల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన కొనసాగుతుందని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఆరుద్ర వెంకటేశ్వర్లు అన్నారు. మహబూబాబాద్ మండలం శనిగపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఫొటోలతో కూడిన క్యాలెండర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం ఎ.మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సర్కారు బడులను కాపాడుకోవల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలన్నారు. నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతుందని ప్రభుత్వ బడుల్లో చేరి వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ ఛైర్మన్ అనిత, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మంజుభార్గవి, అనిత పాల్గొన్నారు.

జీపీ నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించండి

డీపీవోకు ఫిర్యాదు చేసిన ఉపసర్పంచ్, వార్డుసభ్యులు

మహబూబాబాద్ టౌన్, జనవరి 6 : జిల్లాలోని తొర్రూరు మండలం కర్కాల గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆ గ్రామ ఉపసర్పంచ్ ఈ రాజలింగం 6వ వార్డు సభ్యుడు పసులాది సైదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మహబూబాబాద్ జిల్లా పంచాయితీ కార్యాలయంలో శనివారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగం పెద్దఎత్తున జరిగిందని, గ్రామసభ తీర్మాణం లేకుండానే స్థానిక సర్పంచ్ నిధులు డ్రా చేశారని ఆరోపించారు.

'బ్రాహ్మణుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి'

మహబూబాబాద్ టౌన్, జనవరి 6: బ్రాహ్మణుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు దిట్టకవి సుబ్రమణ్యం, కవ్వలూరి హరీష్‌బాబు కోరారు. హైదరాబాద్‌లో ప్రభుత్వ సలహాదారుడు కేవీ రమణాచారిని శనివారం బ్రాహ్మణసేవా సంఘం నాయకులు కలుసుకొని వినతి పత్రాన్ని అందజేశారు. బ్రాహ్మణ కార్పొరేషన్ నుంచి అందే ఫలాలు మానుకోట జిల్లా బ్రాహ్మణులకు అందేలా చూడాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి కేశవరావు, రంగవజ్జుల సుధాకరశాస్త్రీ, అప్పే వేణుమాధవ్ పాల్గొన్నారు.

'లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మతులు చేపట్టాలి'

మహబూబాబాద్ టౌన్, జనవరి 6: మహబూబాబాద్ మండలం గాంధీపురంలో పెండింగ్‌లో ఉన్న లిఫ్ట్‌ఇరిగేషన్ మరమత్తు పనులు తక్షణమే చేపట్టి రైతులు, ప్రజలకు ఉపయోపగడేలా నిర్మాణం చేపట్టాలని టీమాస్ స్టీరింగ్ కమిటీ సభ్యులు దుడ్డెల రాంమూర్తి, తోట భిక్షం కోరారు. గాంధీపురంలో శనివారం నిర్వహించిన సమావేశంలో రాంమూర్తి మాట్లాడుతూ గ్రామంలో అంతర్గత రోడ్లు, సైడ్‌కాల్వ నిర్మాణాత చేపట్టాలన్నారు. గ్రామంలో ఇళ్లు నిర్మించుకున్న పేదలకు పట్టాలివ్వాలని తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖాదర్, వెంకన్న, రాములు, దేవయ్య, వీరభద్రం, రావిశెట్టి శేఖర్, నారాయణ, దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలి

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి



కేజీబీవీలో ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ బాధ్యులు

కేసముద్రం, జనవరి 6 : సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించేందుకు గిరిజన, దళిత బాలికలను విద్యావంతులను చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లారెడ్డి సూచించారు. కేసముద్రం మండలం మహమూద్‌పట్నం కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయినులు రాణి, ఎం.మాధవి, దుర్గాలక్ష్మి, కె.మంజుల, ఎం.సరిత, ఎన్.రజిత, ఎస్.సునీత, పి.కవిత, జి.రజిత సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆత్మస్థైర్యాన్ని పెంచుకుని లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.స్వప్న, ఎం.రాందాస్, ఎస్.వేణుకుమార్, ఎస్.నర్సయ్య, టి.రజిత, టి.శ్రీకాంత్, వి.గోపాలకృష్ణ, బి.వెంకన్న పాల్గొన్నారు.

'ఉద్యమ స్ఫూర్తితో పర్యావరణం పరిరక్షించుకోవాలి'

మహబూబాబాద్ టౌన్, జనవరి 6 : తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ప్రతీ ఒక్కరు మూఢనమ్మకాలు తొలగించే విధంగా, పర్యావరణంపై చైతన్య కల్పిస్తూ పర్యావరణం పరిరక్షించుకోవాలని నేనుసైతం వ్యవస్థాపక కార్యదర్శి మహ్మద్ సలీమా అన్నారు. మహబూబాబాద్‌లో ఏబీఎస్‌ఎఫ్, టీబీఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో స్థానిక బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో శనివారం సలీమాను సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు దర్శనం రామకృష్ణ, ఇనుగుర్తి సుధాకర్ మాట్లాడుతూ మూఢనమ్మకాలపై మొక్కలను నాటి, పర్యావరణ పరిరక్షణకు పాటుడుపడుతున్న సలీమాను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు గ్రామాల్లో చైతన్యపర్చాలన్నారు. గత పది సంవత్సరాల నుంచి నిర్విరామంగా మొక్కలు నాటుతూ చేస్తున్న కార్యక్రమాలతో పాటు ఇటీవల జిల్లాలో 21గ్రామాల్లో పాదయాత్ర చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మీ, అబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కామ సంజీవరావు, రాజేష్, అయోధ్య రామయ్య, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఆవరణను పార్కుగా తీర్చిదిద్దాలి

మహబూబాబాద్ టౌన్, జనవరి 6: మహబూబాబాద్‌లోని డాక్టర్ బీఆర్‌అంబేద్కర్ విగ్రహ ఆవరణను పార్కుగా తీర్చిదిద్దాలని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు గుగులోతు రమేష్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి అంబేద్కర్ విగ్రహం చుట్టూ ప్రహారీ ఉందని అక్కడ పార్కును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆ మహనీయుడు అందించిన ఫలాలతో ప్రజాప్రతినిధులు ఎదుగుతున్నారే తప్ప అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయడం లేదని విమర్శించారు. జనవరి 26లోపు పార్కు ఏర్పాటు చేయలని డామాండ్ చేశారు.

'ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో పెట్టించిన ఘనత కడియందే'

మహబూబాబాద్ టౌన్, జనవరి 6 : రాష్ట్ర ముఖ్యమంత్రిని ఒప్పించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీ తొలి సమావేశంలో పెట్టించి పార్లమెంట్‌కు పంపించిన ఘనత డిప్యూటీ సీఎం కడియం శ్రీహరిదేనని ఎమ్మార్పీఎస్-టీఎస్ జిల్లా కార్యదర్శి కొండ్ర ఎల్లయ్య అన్నారు. మహబూబాబాద్‌లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు శనివారం వచ్చిన డిప్యూటీ సీఎం కడియం శ్రీహరికి ఆ సంఘం నేతలు బోకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో కూడ బిల్లు అమోదం పొందేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పులి శ్రీను, సాంబశివరావు, డోలి సుజాత, భాగ్యమ్మ, రాధ, సుధారాణి, క్రాంతి, హేమలత పాల్గొన్నారు.

జనాభా దామాశా ప్రకారం గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని సేవాలాల్ సేన అధ్వర్యంలో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని, తండాలను గ్రామపంచాయతీలుగా ప్రకటించిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలకు జీవో జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సేన జిల్లా అధ్యక్షుడు దారావత్ వెంకన్ననాయక్, మోతీలాల్, సుభాష్, రెడ్యా, గణేష్, దేవ్‌సింగ్, భిక్షం, హత్తిరాం తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు సాయం చేయడానికి ముందుకురావాలి

మెదక్ ఏఎస్పీ నాగరాజు

మహబూబాబాద్ టౌన్, జనవరి 6: సమాజంలో అనాథలు, పేదలకు సాయం చేయడానికి ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పీ డి.నాగరాజు సూచించారు. పేదలకు సేవ చేయడంలోనే ఆత్మసంతృప్తి ఉంటుందన్నారు. మహబూబాబాద్ పట్టణ శివార్లలోని ఆశాభవన్ అనాథ ఆశ్రమాన్ని శనావారం ఆయన సందర్శించి వారికి రెండు క్వింటాల బియ్యాన్ని ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను ఇక్కడ పని చేసిన సమయంలో ఇద్దరు అనాథలతో ప్రారంభమైన ఆశాభవన్ ఇప్పుడు 15 మంది పిల్లలు ఉన్నారని చెప్పారు. దంపతులు విజయ్‌కుమార్, విక్టోరియా అనాథ ఆశ్రమాన్ని నిర్వహించి చిన్నపిల్లలకు సేవ చేయడం అభినందనీయమన్నారు. ఈ ప్రాంతంలో సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నేతలు ఎర్రంరెడ్డి సిద్ధార్థరెడ్డి, మైళా చంద్రమౌళి, రేవంత్‌రెడ్డి, యశ్‌పాల్‌రెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.



అనాథాశ్రమ నిర్వాహకులతో మాట్లాడుతున్న ఏఎస్పీ నాగరాజు

రానున్నవి కాంగ్రెస్ ప్రభుత్వాలే

మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి బలరాంనాయక్

కురవి, జనవరి6: దేశంలో, రాష్ట్రంలో 2019లో తప్పక కాంగ్రెస్ ప్రభుత్వాలే వస్తాయని, కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీఆర్ఎస్ పాలనపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని పీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్ అన్నారు. కురవిలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బలరాంనాయక్ మాట్లాడుతూ డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు పూర్తిస్థాయి బలం ఉందని, ఈ రెండుస్థానాల్లో కాంగ్రెస్ గెలవడం ఖాయమన్నారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ టీఆర్ఎస్‌లో చేరడం వల్లే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, టీఆర్ఎస్‌లో చేరి రెడ్యా చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాటోత్ రాంచంద్రునాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను ప్రజలు 2019ఎన్నికల్లో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు డివై గిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నూనావత్ రాధ, కొప్పుల వెంకట్‌రెడ్డి, అవిరె మోహన్‌రావు, వద్దుల ఉపేందర్‌రెడ్డి, బాలగాని శ్రీనివాస్, బండి శ్రీనివాస్, శ్యామల శ్రీనివాస్, గాంధీ, గణేష్, బాదావత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

'సావిత్రిబాయిపూలే జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించాలి'

బయ్యారం, జనవరి 6: సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర నాయకురాలు రమాదేవి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం బయ్యారంలో జరిగిన సావిత్రిబాయి జయంతి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నేటితరం మహిళలు సావిత్రిబాయి సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ ఎంతో మందికి విద్యనందించారని, అణగారిన ప్రజలను చేరదీసి వారి కోసం ప్రత్యేక మహిళా సేవా మండలిని ఏర్పాటు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో మురళికృష్ణ, లింగ్యానాయక్, రవీందర్ నాయక్, కిషన్‌నాయక్, సుధారాణి, మంగయ్య, గీత, సాధ్వీమణి తదితరులు పాల్గొన్నారు.

'సమగ్రాభివృద్ధే టీ-మాస్ లక్ష్యం'

బయ్యారం, జనవరి 6: సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధే టీమాస్ లక్ష్యమని ఆ సంఘం జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు మండా రాజన్న, నంభూరి మధు స్పష్టం చేశారు. బయ్యారంలో శనివారం జరిగిన టీ మాస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పాలకుల మెడలు వంచాల్సిన అవసరముందన్నారు. ఇందు కోసం టీ మాస్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పర్యటనతోపాటు 11,12 తేదీల్లో వినతిపత్రాలు ఇవ్వటం, 16 నుంచి 19 వరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టి ఈ నెల 22న చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రౌండ్‌టేబుల్ సమావేశంలో సామాజిక, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం టీమాస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పోతుంటి సుమన్, కార్యదర్శిగా దేశాయి వెంకటేశ్వర్లుతో పాటు 20మందితో కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

తెలంగాణలో రాజకీయ ప్రత్యామ్నాయ వేదిక టీ-మాస్

గార్ల, జనవరి 6: తెలంగాణ రాజకీయ ప్రత్యామ్నాయ వేదిక లక్ష్యంగా టీ-మాస్ రూపాంతరం చెందుతోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ అన్నారు. గార్ల మంగపతి రావు భవన్‌లో శనివారం జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో పౌర హక్కులకు, ప్రజాస్వామిక విలువలకు తావు లేకుండా పోయి నిరంకుశ పాలన సాగుతోందన్నారు. కేసీఆర్ పాలనలో దళితులకు, గిరిజనులకు రక్షణ కరువైందన్నారు. కామారెడ్డి జిల్లాలో వీఆర్‌ఏను దారుణంగా ఇసుక మాఫియా హతం చేస్తే ప్రభుత్వం నిసిగ్గుగా ఘటనను తప్పుదోవ పట్టించే యత్నం చేస్తోందని ఆరోపించారు. సమావేశంలో సాదుల శ్రీనివాస్, గిరిప్రసాద్, రాజారావు, వెంకటేశ్వర్లు, నర్సింహారావు, శ్రీనివాస్, గోవింద్, వీరస్వామి, ఎల్లయ్య, మౌనిక, రమా, అనిత, నాగరాజు, హరి, లోకేశ్వరావు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే టీమాస్ లక్ష్యం

కురవి, జనవరి6: ప్రజాసమస్యల పరిష్కారానికి పని చేయడమే టీమాస్ లక్ష్యమని టీమాస్ ఫోరం జిల్లా నాయకుడు నక్క సైదులు అన్నారు. మండలంలోని కొత్తూరు(జీ) గ్రామంలో సామాజిక, ప్రజాసంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసందర్భంగా టీమాస్ ఫోరం గ్రామ చైర్మన్‌గా జనుగోజు రామచారి, కన్వీనర్‌గా పంజా యాకయ్య, కోకన్వీనర్లుగా విశ్వనాథం, మాలోత్ లచ్చునాయక్, బట్టు నాగమల్లు, జూగర్ల శ్రీను, మల్సూర్, రవి, వెంకన్నలను ఎన్నుకున్నారు.

సీపీఎం మండల కార్యదర్శిగా గిరిప్రసాద్



గార్ల, జనవరి 6: సీపీఎం గార్ల మండల కార్యదర్శిగా మేదరమెట్ల గిరిప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గిరిప్రసాద్ విద్యార్థి దశ నుంచి వామపక్ష భావాజాలంతో సీపీఎం రాజకీయాల వైపు ఆకర్షితులయ్యారు. కాగా గిరిప్రసాద్ దశాబ్ద కాలంగా సీఐటీయూ ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలు చూస్తున్నారు. పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా గిరిప్రసాద్‌ను పార్టీ మండల కార్యదర్శిగా ఎన్నుకున్నారు. గిరిప్రసాద్ ఎన్నిక పట్ల పలువురు సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

టీయూడబ్ల్యూజే హెచ్143 ఆర్థిక సాయం

కొత్తగూడ, జనవరి6: పాత్రికేయుడు హరిదాస్యం రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. టీయూడబ్ల్యూజే హెచ్143 జిల్లా కమిటీ నాయకులు శనివారం రమేష్ కుటుంబాన్ని పరామర్శించి రూ.15వేలనగదును ఆర్థిక సహాయం చేశారు. ఈసందర్భంగా టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా అధ్యక్షుడు పర్కాల రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ రమేష్ కుటుంబానికి సంఘం అండగా ఉంటుందన్నారు.

వీరభద్రుడిని దర్శించుకున్న మెదక్ ఏఎస్పీ నాగరాజు

ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన పూజారులు

అధికారిని కలిసేందుకు తరలివచ్చిన అభిమానులు

మానుకోటతో విడదీయరాని బంధముందన్న అధికారి



అడిషనల్ ఎస్పీ నాగరాజుకు అభినందనలు తెలుపుతున్న జాగృతి నాయకులు

కురవి, జనవరి6: కురవి వీరభద్రస్వామి సన్నిధిలో మెదక్ అడిషనల్ ఎస్పీ డుంగ్రోత్ నాగరాజు శనివారం ఉదయం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు సాదరస్వాగతం పలికారు. వీరభద్రస్వామికి, భద్రకాళి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురవి వీరభద్రస్వామి తన ఇలవేల్పు అని, అందుకే మొక్కులు సమర్పించేందుకు వచ్చానన్నారు. సంగారెడ్డిలో కోదండరాం పర్యటనలో కాలువిరిగి కోలుకోవడం, అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్ రావడంతో మొక్కులు తీర్చుకున్నానన్నారు.

మానుకోట ప్రజలు నా ఆత్మబంధువులు

మానుకోటలో తాను పనిచేసింది 13నెలల కాలమే అయినా, ఇక్కడి సబ్‌డివిజన్ ప్రజలతో విడదీయరానిబంధం ఏర్పడిందన్నారు. ఇక్కడ నుంచి బదిలీ అయినపుడు కుటుంబాన్ని విడిచివెళ్లిన బాధ కలిగిందన్నారు. గుడుంబా నివారణ, స్పోర్ట్స్ కిట్‌ల పంపిణీ, క్రీడా టోర్నమెంట్‌ల నిర్వహణ, రైతు ఆత్మహత్యలకు నివారణకు చేపట్టిన కార్యక్రమాలు, క్రీడాకారులకు అందించిన పోత్సాహకాలు, లా అండ్ ఆర్డర్ అమలు చేయడాన్ని గుర్తుచేసుకున్నారు.

తరలివచ్చిన అభిమానులు

అడిషనల్ ఎస్పీ నాగరాజు కురవి వీరభద్రస్వామి ఆలయానికి వచ్చాడని తెలుసుకున్న అభిమానులు, తెలంగాణ జాగృతి నాయకులు సుమారు వందకు పైగా ద్విచక్రవాహనాలపై పెద్దసంఖ్యలో తరలివచ్చారు. బైకుల చప్పుడుతో ఆలయ పరిసరాల్లో కోలాహల వాతావరణం నెలకొంది. కురవి ఆలయ సత్రాల్లో సేద తీరుతున్న నాగరాజును కలుసుకుని పుష్పగుచ్ఛాలతో అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు నాగరాజును మహబూబాబాద్ అసెంబ్లీ స్థానానికి పోటీ చేయాలని కోరారు. నాగరాజు స్పందిస్తూ తాను పోలీస్ అధికారినని, ఇంకా 4సంవత్సరాల సర్వీసు మిగిలి ఉందన్నారు. ఏఎస్పీని కలుసుకున్న వారిలో ఎర్రంరెడ్డి సిద్ధార్థరెడ్డి, రేవంత్‌రెడ్డి, గుండా పోతురాజు, యశ్‌పాల్‌రెడ్డి, మైలా చంద్రమౌళి, తెలంగాణ జాగృతి జిల్లా మహిళా అధ్యక్షురాలు మాధవి, కురవి ఉపసర్పంచ్ రమ, జంగం యాలాద్రి, మట్ట సైదులు, మువి శ్రీను, శివ, శ్రీనివాస్‌రెడ్డి, విక్రమ్, కార్తీక్ తదితరులున్నారు.

ఎస్‌బీ, ఇంటెలిజెన్స్ ఆరా..

అడిషనల్ ఎస్పీ నాగరాజు కురవి పర్యటనను ఎస్‌బీ, ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరాతీశాయి. నాగరాజు ఏం మాట్లాడాడు, అభిమానులు ఇంత పెద్దసంఖ్యలో ఎందుకు తరలివచ్చారు అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. నాగరాజు పర్యటన మొత్తాన్ని రికార్డు చేశారు.

'రైతుల సమస్యలు పట్టించుకోని టీఆర్ఎస్ ప్రభుత్వం'

కురవి, జనవరి6: రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వారి గోస తగిలి టీఆర్ఎస్ ప్రభుత్వానికి వీఆర్ఎస్ తప్పదని జిల్లా జేఏసీ చైర్మన్ డాక్టర్ డోలి సత్యనారాయణ అన్నారు. జేఏసీ రైతు అధ్యయన యాత్రలో భాగంగా మండలంలోని నేరడలో రైతుల సమస్యలను, వ్యవసాయ విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణలో ఇప్పటివరకు 2300రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, సీఎం కేసీఆర్ నియోజకవర్గంలోనే రైతు ఆత్మహత్యలు ఎక్కువగా జరిగాయని ఆరోపించారు. ఈయాత్రలో జేఏసీ కోఆర్డినేటర్ పిల్లి సుధాకర్, మాలోత్ వెంకన్న, ఇరుగు మనోజ్, రవి, నీరుడు సామేలు తదితరులు పాల్గొన్నారు.

'వామపక్ష, లౌకిక ప్రజాతంత్ర శక్తులు ఏకం కావాలి'

కురవి, జనవరి6: కేంద్రంలో మతోన్మాద బీజేపీ, రాష్ట్రంలో నిరంకుశ రాజరిక పాలనకు వ్యతిరేకంగా వామపక్ష, లౌకిక ప్రజాతంత్ర శక్తులు ఏకమై పోరాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ్‌సారథి అన్నారు. కురవిలో శనివారం కందుల యాకయ్య అధ్యక్షతన జరిగిన ఆ పార్టీ మండల సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల వాగ్దానాలను తుంగలో తొక్కి నిరంకుశ పాలన సాగిస్తున్నాయన్నారు. సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తమ్మెర విశ్వేశ్వర్‌రావు, రాష్ట్రసమితి సభ్యుడు నల్లు సుధాకర్‌రెడ్డి, ఎన్.సురేందర్‌కుమార్, పి.శ్రీనివాస్, నెల్లూరి నాగేశ్వర్‌రావు, డి.సారయ్య, డి.రామ్మూర్తి, గురువయ్య, సమ్మయ్య, వెంకన్న, సూర్యనారాయణ, బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

'కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'

బయ్యారం, జనవరి 6: మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పెంకు కార్మికులతో గతంలో జరిగిన ఒప్పందాలను అమలు చేయకుండా పెంకు కంపెనీల యజమానులు కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇఫ్టూ అనుబంధ పెంకుకార్మిక సంఘం జాతీయ ఫెడరేషన్ అధ్యక్షకార్యదర్శులు ముఖ్తార్‌పాష, ఏసు ఆరోపించారు. యజమానుల వైఖరిని నిరసిస్తూ శనివారం బయ్యారంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం బస్టాండ్ సెంటర్‌లో సభ నిర్వహించారు.

టీఎస్‌టీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

బయ్యారం, జనవరి 6: తెలంగాణ రాష్ట్ర గిరిజన ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌టీటీఎఫ్) మండల కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండలాధ్యక్షుడిగా బిచ్చానాయక్, ప్రధానకార్యదర్శిగా భాస్కర్‌నాయక్, ఉపాధ్యక్షులుగా రాజు, భద్రు, శంకర్, రవీందర్, సంయుక్త కార్యదర్శులుగా బాలాజీ, ప్రచారకార్యదర్శిగా శ్రీను, రమేష్, వర్కింగ్ అధ్యక్షులుగా మోహన్, అసోషియేట్ అధ్యక్షుడిగా మంగిలాల్, కోశాధికారిగా వెంకన్న, కార్యదర్శులుగా బాలాజీ, బాలు, మురళి, రాజా, రాందాస్‌తో పాటు జిల్లా కమిటీ కౌన్సిర్లుగా బాబు, మంగీలాల్, భావ్‌సింగ్‌లను ఎన్నుకున్నారు.

'నిబంధనలకు విరుద్ధంగా చేపల చెరువుల కేటాయింపు'

గార్ల, జనవరి 6: మర్రిగూడెంలో నిబంధనలకు విరుద్ధంగా కేటాయించిన చేపల చెరువులపై సమగ్ర విచారణ జరపాలని టీఆర్ఎస్ నాయకుడు అశోక్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. మత్స్యశాఖాధికారులు స్థానిక సొసైటీలతో కుమ్ముక్కై అర్హత లేని వారికి నిబంధనలకు విరుద్ధంగా చెరువులను కేటాయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

'కురవి'లో మధ్యప్రదేశ్ వాసుల పూజలు



కురవి దేవాలయంలో పూజలు చేస్తున్న మధ్యప్రదేశ్ ఉజ్జయిని ప్రాంత సేవకులు

కురవి, జనవరి 6: కురవి వీరభద్రస్వామి దేవాలయంలో మధ్యప్రదేశ్ రాష్ట్ర ఉజ్జయిని ప్రాంత బాబా జై గురుదేవ్ ధర్మవికాస సేవకులు శనివారం ప్రత్యేకపూజలు చేశారు. ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్‌తో కలిసి ఆలయానికి వచ్చిన వారు, పూజల అనంతరం ఆలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేకపూజలు జరిపిన వారిలో స్వామిజీలు రాజ్‌పత్‌తివారీ, సురేంద్రసింగ్, విజయ్‌సింగ్, విజయ్‌సింగ్, సత్యం, గణేష్ ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణకు టీఆర్ఎస్, బీజేపీ సహకరించాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మిడతపల్లి యాకయ్య

కొత్తగూడ, జనవరి 6: ఎస్సీ వర్గీకరణపై కుట్రలు మాని శీతాకాల పార్లమెంట్ సమావేశంలో బిల్లు ప్రవేశపెట్టి ఎస్సీ వర్గీకరణ చేసేలా టీఆర్ఎస్, బీజేపీ సహకరించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మిడతపల్లి యాకయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ వర్గీకరణకు అనుకూలంగా అఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపించాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు సహకరించకుంటే మాదిగల విశ్వరూపం చూపుతామన్నారు. సమావేశంలో బాల్య నర్సయ్య, గుగ్గిళ్ల వెంకన్న, మైసు సమ్మయ్య, బాల్య శంకర్, తీగల ప్రేమ్‌సాగర్, రవి, జంపయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.



మోటార్ సైకిల్ సూపర్‌మెన్!



సర్కస్ ఫీట్లను నేల మీద చేసే వారిని చూస్తున్నా.. అమ్మో అనిపిస్తుంది! అవే సర్కస్ ఫీట్లను 20 నుంచి 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో బైక్‌తో చేస్తే! ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు ఆకాశంలో కలసిపోతాయి.

బోల్డ్‌డాగ్స్ ఎఫ్ఎంఎక్స్.. బ్రిటిష్ ఫ్రీస్టైల్ మోటో క్రాస్ స్టంట్ టీమ్ ఇది. వీరంతా ఎన్నో సంవత్సరాల నుంచి బైక్‌లతో రకరకాల సాహసాలు చేస్తూ ప్రేక్షకులకు వినోదం పంచుతున్నారు.. ఒకదాని తరువాత మరొకటిగా ప్రపంచ రికార్డులను బద్దలు కొడుతున్నారు.

ఇటీవల బ్రిటన్‌లోని సీబీబీసీ ఛానెల్లో అఫీషియల్లీ అమేజింగ్ అనే టీవీ షో ప్రసారమైంది. ఆ షో కోసం నిర్వహించిన ఫ్రీస్టైల్ బైక్ రైడర్ పోటీల్లో బ్రిటన్ నుంచి అనేక జట్లు పాల్గొన్నాయి. బోల్డ్‌డాగ్స్ టీమ్ కూడా పాల్గొని విజేతగా నిలిచింది. బైక్‌లతో ఆ జట్టు గాల్లో ఎగురుతూ చేసిన విన్యాసాలతో ప్రేక్షకుల రోమాలు నిక్కబొడుచుకున్నాయి. బైక్‌తో కలిసి గాల్లో బంతిలా గింగిరాలు కొడుతున్న స్టంట్‌మాన్‌లను చూసి ప్రేక్షకులు విస్తుపోయారు. కొన్ని క్షణాలపాటు బైక్‌హ్యాండిల్‌ను వదలి రెండుచేతులతో సీటును పట్టుకొని గాల్లో వేలాడటం, మళ్లీ హ్యాండిల్‌ను పట్టుకోవటం, 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో దూసుకెళుతున్న బైక్‌మీద పాదాలతో నిలబడటం, బైక్‌ను పూర్తిగా వదిలి గాల్లో ఎగిరి మళ్లీ పట్టుకోవటం, బైక్‌తో సహా గాల్లో సున్నా ఆకారంలో గుండ్రంగా తిరగటం, జట్టు మొత్తం వరుసగా ఒకరి తరువాత మరొకరు గాల్లోకి ఎగురుతూ విన్యాసాలు చేయటం లాంటి రకరకాల సాహసాలకు కొదవే లేదు.

అయితే ఈ సాహసాలు చేయటంలో అంతులేని రిస్క్ దాగి ఉంది. అయినా అవేవి పట్టనట్టు బ్రిటన్‌కు చెందిన బోల్డ్‌డాగ్స్ ఎఫ్ఎంఎక్స్ టీమ్‌సభ్యులు అలా అలా...గాల్లో తేలిపోయారు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు గాల్లో దీపాలే. అయితే వీరంతా సుశిక్షితులు. ఈ కళలో బాగా తర్ఫీదు పొందారు. కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా సాహసాలు చేస్తుంటారు. అయినా కొన్నిసార్లు చేతులు, కాళ్లు విరిగాయి. అయినా వారు దీన్ని మానలేదు. సాహసమే జీవితం అంటున్నారు.




నోరు తిరుగుతోందా?



FUZZY WUZZY WAS A BEAR
FUZZY WUZZY HAD NO HAIR
SO, FUZZY WUZZY
WASN'T REALLY FUZZY,
WAS HE?

బొమ్మ గీయండి



పజిల్ పూరించండి

9
7 2
5 7 6
4 6 ? 8

జంబ్లింగ్ వర్డ్స్

1. TASTSU ....
2. TSOIERS ....
3. TIACVE ....
4. SOHTLRY ....
5. PORRET ....

ఆణిముత్యం

ఇవ్వడం నేర్చుకో, తీసుకోవడం కాదు. సేవ అలవరచుకో, పెత్తనం కాదు.

జనరల్ నాలెడ్జ్

అద్వైత సిద్ధాంత కర్త ఎవరు?

పద్యం

విద్యలేనివాడు విద్యాధికుల చెంత
నుండినంత పండితుండు కాడు
కొలని హంసలకడం గొక్కెర యున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ.


భావం: కొలనులో హంసల నడుమ కొంగ ఉన్నా, దాని జాతి భేదం గుర్తింపబడినట్లే, విద్యావంతుల మధ్య అవివేకి ఉన్నా వానికి వివేకం కలుగదు.

పొడుపు కథ



అడవిలో పుట్టింది
అడవిలో పెరిగింది
వంటినిండా గాయాలు
కడుపునిండా రాగాలు

దారి కనుక్కోండి



పదాలు కనుక్కోండి

sun
boat
heart
snail
puppy
carrot

l	c	b	s	u	n
h	a	o	m	l	y
e	r	a	u	i	p
a	r	t	i	a	p
r	o	l	j	n	u
t	t	i	t	s	p

జవాబులు

జనరల్ నాలెడ్జ్ : శంకరాచార్యులు
పొడుపు కథ : పిల్లనగ్రోవి
పజిల్ పూరించండి : 0
(టాప్ నుంచి 9 x 8 =72, 72 x 8 = 576, 576 x 8 = 4608)

జంబ్లింగ్ వర్డ్స్
1. STATUS
2. STORIES
3. ACTIVE
4. SHORTLY
5. REPORT

తేట తెలుగు

దోషము = పొరపాటు
మాసము = నెల
భంగము = ఆటంకం



ఆర్‌ఏడీ పథకంతో రైతులకు మేలు

- ఏడీఏ లక్ష్మినారాయణ

మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి 6 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం(ఆర్‌ఏడీ)తో రైతులు ఆర్థికంగా ఎదగవచ్చునని మహబూబాబాద్ ఏడీఏ లక్ష్మినారాయణ అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామం వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకంలో ఎంపికైన సందర్భంగా శనివారం ఆ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుసదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ లక్ష్మినారాయణ మాట్లాడుతూ.. వర్షాధారిత ప్రాంత అభివృద్ధి పథకంలో గేదేలు, గొర్రెపిల్లలు, వర్మీకంపోస్టు బెడ్‌లు, కూరగాయల పెంపకం, ఉద్యానవన పంటలకు కేంద్ర ప్రభుత్వం రాయితీ కల్పించిందని తెలిపారు. తక్కువ నీటి వినియోగంతో కేవలం వర్షాధారిత ప్రాంతాల్లో రైతులు వ్యవసాయ అనుబంధ రంగాల్లో పాడిగేదేల పెంపకం, కూరగాయల సాగు, సేంద్రీయ వ్యవసాయం ద్వారా రైతులకు మేలు జరుగునున్నట్లు తెలిపారు. లక్ష్మీపురం గ్రామం ఈ పథకంలో ఎంపికైనందున ఆ గ్రామానికి చెందిన రైతుల కోసం 28 యూనిట్‌ల గేదేలు మంజూరు అయ్యాయని, అందుకోసం రూ.11.20 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. గొర్రెపిల్లల కోసం 7 యూనిట్లకు గాను రూ.1.75 లక్షలు, వర్మీకంపోస్టు బెడ్‌లకు రూ.3 లక్షలు, ఉద్యానవన పంటలకు 12 యూనిట్‌లకు రూ.3 లక్షలు, కూరగాయల సాగుకోసం రూ.1.75 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. అర్హులైన గ్రామరైతులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ వ్యవసాయాధికారి కె.రామారావు, పశువైద్యాధికారి రాజు, ఏఈవో సాయిచరణ్, గ్రామ సర్పంచ్ షర్ఫోద్దీన్ పాల్గొన్నారు.



లక్ష్మీపురం గ్రామంలో జరిగిన రైతు సదస్సులో మాట్లాడుతున్న ఏడీఏ లక్ష్మినారాయణ

మానుకోటలో రక్తనిధి కేంద్రం ఏర్పాటు చేస్తాం

రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 6 : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తనిధి కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్ తెలిపారు. మహబూబాబాద్‌లోని లయన్స్ క్లబ్ భవనంలో శనివారం నిర్వహించిన మానుకోట జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ శాఖ అధ్యక్షులు పి.వి.ప్రసాద్ ఆధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మదన్‌మోహన్ మాట్లాడుతూ... జిల్లాల పునర్విభజన అనంతరం నూతనంగా ఏర్పడిన మహబూబాబాద్ జిల్లాలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలను విస్తృత పరచనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో సంఘ భవనానికి కేటాయించిన 1800 గజాల స్థలానికి చుట్టూ ప్రహారీ నిర్మించ తలపెడితే కావాల్సిన నిధులను సమకూర్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగినపుడు బాధితుల ప్రాణాలను నిలబెట్టడమే లక్ష్యంగా సంస్థ ముందుకు సాగుతోందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 జనరిక్ మందుల షాపులు ఉండగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే 7 ఉన్నాయని తెలిపారు. జనరిక్ షాపుల్లో అన్ని మందులు అందుబాటులో ఉండే విధంగా చూసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. మెడికల్ షాపుల్లో కొనే మందులు రూ.1000 అయితే అవే మందులు జనరిక్ షాపుల్లో కొంటే రూ.200 అవుతాయని పేర్కొన్నారు. మందుల క్వాలిటీ ఒక్కటే ఉంటుందని క్వాంటిటీలోనే తేడా ఉంటుందని చెప్పారు. ప్రమాదాలు జరిగినపుడు ప్రథమ చికిత్స ఎలా అందించాలో యువకులకు, విద్యాసంస్థల్లో విద్యార్థులకు వాష్, మాక్‌డ్రిల్‌లపై అవగాహన కల్పించి సామాజిక సేవలను అందించాలన్నారు. సమావేశంలో సొసైటీ ఉపాధ్యక్షులు డాక్టర్ నెహ్రూలారాథోడ్, కోశాధికారి మాధవపెద్ది వెంకట్‌రెడ్డి సభ్యులు వైద్యులు జ్యోతేంద్రనాద్, పాల్వాయి సౌజన్య, రావుల రవి చందర్‌రెడ్డి , వెంకన్న పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి మదన్ మోహన్